సంపుటము III
నెం. 6

12 మార్చి, 1994
శనివారము,
(శక సం. 1915,
ఫాల్గుణ 21)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక


| | | పేజి.నెం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు. .. | 523 |
| 2. | సభా కార్యక్రమము. .. | 551 |
| 3. | వివరణ నిమిత్తం కోరిన అంశం: అధికార కార్యక్రమాలకు స్థానిక శాసన సభ్యునికి ఆహ్వానం. .. | 559 |
| 4. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు. .. | 587 |
| 5. | హోం శాఖామంత్రి ప్రకటన 10-3-94 నాడు అనంతపురం జిల్లాలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో జరిగిన హత్య గురించి. .. | 587 |
| 6. | ప్రభుత్వ బిల్లులు: .. | 589 |
| | 1. 1994, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (రెండవ సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది) | |
| | 2. 1994, ఆంధ్రప్రదేశ్ భూ దురాక్రమణ (నిషేధ) (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది) .. | 589 |


(తరువాయి మూడవ కవరులో)

---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయమున, హైదరాబాదునందు ముద్రించబడినది.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ టి. వేదవ్యాస్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | డాక్టర్ టి. వెంకయ్య |
| | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాధ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| | : | శ్రీ ఎన్. రాఘవరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.డి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరా |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : | శ్రీ సి. విద్యాసాగర్ |
| | : | శ్రీ టి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరాయు |
| | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| | : | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ టి. వేదవ్యాస్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | డాక్టర్ టి. వెంకయ్య |
| | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| | : | శ్రీ ఎస్. రాఘవరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్ర |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచా |
| | : | కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : | శ్రీ సి. విద్యాసాగర్ |
| | : | శ్రీ టి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరా |
| | : | శ్రీ కె. తుల్జానంద్ సిం |
| | : | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ టి.వి. సత్యనారాయ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : పద్దెనిమిదవ రోజు)

---

శనివారము, 12 మార్చి, 1994

---

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### డిగ్రీ కళాశాలలలో ప్రిన్సిపాళ్ల మరియు లెక్చరర్ల పదవుల ఖాళీలు

148–

*9470–శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని అనేక డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాళ్ల మరియు లెక్చరర్ల పదవులు ఖాళీగానున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, యింతవరకు ఖాళీలను భర్తీ చేయకుండుటకుగల కారణములేవి; వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

ముఖ్యమంత్రి తరఫున ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖామంత్రి (డా·పి·వి·రంగా రావు):– (అ) అవునండీ·

(ఆ) సాధారణంగా, ప్రమోషన్లు, పదవీ విరమణలు మొదలైన వాటి మూలంగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలలోని ప్రిన్సిపాళ్ల పదవులతో ఖాళీలు ఏర్పడతాయి· అట్టి ఖాళీలను ఆంధ్రప్రదేశ్ కాలేజీ సర్వీసు కమీషనుతో సంప్రదించిన మీదట, భర్తీ చేయడమవుతుంది· ప్రిన్సిపాళ్ల పదవుల కోసం రిక్రూట్‌మెంటు నియమావళిని మార్పుచేయడం మూలంగా జూనియరు కళాశాలల ప్రిన్సిపాళ్ల పదవులను భర్తీ చేయడంతో కొంత జాప్యం జరిగింది· ఆంధ్రప్రదేశ్ కాలేజి సర్వీసు కమీషనుతో సంప్రదించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్ల పదవులను భర్తీ చేయడానికి చర్య తీసుకోవడమవుతున్నది·

లెక్చరర్ల పదవులను 3 : 1 దామాషాలో ప్రమోషను మరియు నేరు రిక్రూట్‌మెంటు ద్వారా భర్తీ చేయవలసి వుంటుంది· ఎటువంటి వనరుల నుండి లెక్చరర్లు/జూనియరు

---

*An asterisk before the name indicates confirmation by the Member.

లెక్చరర్ల పదవులను 3:1 దామాషాలో ప్రమోషను మరియు నేరు రిక్రూట్‌మెంటు ద్వారా భర్తీ చేయవలసి వుంటుంది. ఎటువంటి వనరుల నుండి లెక్చరర్లు/జూనియరు లెక్చరర్ల రిక్రూట్‌మెంట్ లేదా నియామకం చేయరాదని ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునలు ఆదేశించినందున, ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియరు కళాశాలలలోని లెక్చరర్లు, జూనియరు లెక్చరర్ల పదవులను భర్తీ చేయడానికి చర్య తీసుకునేందుకు వీలుకాలేదు. అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునలు అనుమతితో, 313 లెక్చరర్ల పదవులను ప్రమోషను ద్వారా భర్తీ చేయడమయింది. లెక్చరర్లు, జూనియరు లెక్చరర్ల ఖాళీల సంఖ్యను గురించి ప్రభుత్వం కూడా కలత చెందుతున్నది. కోర్టు స్టేను తొలగించిన వెంటనే, ఎంపికచేసే పనిని సత్వరమే చేపట్టవలసిందని ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కాలేజి సర్వీసు కమీషనును ఆదేశిస్తుంది.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రిన్సిపాళ్ల పోస్టులు, కళాశాలల్లో లెక్చరర్ల పోస్టులు ఎందుకు ఖాళీగా వున్నాయి? ఈ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయి. ఒక ప్రక్క స్కూళ్లలో 30 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నాయని చెప్పారు. 3,692 లెక్చరర్ల పోస్టులు ఖాళీగా వున్న మాట వాస్తవమేనా? వీటిని ఎప్పుడు భర్తీ చేస్తారు? ఈ గవర్నమెంటు అధికారంలోకి వచ్చేక అనేకసార్లు శాసనసభలో హామీ యిచ్చారు. ప్రజలకు వీరిపై నమ్మకం పోయింది. పార్టు టైము లెక్చరర్లను రిక్రూట్ చేయలేదు. రాష్ట్రంలో విద్యాప్రమాణాలు పూర్తిగా పడిపోయాయి, అందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. పోస్టులు ఎన్ని ఖాళీగా వున్నాయి? ఎప్పుడు భర్తీ చేస్తారు?

డాక్టర్ పి.వి. రంగారావు:- రాష్ట్రం మొత్తంలో ప్రిన్సిపాళ్ల పోస్టులు 42 మాత్రమే ఖాళీగా వున్నాయి. 3 వేలు, 4 వేలు ఖాళీగా లేవు. రాష్ట్రంలో మొత్తం ప్రిన్సిపాళ్ల పోస్టులే 162. అందులో ప్రస్తుతం 120 మంది పని చేస్తున్నారు. ఖాళీగా వున్నవి 42 మాత్రమే. తర్వాత, లెక్చరర్ల పోస్టులు ఖాళీగా వున్నవి 700 మాత్రమే. మాత్రమే అని ఎందుకన్నానంటే, 700 చాలా తక్కువ అని, వాటి వల్ల విద్యకు నష్టం జరగడం లేదని కాదు. మీరు కుడిపక్క మరిన్ని సున్నాలు చేర్చి ప్రజలలో కలవరం కలిగించే అవకాశం ఉంది. 3 వేలూ, 4 వేలూ ఖాళీగా లేవని, 700 లెక్చరర్ల పోస్టులు మాత్రమే ఖాళీగా వున్నాయని చెబుతున్నాను. రాష్ట్రంలో మొత్తం లెక్చరర్ల పోస్టులు 4,850. అందులో పని చేస్తున్నవారు 4,150. ఖాళీలు 700. గౌరవనీయులు రామ చంద్రరావుగారు 4 వేల ఖాళీలన్నారు. అది సరికాదు.

ఈ 42 ప్రిన్సిపాల్సు పోస్టులు ఎందుకు ఖాళీగా వున్నాయంటే 1.4.1986 తేదీ నుంచి 26-11-1976వ తేదీ మధ్య గెజిటెడ్ లెక్చరర్ల పోస్టులు క్యాన్సిలు చేసి, యూనిఫారంగా వుండటానికి తేది 26.11.1976న జి.ఓ. నెం. 1072 ద్వారా గెజిటెడ్ లెక్చరర్ల పోస్టులు రద్దు చేసి 'లెక్చరర్సు' అనే పదం యివ్వడం వల్ల ఆ రెండు తేదీల మధ్య పని చేస్తున్న దాదాపు 42 మందిలో 30 మంది కోర్టుకు, ట్రిబ్యునలుకు వెళ్లి క్లెయిము చేసి క్లెయిర్

చేయడం వల్ల మాత్రమే ఆలస్యం అయింది. ప్రభుత్వం వీలయినంత త్వరగా ఈ 42 ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటోంది.

(గౌరవ సభ్యులు శ్రీ ఎం.బి. చౌహాన్, శ్రీ సిహెచ్. రామచంద్రరావు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు మాట్లాడటానికి ప్రయత్నించారు.)

మిస్టర్ స్పీకర్:– మీకు అవకాశం యివ్వడం కోసం మీరు నా అటెన్షన్‌ను డ్రా చెయ్యడానికి ప్రయత్నించాలి తప్ప, మాట్లాడే వారిని అడిగితే ఎట్లా? దేశం అంతా నవ్వు తోంది. శాసనసభ్యులకు ఈ రకంగా ట్రైనింగ్ ఇస్తున్నారా అని కూర్చోండి. 8.40 ఉ.

డాక్టర్ పి.వి. రంగారావు:– 26.11.1976 నుండి యూనిఫారంగా లెక్చరర్లందరికీ 700–1600 గా యు.జి.సి. స్కేలు ఇవ్వడం వల్ల ఈ సమస్య ఉత్పన్నం అయింది. ఇక జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంగతి. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో 419 మంది జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ పనిచేస్తున్నారు. ఇందులో 364 మంది పనిచేస్తున్నారు. 55 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో, జూనియర్ లెక్చరర్ల పోస్టులు 5447 మంది. ఇందులో, ప్రస్తుతం 4539 మంది పనిచేస్తున్నారు. 908 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ పోస్టులకు సంబంధించిన 55 ఖాళీలు జి.వో. నెం.302, తేదీ: 30.12.1990న గవర్నమెంట్‌వారి Permanent rules were issued for common seniority of Junior Lecturers. But now the matter is in Supreme Court. As soon as the Supreme Court clears it, we will immediately start the process of filling up of posts.

శ్రీ ఎం. నర్సింహులు (ఆలేరు):– రాష్ట్రంలో చాలామంది సుమారు 800 మంది పార్ట్‌టైం లెక్చరర్లుగా పనిచేస్తున్నారు. కొన్ని ఏండ్ల తరబడి వారు పనిచేస్తున్నారు. పని చేస్తున్నవారికి భృతి కల్పించడం ప్రభుత్వ విధి. ఈ ఖాళీలలో, వారిని భర్తీ చేస్తే సరిపోతుంది. మంత్రిగారు పార్ట్‌టైం లెక్చరర్లకు సంబంధించి ....

మిస్టర్ స్పీకర్:– పార్ట్ టైం లెక్చరర్ల గురించి వద్దు. అది సోమవారం నాడు 304 క్రింద ఎడ్మిట్ అయింది. సమయం ఎందుకు వృథా చేస్తున్నారు? దానిని గురించి అడగవలసిన అవసరం లేదు.

శ్రీ ఎం. నర్సింహులు:– సరే అధ్యక్షా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– క్వశ్చన్ రూపంలో వేశాము. ఇందులో సమాధానం వస్తే అది వితడ్రా చేసుకుంటాము.

మిస్టర స్పీకర్:– అది విత్‌డ్రా చేసుకుంటారా? మిగతా క్వశ్చన్స్ రావు కదా? నా పాయింట్ మీరు అర్థం చేసుకోవడం లేదు· ఈ క్వశ్చన్ రూపంలో ఇక్కడకు వచ్చే దానికి 21 రోజులు పడుతుంది· అది ఆల్‌రెడీ 304లో ఎడ్మిట్ చేశాము· ఇంకేమిటి?

శ్రీ ఎ· మాధవరెడ్డి (భువనగిరి):– పార్ట్‌టైం లెక్చరర్లకు సరైన సమాధానం వస్తే అది విత్‌డ్రా చేసుకుంటాము·

మిస్టర్ స్పీకర్:– మీకు అర్థం కావడం లేదు· 304 లో మీకు ఎక్కువ సమయం ఉంటుంది·

డాక్టర్ పి·వి· రంగారావు:– అధ్యక్షా, పార్ట్‌టైం లెక్చరర్ల గురించి చాలా త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతోంది· బహుశా మీరు ఇచ్చిన 304 చర్చలకు వచ్చినప్పుడు పూర్తి వివరాలు వాళ్లకు అందిస్తాను·

శ్రీ డి· రాజగోపాల్ (ఆచంట):– సార్, వారు చెబుతున్న ప్రకారం 42 పోస్టులు ఖాళీగా వున్నాయని అన్నారు· అందులో జూనియర్ కళాశాలలో ఎన్ని,డిగ్రీ కళాశాలలో ఎన్ని ప్రిన్సిపాల్‌పోస్టులు ఖాళీగా వున్నాయి· వీటిని భర్తీ చేయడంలో ఎందుకు జాప్యం జరిగింది? దీనిపై చర్య తీసుకుంటారా? లెక్చరర్ పోస్టులు డిగ్రీ కాలేజీలలో ఎన్ని, జూనియర్ కాలేజీలలో ఎన్ని ఖాళీగా వున్నాయి·

డాక్టర్ పి·వి· రంగారావు:– గౌరవసభ్యులు నేను చెప్పేటప్పుడు బహుశా పరాకుగా ఉన్నారనుకొంటాను· ప్రిన్సిపాల్ పోస్టులు డిగ్రీ కళాశాలలలో 42 ఉన్నాయి· అదే విధంగా జూనియర్ కళాశాలలలో ప్రిన్సిపాల్ పోస్టులు 55 ఉన్నాయి· ఇంతకుముందు 1·4·76 నుండి 26·11·76 మధ్య ఈ జీ·వో· నెం· 1072 తేదీ 26·11·76 న గజిటెడ్ లెక్చరర్ల నుండి క్వాలిఫైడ్‌చేసి అందరికీ యూనిఫారంగా 700 – 1600 యుజిసి స్కేల్స్ ఇచ్చినందున మధ్యలో 1·4·76 నుండి 26·11·76కు మధ్య 30 మంది ప్రిన్సిపాల్ పోస్టులు కావాలని కౌంటర్ క్లెయిమ్ చేయడం వలన జాప్యం జరిగింది· జూనియర్ కళాశాలలలో ప్రిన్సిపాల్ పోస్టులు 55· ఈ 55 పోస్టుల కోసం జీ·వో· నెం· 302, 13·12·93న permanent rules were issued for common seniority of junior lecturers. This matter is pending in Supreme Court. వీలయినంత త్వరగా వీటిని కూడా నింపడానికి ప్రయత్నం చేస్తాను·

శ్రీ ఎం·బి· చౌహాన్ (దేవరకొండ):– అధ్యక్షా, ఇప్పుడు గౌరవ మంత్రివర్యులు ఇచ్చిన ఆన్సర్‌లో లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా వుండడం వలన ఎలాంటి నష్టం జరగడం లేదని వ్రాశారు· ఇంత తప్పుడు సమాచారం ప్రకటించడం ఎంత ఘోరం సార్· 7 సంవత్సరాల నుండి తెలుగు లెక్చరర్ మా దేవరకొండ జూనియర్ కాలేజీలో లేరు· అది నష్టం కాదా? ఫిజిక్స్ లెక్చరర్ మూడేండ్ల నుండి లేరు· హుస్నాబాద్‌లో ప్రిన్సిపాల్ ఒకరు, లెక్చరర్లు 3

లేరు. బెజ్జంకిలో 1 ప్రిన్సిపాల్, 7 లెక్చరర్లు లేరు. డిటెయిల్స్ ఈ విధంగా ఉన్న పరిస్థితిలో మంత్రిగారు ఈ ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ కలిపి చూడాలని కోరుతున్నాను. కానీ ఇది ఎంత సత్యదూరమయిన మాట. ఇందులో కూడా డాక్టర్ అంటే, మరి వేరే పదాలు అంటే అన్‌పార్లమెంటరీ అంటారు కాబట్టి చాలా క్లాస్‌గా డాక్టర్ అనే బిరుదు ఇస్తున్నాను. ఈ రకంగా బ్రీఫ్ చేయడం మంచి పద్ధతి కాదు. గత సంవత్సర బడ్జెట్ సమావేశాలలో లెక్చరర్ల పోస్టులు ఖాళీలు వెంటనే భర్తీ చేస్తామన్నారు. ఇప్పుడు లెక్చరరు పోస్టులు ఖాళీగా వుంటే నష్టం లేదంటున్నారు. అయ్యా, తెలుగు లెక్చరరు లేనిదే పాఠాలు ఎవరు చెబుతారు?

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా, నేను ఎప్పుడూ ఆ మాట అనలేదు. ఆ మాట రికార్డు నుంచి తొలగించండి.

శ్రీ ఎం.బి. చౌహాన్:- సత్యదూరం అయిన సమాచారం కదండీ ఇది. అట్లాగే మీ మహదేవపూర్ నియోజకవర్గంలో కూడా ఖాళీలు వున్నాయి. మరి రాష్ట్రం అంతటా సమాచారం ప్రస్తుతం అందుబాటులో లేదు. దీనికి సమాధానం చెప్పండి.

డాక్టర్ పి.వి. రంగారావు:- లెక్చరర్లు లేకపోతే నష్టం లేదని నేను ఎప్పుడూ చెప్పలేదు. అలాంటి మాట ఆయన ఉపయోగించారు. అది రికార్డు నుంచి తొలగించండి.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- రికార్డు చూడండి. ఈ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన ఎటువంటి నష్టం జరగదు అని అన్నారు. అది రికార్డులోకి వెళ్ళింది.

(Interruptions)

I heard it, Please verify records.

డాక్టర్ పి.వి. రంగారావు:- నాగేశ్వరరావుగారూ, నేను చెప్పింది ఒకసారి జ్ఞాపకం చేసుకోండి. రామచంద్రరావుగారు 4000 పోస్టులు అన్నారు. 4 వేల పోస్టులు కాదు...

శ్రీ పి. నాగేశ్వరరావు:- వాస్తవంగా నేను విన్నాను. ఈ లెక్చరర్ల ఖాళీలు భర్తీ చేయకపోతే చదువుకు నష్టం లేదని ఆయన అన్నారు. I stick to my word.

డాక్టర్ పి.వి. రంగారావు:- రెండు నెగెటివ్‌లు కలిస్తే ఒక పాజిటివ్ అవుతుంది. నాగేశ్వరరావుగారికి తెలుగు భాష మీద చక్కటి నియంత్రణ ఉంది. మాకు కూడా తక్కువ లేదు. నేను ఏమన్నాను అంటే లెక్చరర్ పోస్టులు నింపకపోయినంత మాత్రాన అని రెండు నెగెటివ్‌లు ఉపయోగించాను. Sir, it is a positive sentence. Two negatives make one positive.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ముందు స్టాటిస్టిక్స్ బాగా చెప్పారు. లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్ గురించి చాలా స్పష్టంగా చెప్పారు. జూనియర్ లెక్చరర్లకు సంబంధించి స్టా
3.50 వెకేషన్‌కు ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు. Why can't you fill up?
ఎ. ఇది నష్టం లేదని చెప్పడం ద్వారా ప్రభుత్వం యొక్క నిర్లిప్తతా ధోరణి తెలుస్తోంది.

డాక్టర్ పి.వి. రంగారావు:- నష్టం లేదని నేను చెప్పలేదు. మీరు ఆ వాక్యాన్ని దయచేసి రికార్డులలో చూడండి. రెండు నెగెటివ్స్ ఒక పాజిటివ్ అవుతుంది. అంటే ఇప్పుడు ఉదాహరణకు మీకు అవగాహనా లోపం లేదు అన్నాను అనుకోండి, అది పాజిటివ్. మీకు అవగాహన ఉందని అర్థం.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారికి డాక్టరేట్ వచ్చిన తరువాత పాండిత్యం ఎక్కువ అయింది. మీరే చూడండి రికార్డులు, మీరు కూడా విన్నారు.

(అంతరాయం)

Mr. Speaker:- I will see the record, I will look into the matter. నేను కూడా రికార్డు చూస్తాను, మీరు కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- గవర్నమెంటుకు విజ్ఞప్తి చేస్తున్నాను ఇలాంటి మంత్రిని పెట్టి ఎడ్యుకేషన్‌ను ఫాల్స్ చేస్తున్నారు. ఎడ్యుకేషన్ గురించి మాట్లాడుతూ ఆయన ఏమి మాట్లాడుతున్నారో, ఏమి సమాధానం చెబుతున్నారో ఆయనకు తెలియని పరిస్థితి ఉంటే, మమ్మల్ని ఏమి అడగమంటారు?

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ సరిగా వేయమని చెబితే ... ఆయన సమాధానం సరిగ్గా చెప్పారు.

డాక్టర్ పి.వి. రంగారావు:- నేను ఇంతకు ముందు అవగాహన లోపం లేదు అంటే అవగాహన ఉంది అన్నాను. ఆయనకు బహుశా ఉన్నదేమో? అంతకంటే గత్యంతరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు పోస్టులు ఫిలప్ చేయండి. మాకు అవగాహన లోపం కాదు, ఆయనకు బుద్ధి లోపం. మా ఖర్మ, లెక్చరర్ల ఖర్మ. 122 డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ పోస్టులు ఉంటే, 42 పోస్టులు అంటే, 25 శాతం ఖాళీగా పెట్టుకుని, 42 మాత్రమే ...

మిస్టర్ స్పీకర్:- 42కు ఎక్కువ లేవని అర్థం మాత్రమే అంటే అన్‌పార్లమెంటరీ కాదు.

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా, మాత్రమే అనేది అన్‌పార్లమెంటరీ కాదు.

మిస్టర్ స్పీకర్:- 42 మాత్రమే అనేది పొరపాటు కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పొరపాటు అనలేదు మీరు, 4,850 పోస్టులు ఉంటే, 15 శాతం డిగ్రీ కాలేజి లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి, జూనియర్ కాలేజి లెక్చరర్ పోస్టులు 25 శాతం ఖాళీగా ఉన్నాయి. నాలుగున్నర సంవత్సరాల నుంచి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క పోస్టు కూడా రిక్రూట్ చేయ్యలేదు. కుప్పంలోని మా కాలేజీలో 5 పోస్టులు - ఫిజిక్స్, ఎకనామిక్స్, ఇంగ్లీషు, అన్నీ ఖాళీలు ఉన్నాయి. యాజిటేషన్లు, ఆందోళనలు చేశాము. ఏమీ చేయలేకపోయాం. మేము మా డబ్బులు పెట్టుకుని లెక్చరర్లను పెట్టుకొని కాలేజి నడుపుతున్నాం. దయచేసి మా ఆవేదన అర్థం చేసుకోండి. ప్రజలు నవ్వుతున్నారు, మనలను చూసి. కనీసం ఎప్పుడు ఫిలప్ చేస్తారు? ఈ నాలుగున్నర సంవత్సరాల నుంచి ఇంత వరకూ చెయ్యలేదు. ఎందుకండీ ఇవి అన్నీ?

Mr. Speaker:- Fill up the posts.

డాక్టర్ పి.వి. రంగారావు:- 313 లెక్చరర్ పోస్టులను ఆంధ్రప్రదేశ్ ట్రిబ్యునల్ యొక్క పర్మిషన్ తీసుకుని ప్రమోషన్ ద్వారా నింపడం జరిగింది. కనుక ఒక్క పోస్టు కూడా నింపలేదని అనడం అది స్వీపింగ్ రిమార్కుగా ఉందే తప్ప, నిజాలను తెలుసుకొన్నట్లుగా లేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు పోస్టులు భర్తీ చేయడానికి త్వరగా యాక్షన్ తీసుకోండి ఎగ్జామినేషన్స్ వస్తున్నాయి.

(అంతరాయం)

డాక్టర్ పి.వి. రంగారావు:- దయచేసి నా సమాధానం వినండి. 313 లెక్చరర్ పోస్టులు ప్రమోషన్ ద్వారా భర్తీ చేయడం జరిగింది. Government is very much concerned. We would like to take action, as early as possible and see that vacant posts are filled up. But there are certain impediments which are to be overcome.

(Interruptions)

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, వారు చెప్పిన దానిలో ఒక్క మాట కూడా మాకు అర్థం కాలేదు.

మిస్టర్ స్పీకర్:- అర్థం కాకుండా క్వశ్చన్ ఎందుకు వేశారు?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, డిగ్రీ కాలేజి లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్, జూనియర్ కాలేజి లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్ అని నాలుగు క్యాటగిరీలు ఉన్నాయి. ఈ నాలుగు

క్యాటగిరీలలో ఏ క్యాటగిరీ కోర్టులో ఉంది? మిగతావి ఎందుకు నింపలేదు? ఇంక రెండో ప్రశ్న, ఇంటర్మీడియేట్‌ను స్కూలు పరిధిలోకి తేవాలని అంటే సెక్రటరీ, ఎడ్యుకేషన్ కంట్రోలు లోకి తేవాలని మంత్రిగారు ప్రపోజల్స్ చేస్తున్నట్లు పేపర్స్‌లో చదివాము. ఇది వాస్తవమా? కాదా?

డాక్టర్ పి.వి. రంగారావు:- ఇప్పుడు రఘుమారెడ్డిగారు అడిగిన దానిలో రెండవ ప్రశ్నకు సమాధానం చెబుతాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- మొదటి ప్రశ్నకు సమాధానం చెప్పండి ముందు.

డాక్టర్ పి.వి. రంగారావు:- ప్రమోషన్ ద్వారా నింపడానికి అవకాశం ఉంటే, 'స్టే' అనే అంశాన్ని తీసుకుని, ఎ.పి. ట్రిబ్యునల్‌ను కన్వీన్స్ చేసి, వారి అనుమతిని పొంది, 313 పోస్టులు మేము నింపడం జరిగింది. అది మొదటి ప్రశ్నకు సమాధానం. ఇంక రెండవ ప్రశ్నకు - ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌ను స్కూలు ఎడ్యుకేషన్‌లోకి మార్చడం.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు క్వశ్చన్ అవర్‌ను ఒక క్వశ్చన్‌తో పొడిగిస్తే, మిగతావారు ఎట్లా ఫీల్ అవుతారు?

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు క్వశ్చన్ అవర్‌లో ఒక ప్రశ్నకు 27 నిమిషాల సమయం తీసుకున్నారు....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రఘుమారెడ్డిగారు అడిగింది చాలా క్లియర్‌గా అడిగారు. ఇందులో నాలుగు క్యాటగిరీలు ఉన్నాయి. డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్, జూనియర్ కాలేజీ లెక్చరర్స్, ప్రిన్సిపాల్స్ ...

Mr. Speaker:- There is a discussion under Rule 304. మీరు 304లో మాట్లాడవచ్చు, 304 అడ్మిట్ చేశాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు మా కంటే ఎక్కువగా ప్రసంగిస్తున్నారు. దయచేసి వినండి. ఆయన మొదటి ప్రశ్నకు సమాధానం చెప్పకుండా రెండవ ప్రశ్నకు ఎందుకు వెళ్ళారు. He has clearly asked, "Which category is in Court? Which category has been blocked by Court for recruitment? దానికి సమాధానం చెప్పకుండా, పాస్ అన్ అవుతుంటే మీరు ఎందుకు ఊరు కుంటారు?

మిస్టర్ స్పీకర్:– మీరు ఎందుకు ఊరుకుంటారు అంటే, నేను మిమ్మల్ని మాత్రం ఏమి అన్నాను? మీ ఇష్టం వచ్చినట్లు లేచి నిలుచుని మాట్లాడినా నేను ఏమీ అనలేదు. మీరు కూడా ఊరుకుంటారా అనే పదం అనకూడదు. It is very bad if any remark is made against Speaker.

శ్రీ కె. రోశయ్య:– రాను రాను విద్యాధరరావుగారి దబాయింపు చూస్తూ ఉంటే, స్పీకరు ఎవరో, సభ్యులు ఎవరో అర్థం కావడం లేదు. ఏమిటి ఈ దబాయింపు? This is the Question Hour and there is a limit to everything.

శ్రీ కె. విద్యాధరరావు:– మీ దబాయింపు ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:– ప్రశ్నలు వేయడానికి కాని, సమాధానం రాబట్టుకోడానికి కాని ఒక మర్యాద, పద్ధతి ఉంటుంది. మీరు ఎవరండి? మీరు పర్మిషన్ ఎట్లా ఇచ్చారు? మీరు ఎందుకు ఊరుకున్నారు అంటే ఏమిటండీ ఇది? ఇది సభా మర్యాదా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఇది ఏమీ పద్ధతి కాదు.

Sri P.V. Ranga Rao:– I am prepared to answer.

Mr. Speaker:– The Minister has already answered. మీరు అడిగినవి కోర్టులో ఉన్నాయి తప్ప . . .

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఏమి ఉన్నాయి కోర్టులో?

డాక్టర్ పి. వి. రంగారావు:– ఈ 700 పోస్టులలో 450 పోస్టులు ఆర్ట్సు సబ్జెక్టులలో ఉన్నాయి. 250 సైన్సు సబ్జెక్టులలో ఉన్నాయి. As per rules in a cycle of four vacancies, every second vacancy has to be filled up by the direct recruitment. The remaining 3 posts, Nos. 1, 3 & 4 are to be filled up by promoting from Junior Lecturers. 55 Principal posts were filled up by promotion from Junior Lecturers, under G.O. 302 Dated 30-12-1978.

As there is a stay from Tribunal, we are to promote these people according to the direction of the Tribunal. We took permission from Tribunal that there should be no bar for filling up these posts.

Posts Nos.1, 3, 4, are to be filled up by promotion. It is accoring to cycle and promotion rules. They could not take up direct recruitment because of stay.

Regarding A.P. Intermediate Board and Department of School Education, that was an internal arrangement between the two Secretaries for easy movement of files. ఫైల్స్ ఈజీ మూవ్ మెంట్ కోసం వాళ్ళు ఏర్పాటు చేసుకున్నది, అది కూడా విత్‌డ్రా చేయమన్నాను. ఇద్దరు సెక్రటరీలు కలిసి వారికి అనుగుణంగా ఉండడానికి మాత్రమే ఫైల్స్ మూవ్‌మెంట్ కోసం ఏర్పాటు చేసుకున్నది. ఇంటర్నల్ ఎరేంజ్‌మెంట్, దానికి ఏ విధంగా సంబంధం లేదు. అనేక రకాల ప్రెస్ స్టేట్‌మెంట్స్ వచ్చాయి. చాలా క్లియర్‌గా వారు వ్రాసిన జి.వో.ని వారు చేసుకున్న ఎరేంజ్‌మెంట్‌ని రద్దయి పాత ఎరేంజ్‌మెంట్ ఉంది. స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఏ మాత్రమూ ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ రాలేదు. ఆ విధంగా ఆందోళన పడవలసిన అవసరం లేదని, సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– 700 లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. వారి రిక్రూట్‌మెంట్ కోసం కోర్ట్‌లో స్టే ఉందాని అడిగాము. మీకర్థమయితే మీరయినా చెప్పండి? మాకు అర్థం కాలేదు. మేము అడిగితే రోశయ్యగారికి, మీకు కోపం ...

మిస్టర్ స్పీకర్:– ఇద్దరికీ కోపం లేదు. మీకు అంతకన్నా లేదు.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– 32 నిమిషాలు చర్చ జరిగింది. మొదటినుండి అడుగుతున్నది వేకెన్సీస్ భర్తీ చేయడానికి వారు ఏమి చర్యలు తీసుకుంటారు? అన్నాము. కోర్ట్ స్టే అన్నారు. ఇది మిస్ లీడింగ్ కాదా?

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:– ఇంకొక 28 నిమిషాలసమయాన్ని కూడా ఈ ప్రశ్నతోనే సమకూర్చండి.

శ్రీ కె. విద్యాధరరావు:– దురదృష్టం ఏమంటే మా నిరసన వ్యక్తపరుస్తూ కూర్చుంటాము.

మిస్టర్ స్పీకర్:– లెక్చరర్స్ గురించి స్టే ఉందాని అడిగారు.

శ్రీ కె. రోశయ్య:– అసలు ఒకటే ప్రశ్న. వారు ఎన్ని ఉపప్రశ్నలు వేయదలచుకున్నారో దానికి 10 రెట్లు రంగారావుగారు సమాధానం ముందే చెప్పారు. నేను మనవి చేసేదేమంటే ....

(అంతరాయం)

విద్యాధరరావుగారికి, చంద్రబాబునాయుడుకి, రఘుమారెడ్డికి, ఆశక్తి కలిగిన మిగతా సభ్యులందరికి మనవిచేసేదేమంటే వీరంతా ఒక పూట రంగారావు ఛాంబర్స్‌లో కూర్చుంటే హి విల్ గివ్ ఏ లెసెన్.

డాక్టర్ పి.వి. రంగారావు:– డైరెక్టు రిక్రూట్‌మెంట్‌కి స్టే ఉంది. మిగతావి ప్రమోషన్స్ ద్వారా 313 పోస్టులు ఫిలప్ చేశాము. విద్యాధరరావు మంచి పార్లమెంటే రియన్. 3 సార్లు చెప్పిన తరువాత అదే ప్రశ్న చేశారు. డైరెక్టు రిక్రూట్‌మెంట్‌కి స్టే ఉంది. ప్రమోషన్ కోసం లేదు. అందువల్ల చక్కగా ట్రిబ్యునల్ వద్దకువెళ్ళి వారు పర్మిషన్ తీసుకొని 313 లెక్చరర్ పోస్టులు ప్రమోషన్‌ద్వారా నింపడం జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రోశయ్యగారిని, మంత్రిగారిని తమను కోరేదే మంటే, ఇదే మాదిరిగా ఆయన చెబితే మేము పారిపోయేదేకాదు. పిచ్చాసుపత్రిలో అడ్మిట్ కావలని వస్తుంది. ఆయన రూమ్‌కి వెళితే ఆ పరిస్థితి ఏర్పడుతుంది. ఇది సీరియస్ ఇష్యూ. ఎందుకంటే హయ్యర్ ఎడ్యుకేషన్, స్కూల్ ఎడ్యుకేషన్ మొత్తం పెద్ద ఫార్స్‌గా తయారవుతోంది. ఆయనను ఏమీ అడగలేము. అడగకూడదు అనుకున్నాము. మాకు 304 వద్దు. ఛాంబర్స్‌లోకి పిలిచినా దానిలో ఏమీ రాదు. మేము అడిగామనిపించుకొని రోశయ్యగారు చెప్పినట్లు మేము ఒకటి అడిగితే 100 విషయాలు చెప్పి అసలుది మానేస్తాడు. ఏమీ జరగదు కాబట్టి మేము తమ సమయాన్ని వృథా చేయదలచుకోలేదు. తమ ఛాంబర్స్‌లో పిలిపించుకోండి. ఈ రెండూ డిస్కస్ చేద్దాము. మీరు రండి. ఆయన వద్దే వద్దు మహాప్రభో! మాకు అవసరం లేదు. ఇది అనవసరం కూడా.

డాక్టర్ పి.వి. రంగారావు:– నా దగ్గరకువస్తే మెంటల్ హాస్పిటల్‌కి వెళతారో లేదో తెలియదు కానీ డైరెక్టుగా అక్కడనుంచి వచ్చినట్లు కినిపిస్తోంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఆయన ఏమీ మాట్లాడుతున్నారో ఆయనకు తెలియదు.

మిస్టర్ స్పీకర్:– ఏ ఛాంబర్స్‌లో కూర్చుంటారో తెలియదుకానీ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆయన ఛాంబర్స్‌లోకిపోతే మేము మెంటల్ హాస్పిటల్‌కి పోవాలి....

డాక్టర్ పి.వి. రంగారావు:– వేలయినంత తొందరగా పార్ట్‌టైమ్ లెక్చరర్ పోస్టులని...

మిస్టర్ స్పీకర్:– నాకూ అర్థం కాలేదు. మీరు నా ఛాంబర్స్‌కి వస్తే, రోశయ్యగారి గతి, నా గతి ఏమి చేస్తారో?

(నవ్వులు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రోశయ్యగారిని రమ్మనండి.

మిస్టర్ స్పీకర్:– మీరు పి.వి. రంగారావు ఛాంబర్స్‌కి వెళ్ళి దీనిని డిస్కస్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రోశయ్యగారికి భారం ఎక్కువవుతుంది, ఎందుకంటే వారు మెడికల్ ఎండ్ హెల్త్ కాబట్టి.

మిస్టర్ స్పీకర్:– 304 ఎడ్మిట్ చేశాను. కావలసింది డిస్కస్ చేయమన్నాను. అది వద్దు అంటున్నారు.

## గన్నవరం వద్ద బేకన్ ఫ్యాక్టరీ

149–

*9261–శ్రీ ఎం. రత్నబోస్ (గన్నవరం):– పశుసంవర్ధకశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గతంలో పశుసంవర్ధకశాఖ అధీనంలో ఉన్న, కృష్ణా జిల్లా గన్నవరంలోని బేకన్ ఫ్యాక్టరీని తర్వాత మాంసం, కోళ్ళ పెంపక అభివృద్ధి సంస్థలో విలీనం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) బేకన్ ఫ్యాక్టరీని ఆ సంస్థలో విలీనం చేసిన తర్వాత అది నష్టములతో నడమటవల్ల సదరు ఫ్యాక్టరీలో పనిచేయుచున్న ఉద్యోగులకు జీతములు మున్నగు వాటిని చెల్లించుటలేదన్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, బేకన్ ఫ్యాక్టరీని తిరిగి పశుసంవర్ధకశాఖ అధీనంలోకి తెచ్చుటకు ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికి ఉన్నదా?

పశు సంవర్ధక, పాడి పరిశ్రామాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):– (అ) అవునండి.

(ఆ) కాదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. రత్నబోసు:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా క్లుప్తంగా ఉంది. బహుశా తమకు నచ్చేటట్లు ఇచ్చారు. కానీ మాకు మాత్రం చాలా అసంతృప్తిగా ఉంది. మొదటి ప్రశ్నకు సమాధానంగా అవునండి అన్నారు, అంటే గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్‌లో పని చేసే సంస్థలను కార్పొరేషన్సుగా తీసుకొని రావలసిన బెనిఫిట్స్ అన్నీ కల్పిస్తారా అంటే కాదన్నారు. గన్నవరంలో 1968–69 సంవత్సరంలో 'బేకన్ ఫ్యాక్టరీ'ని స్థాపించారు.

ఈనాటి వరకూ ఏరియాలో ఇటువంటి పెద్ద ఫ్యాక్టరీ లేదని చెప్పుకుంటున్నారు. రాష్ట్రానికే గౌరవమిది. ఎంతో ఉత్సాహంగా స్టాఫ్ పని చేస్తున్నారు. ఇది ఒక మోడల్‌గా ఎంతో ఆదర్శంగా ఈ బేకన్ ఫ్యాక్టరీని చూడడం కోసం దేశదేశాల నుండి ఈ ఫ్యాక్టరీకి వచ్చి వారంతా ఉత్సాహాన్ని కలిగించేవారు. ఆ రోజులలో ఈ బేకన్ ఫ్యాక్టరీ పనిని చూసి దీనిని డెవలప్ చేయాలని సెపరేట్‌గా ఒక కార్పొరేషన్ పెడ్తామని దీనికి కావలసిన సదుపాయాలు ఎక్కువగా కల్పిస్తామని ఉద్యోగస్తులకు జీతాలు ప్రభుత్వరం భరిస్తుందని ఆశలు కల్పించి ఒక కార్పొరేషన్‌గా చేశారు. ఈ మీట్ ఎండ్ పౌల్ట్రీ కార్పొరేషన్ గవర్నమెంట్‌లో యనిమల్ ఎండ్ హస్బెండ్రీ క్రిందకు వస్తుంది. దీనిలో 15, 20 సంవత్సరాల నుండి పని చేస్తూన్నా కూడా ఇప్పటికీ వారు కంటిన్‌జెంట్‌గానే ఉన్నారు. ఇటువంటి ఘోరమయిన పరిస్థితి ప్రభుత్వంలో ఏ డిపార్ట్‌మెంట్‌లోనూ లేదు. దీనితోబాటు ప్రభుత్వ డిపార్ట్‌మెంట్స్‌కి కార్పొరేషన్స్‌గా ఉన్న డ్వెరీ డెవలప్‌మెంట్, టూరిజం, ఫిషరీస్ వీరందరికీ పి.ఆర్.సి. సౌకర్యం ఉంది. ఈ బేకన్ ఫ్యాక్టరీలో పని చేసే ఉద్యోగస్తులకు ఏమి దౌర్భాగ్యమో అర్థం కావడం లేదు, వీరికి ఈ పి.ఆర్.సి. ఇవ్వడం లేదు. ఇది 350 మంది ఉద్యోగస్తులకు సంబంధించిన ప్రశ్న. వారు ఎన్నోసార్లు ఆందోళనలు చేశారు. వారి ఆందోళన అర్థం చేసుకోవాలి. ఎందుకంటే ఇది ముందు గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్‌లో ఉండింది. తర్వాత కార్పొరేషన్ అయింది. ఎన్నో సౌకర్యాలు కల్పిస్తామనీ, డెవలప్‌చేస్తామని చెప్పి ఈ రోజు దానిని పట్టించుకోకుండా ఉన్నారు. రెగ్యులర్ సాలరీస్ ఇవ్వడం లేదు. పైపెచ్చు ఈ సంస్థకు లాభాలు ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌లో ఉంటే, ఈ సంస్థకు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు. దీనిని తిరిగి యానిమల్ హస్బెండ్రీ డిపార్ట్‌మెంట్‌లోకి తీసుకోవాలి. మిగతా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే పి.ఆర్.సి. సౌకర్యం కల్పించాలి.

(అంతరాయం)

38 నిమిషాలు ఒక్క ప్రశ్నకు ఇచ్చారు. నేనింకా రెండవ నిమిషానికే వెళ్ళలేదు.

మిస్టర్ స్పీకర్:– నాకు అసలు మాట్లాడడానికి ఛాన్స్ ఇవ్వలేదంటూ ఇంత సేపూ మాట్లాడితే ఎలా?

శ్రీ ఎం. రత్నబోస్:– అధ్యక్షా, కార్పొరేషన్‌ని చేయడం వల్ల ఆ ఉద్యోగస్తులు పడే బాధలు చెపుతాను. లోగడ ప్రభుత్వ శాఖలో ఉండగా చాలా బాగుండేది ఉద్యోగస్తులు చాలా సిన్సియర్‌గా పనిచేసే వారు, అదే సిన్సియారిటీతో ఈ రోజు పనిచేస్తున్నారు, అయితే ప్రభుత్వం ఈ ఉద్యోగులప్పై సీత కన్ను వేసి సవతి తల్లి ప్రేమతో చూస్తున్నారు, డ్వెరీ డెవలప్మెంటు కార్పొరేషన్, ఫిషరీస్ కార్పొరేషన్ వారికి ఇచ్చే అటువంటి కనీస ఫెసిలిటీలను కూడా ఈ కార్పొరేషన్ వీరికి ఇవ్వడం లేదు. సీమ పందులను పెంచే వారికి, బయట నుంచి సర్లఫరా చేసే రైతులకు అందరకు రెగ్యులర్‌గా పేమెంటు చేయడం లేదు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు, రైతులకు పేమెంటు చేయడం లేదు. గవర్నమెంటులోకి తీసుకోవాలని అడుగుతున్నాను. 9.10

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు ఇది చాలా ప్రతిష్ఠాకరమైన యూనిట్. ఏసియాలోనే చాలా పెద్ద ప్రాసెసింగ్ ప్లాంట్ ఇది. ముఖ్యంగా పిగ్గరీ, ఆనిమల్ బై ప్రాడక్ట్సు విషయంగా పోర్క్, పోర్క్ సాసేస్ ఇత్యాది ప్రాడక్ట్సు తయారు చేస్తున్నారు. 1991లో ఇది ప్రభుత్వం నుంచి దీనిని విడదీసి ఒక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం దగ్గర ఉన్నంత వరకు ఇది నష్టాలతో నడుస్తు వచ్చింది. కార్పొరేషన్ చేసిన తరువాత ఇది ప్రతి సంవత్సరం లాభాంలోనే ఉంది. ఒక్క 1991–92 తప్ప. ఈ సంవత్సరం కూడా లక్షా అరవై వేల రూపాయల లాభంతో ఉంది. వారికి జీతాలు ఇవ్వడం లేదని అన్నారు మేము చాలా ప్రాంప్ట్‌గా, రెగ్యులర్‌గా జీతాలు ఇస్తున్నాము. ఈ విషయంలో ఏటువంటి ఇబ్బంది లేదు మరి ఇప్పుడు గవర్నమెంట్‌లోకి తీసుకోవాలన్న రిక్వెస్ట్సు ఏదైతే ఉందో అది సరైనటువంటిది కాదు. అది కార్పొరేషన్‌గా ఉంటేనే స్వచ్ఛందంగా నిర్ణయాలు తీసుకోవడానికి, వ్యాపారంని పెంచడానికి అవకాశం బాగా ఉంటుంది. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఇది నష్టాలలోకి పోయింది, ఇప్పుడు లాభసాటిగా పని చేస్తున్నది. రైతులకు పేమెంటు విషయం ప్రస్తావించారు, ఇటీవలే నేను విజిట్ చేయడం జరిగింది, అక్కడ అధికారులను ఆదేశించడం జరిగింది, రైతులకు ప్రాంప్ట్‌గా ఇచ్చే కార్యక్రమం తీసుకోవడం జరిగింది. సకాలంలోనే పేమెంట్స్ ఇస్తున్నారు. ఇక వారికి పి.ఆర్.సి. గురించి పెండింగ్ ఉంది, కార్పొరేషన్ నుంచి ప్రపోజల్స్ కూడా వచ్చాయి, వారికి పి.ఆర్.సి. ఇంప్లిమెంట్ చేయాలన్న కోరిక ఉంది, అది చాలా సమంజసమైన కోరికే. నష్టాలు వస్తున్న కార్పొరేషన్‌కి కూడా ఇంప్లిమెంట్ చేస్తున్నప్పుడు లాభాలు వస్తున్న ఈ కార్పొరేషన్‌కి ఇవ్వకపోవడం అన్న ఆందోళనతో మేము ఏకీభవిస్తున్నాము. పి.ఆర్.సి. ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఈ బేకన్ ఫ్యాక్టరీ కార్పొరేషన్‌కి ఇవ్వడం వల్ల నష్టాలలోకి వెళ్ళిపోతోంది. వాస్తవంగా మీట్ అండ్ పౌల్ట్రీ కార్పొరేషన్ చాలా నష్టాలలో ఉంది. అసలు ప్రతి సంవత్సరం ఎంత నష్టాలు వస్తున్నాయి ఈ కార్పొరేషన్‌కి?

ఈ కార్పొరేషన్‌ని వైన్డ్ అప్ చేయమని ఛైర్మన్‌గారు ప్రభుత్వాన్ని కోరిన విషయం వాస్తవమా? కాదా? ప్రభుత్వం వద్ద నిధులు లేవు అలాంటి కార్పొరేషన్‌ని వైన్డ్ అప్ చేయడానికి ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరమా? కేవలం రాజకీయ పదవులు ఇవ్వడానికి కాదు, అలాంటి కార్పొరేషన్‌ని వైన్డ్ అప్ చేయండి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా? ఈ కార్పొరేషన్ ఎంత నష్టాలలో ఉంది. ఆ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ విఠల్ రెడ్డిగారు కోరారు వైన్డ్ అప్ చేయమని.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, కార్పొరేషన్లు ఏవి వైన్డ్ అప్ చేయాలి ఏవి వద్దన్నది ప్రభుత్వ పరిశీలనలో ఉంది, అది అన్ని కార్పొరేషన్లను కాన్సాలిడేట్‌గా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. నేను చాలా స్పష్టముగా చెప్పాను 1981 వరకు ప్రభుత్వ అధీనంలో ఉన్నంత వరకు ఓపిక ఉంటే ఆ ఫిగర్స్ అన్నీ నేను చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను అధ్యక్షా .....

మిస్టర్ స్పీకర్:– సమాధానం ఉంటే పంపించండి.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– మీట్ అండ్ పౌల్ట్రీలో చికెన్ ఫ్యాక్టరీ అన్నది ఒక భాగము అయితే అమ్మా పెట్టదూ అడుక్కో తిననీయదన్న మాదిరిగా ఈ సంస్థను ఈ ప్రభుత్వం ఇండిపెండెంటుగా అడుగడుగునా ఆటంక పరుస్తున్న మాట నిజమేనా? ప్రభుత్వం రంగంలో ఎంతో అభివృద్ధి సాధించబడింది మార్కెట్లో పోటీ చాలా తీవ్రతరంగా ఉంది, దానిని తట్టుకోవడానికి ఆధునిక పద్ధతులలో వర్తక వ్యాపారాలలో అనేక రకాలైన మార్పులు చేయవలసిన దృష్ట్యా ఈ కార్పొరేషన్ అన్ని విషయాలలో ఈ కార్పొరేషన్‌తో ప్రభుత్వం అడ్డు పడుతున్న మాట నిజమేనా? మరొక వైపు దానికి ఆధునిక వధశాలగా నిర్మించడానికి 11 కోట్ల రూపాయలతో కేంద్రప్రభుత్వం నుంచి గ్రాంట్ తెచ్చుకొంటు దానిని కూడా వాపస్ పంపించండి అంటున్న మాట నిజమేనా? అలాగే చికెన్ ప్రాసెసింగ్ యూనిట్‌కి నాలుగు కోట్ల రూపాయలు తీసుకొని వాటిని కూడా వాపస్ పంపించాలన్న మాట వాస్తవమేనా? అలాగే చికెన్ ప్రాసెస్ యూనిట్‌ని అభివృద్ధి చేయడానికి పూనుకోవడం లేదన్న మాట నిజమేనా? 1993–94 ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో 75 లక్షల రూపాయలు కేటాయించి ఈ రోజుకి ఒక్క పైసా కూడా రిలీజ్ చేయకుండా ఏడిపిస్తున్న మాట నిజమేనా? ఉద్యోగస్థుల విషయంలో అన్ని కార్పొరేషన్స్ నష్టాలలో నడుస్తున్నా పి.ఆర్.సి. సమానంగా అమలు జరుపుతున్నారు, వీరికి మాత్రం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న మాట నిజమేనా? అధ్యక్షా, ఎలుకలున్నాయని ఇల్లు తగుల పెట్టుకొంటే ఇది గవర్నమెంటు డిపార్ట్‌మెంటులో కలిపేసినంత మాత్రాన దీనికి ఒరిగేది ఏమీ లేదు పబ్లిక్ అండర్ టేకింగ్ సంస్థగా అభివృద్ధి చేయవలసిన దృష్ట్యా గవర్నమెంటు వారికి తగిన సహాయం ఇచ్చి తోడ్పడతారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, వారు చెప్పినట్లు ఈ మీట్ అండ్ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ వారు లక్ష్యాలను సాధించారు. ఆ కారణంగానే ఈ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ప్రథమ స్థానములో ఉంది. అన్నది సభ్యుల దృష్టికి తెస్తున్నాను. ఈ కార్పొరేషన్ క్రొత్త రంగంలో అడుగుపెట్టాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రయత్నం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు యూనిట్స్‌కి ఒకటి చికెన్ ప్రాసెసింగ్ సెంటర్, రెండు మోడ్రన్ అబట్వైర్‌కి పది కోట్ల రూపాయలు మంజూరు కావడం అన్నది వాస్తవమే. ఇవి ప్రాసెస్‌లో ఉన్నాయి ప్రభుత్వానికి కార్పొరేషన్ నుంచి ప్రపోజల్స్ వచ్చాయి, ఇదివరలోనే కొంత డబ్బు ఇన్‌వెస్టు చేయడం జరిగింది. మోడ్రన్ అబట్వైర్ క్రింద ఈ చికెన్ ప్రాసెసింగ్ యూనిట్‌ని ఏర్పాటు చేయడం బాగుంటుందని రాష్ట్రం నలుమూలల నుంచి పౌల్ట్రీ రైతులు కోరుతున్నారు. దానికి సాంకేతిక పరమైన ఇబ్బందులు ఉన్నాయి వాటిని పరిశీలించు తున్నాము. దానిపై వీలైనంత త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతోంది. ఈ కార్పొరేషన్ల ద్వారా రైతులకు గానీ, వినియోగదారులకు గానీ లాభసాటిగా ఉపయోగ కరంగా ఉండేటట్లు ఈ పౌల్ట్రీ స్టేబుల్‌గా రెసిస్టు అయ్యే విధంగా తీసుకోవడానికి ఈ కార్పొరేషన్ ద్వారా సకల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం ద్వారా ఎంత సహాయం చేయడానికైనా సిద్ధంగా ఉన్నాము. సి.ఆర్.సి. యింప్లిమెంటు చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. రత్నబోస్:– అధ్యక్షా, మంత్రిగారు చాలా వివరంగా సమాధానం ఇచ్చారు, కానీ మీ ద్వారా రెండు విషయాలు అడుగుతున్నాను. అక్కడ 15, 20 సంవత్స రాల నుండి కాన్‌టిన్‌జెన్సీ ఉద్యోగస్థులు ఉన్నారు, వారిని రెగ్యులరైజ్ చేయడం కానీ ఇటు
9.20 వంటిది ఏమీ లేదు. ఏదైనా డిపార్ట్‌మెంటులో 10 సంవత్సరాలు పని చేస్తే రెగ్యులరైజ్
ఉ. చేస్తూ వుండటం జరుగుతుంది. అయితే మంత్రిగారు వాళ్ళను, అంటే యానిమల్ హజ్బెండరీ డిపార్ట్‌మెంట్లో 600 అటెండర్స్ పోస్టులు ఖాళీలు రాష్ట్ర వ్యాప్తంగా వున్నాయి. వాటిలో ఈ కంటింజన్సీ ఉద్యోగస్థులను తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మాకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచీ జనవరి నుంచీ కొన్ని లక్షలాది రూపాయలు బాకీలు రావలసి వున్నాయి. అది వీలైనంతవరకూ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్ వారు, సేఫ్ యానిమల్ హజ్బెండరీ వారే బాకీ వున్నారు. మరి వారి నుండి మాకు రుణాలు పంపించే ఏర్పాటు చేస్తారా? ఈ రెండు వివరాలూ తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– ఇటీవల 2, 3 సమావేశాలు ఏర్పాటు చేశాము. బేకన్ ఫ్యాక్టరీలో కొత్తగా ఉద్యోగస్థులనెవరినీ తీసుకోలేదు. 1981లో ప్రభుత్వపరంగా వుండి, దానికి కార్పొరేషన్ తయారయినప్పటికీ అది వరకు ఎంత మంది వున్నారో, ఈ రోజు కూడా అందరే వున్నారు. ఇప్పటికీ యింకా 10, 15 మంది ఎక్సెస్ స్టాఫ్ వున్నారు. నాకు వచ్చిన నివేదికలో అలాగని వుంది. అంతే కాకుండా మీట్ అండ్ పౌల్ట్రీ కార్పొరేషన్‌లో చాలా ఎక్కువ మంది వున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలో అటెండర్స్ పోస్టులు ఖాళీలు వున్నాయి. ఈ కార్పొరేషన్‌లో వాళ్ళను కొంతమందిని తీసుకోవలసిందిగా ఒక సూచన చేశారు. గౌరవ సభ్యులు మంచి సూచన చేశారు. నేను వాళ్ళ నుంచి డిటేల్స్ యివ్వమని అడిగాను. త్వరలో ప్రపోజల్స్ వస్తాయి. వచ్చిన వెంటనే ఎక్సెస్ స్టాఫ్‌ను తీసుకోవడానికి అవకాశం వుంటుంది. రూల్స్ పర్మిట్ చేసినంతవరకూ తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. యిక డ్యూస్ విషయంలో అనేక ప్రభుత్వ సంస్థలకు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఈ మీట్ అండ్ బీఫ్ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ ద్వారా మీట్, బీఫ్ సరఫరా చేయడం జరిగింది. వారి వద్ద నుంచే డ్యూస్ వున్నాయి. నేను రిమైండర్స్ రాయడం జరిగింది. మళ్ళీ వాళ్ళకు రిమైండ్ చేసి వీలైనంత త్వరలో బకాయిలు వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు):– భారతదేశంలో మీట్ అండ్ పౌల్ట్రీ కార్పొరేషన్ వారి కృషివల్ల దేశంలోనే కాదు, ఆంధ్రప్రదేశ్‌లో కూడా బ్రహ్మాండంగా డెవలప్ అయింది అన్నారు. కానీ యిది చాలా నష్టాలతో నడుస్తున్నది. గంబోరా వ్యాధి వచ్చి కోళ్ళన్నీ దెబ్బతిన్నాయి. మరి దీని విషయమై మీరు ఏమి నివారణ చర్యలు చేపడు తున్నారు? అలాగే దెబ్బతిని వున్న వారికి రేట్ సబ్సిడీ యిప్పించే ఏర్పాట్లు ఏమైనా చేస్తారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– ఇది ప్రత్యేకమైన ప్రశ్న చేస్తే బాగుంటుంది. ఈ గంబోరా వ్యాధి వచ్చిన సందర్భంగా యూనివర్సిటీ వారు, దేశంలో వివిధ స్వచ్ఛంద సంస్థల

వారూ, శాస్త్రవేత్తలూ కలసి వచ్చేట్లు 2, 3 సెమినార్లు నిర్వహించడం జరిగింది. ఇప్పుడే వ్యాధి కంట్రోలులో వుందని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

## అల్పసంఖ్యాకవర్గాల ఆర్థికసంస్థ మంజూరు చేసిన పథకాలు

150–

*9421–శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి (బాలకొండ):– అల్ప సంఖ్యాకవర్గాల సంక్షేమం వక్ఫ్, ఉర్దూ అకాడమీ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమం కోసం అల్పసంఖ్యాకవర్గాల ఆర్థిక సంస్థ పథకాలను ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

(ఆ) బ్యాంకులు సహకరించనందువల్ల మంజూరైన వాటిలో అనేక పథకాలు అమలు కాని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, కేటాయించిన నిధుల పరిమాణమెంత; సదరు పథకాలను అమలు చేయడానికి తీసుకున్న చర్యలేవి?

అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, వక్ఫ్, ఉర్దూ అకాడమీ శాఖామంత్రి (శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్):– (అ) అవునండీ.

(ఆ) కాదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):– అధ్యక్షా, రెండవ ప్రశ్నకు కాదన్నారు. అసలు 1993-94లో ఈ కార్పొరేషన్‌కు ఎన్ని అప్లికేషన్స్ మీరు రిసీవ్ చేసుకున్నారు? ఎన్ని ప్రాసెస్ చేశారు? దాంట్లో మీరు శాంక్షను చేసిన స్కీమ్స్ ఎన్ని? గ్రౌండ్ అయినవి ఎన్ని? వాటికి ఎంతెంత ఫండ్స్ కేటాయించారు? మరి మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్కీమ్స్ గ్రౌండ్ చేస్తున్నారా? అయితే వాటికి పబ్లిసిటీ రావడం లేదు. వాటి నిమిత్తం గ్రామ గ్రామాలలో ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటారా? రేపు ఎల్లుండో రంజాన్ పండుగ. మంత్రి కేవలం ఈద్ ముబారక్ అనకుండా వీరికి ఏదైనా ప్రత్యేకమైన అనౌన్స్‌మెంట్ చేస్తారా? స్కీమ్స్ గ్రౌండ్ అవడంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కనుక మినిష్టరుగారు, ఫైనాన్స్ మినిష్టరుగారూ కలసి ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసి ఆ ఇబ్బందులను తొలగిస్తారా?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:– గౌరవసభ్యులు సురేష్‌రెడ్డిగారు చెప్పినట్లు గతంలో బ్యాంకర్స్ కోపరేట్ చేయకపోవడం వాస్తవం. మా స్కీమ్స్ 70 శాతం గ్రౌండ్ అయ్యాయి.

కానీ గత సంవత్సరం డిసెంబరులో, ఈ సంవత్సరం జనవరిలో కూడా మేము నేషనల్ మైనారిటీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ సాదర్ అలీఖాన్ ఆధ్వర్యంలో స్టేట్ లెవల్‌లో బ్యాంకర్స్ మీటింగు రెండుసార్లు పెట్టుకోవడం జరిగింది. తరువాత బ్యాంకులు కోపరేట్ చేశారు. ఇప్పుడు యాంటీ పావర్టీ ప్రోగ్రాం 4,500 అప్లికేషన్స్ వస్తే 3,258 మంది వ్యక్తులకు యిచ్చాము. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ప్రోగ్రాంలో 1200 అప్లికేషన్స్ వస్తే, 719 మందికి యిచ్చాము. మొదట బడ్జెట్‌లో 1 కోటి 20 లక్షల రూపాయలు వుంది. మన ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ఫైనాన్స్ మినిష్టర్‌గారూ 1.20 లక్షలు బడ్జెటులో వుంటే అదనంగా ఒక కోటి రూపాయలు యిచ్చి బడ్జెటులో మొత్తం 2.20 కోట్లకు పెంచారు. ఇంకా మనం చాలా మంది మైనారిటీ యువకులకు, గ్రాడ్యుయేట్స్ అయిన యువకులకు ఎంప్లాయిమెంట్ ఎక్కువ చేసి, పబ్లిసిటీ యివ్వడం స్కీమ్స్‌ను పెంచడం జరిగింది. రంజాన్ పండుగ సందర్భంగా మైనారటీస్‌కు ప్రత్యేకంగా అనౌన్స్ చేస్తామన్నాంగానీ, ముందే ఒక కోటి రూపాయలు పెంచడం జరిగింది. అదే రంజాను పండుగకు యిచ్చిన ప్రత్యేక అనౌన్స్‌మెంట్‌గా భావించవలసిందిగా మనవిచేస్తున్నాను.

شری سید سجاد (آصف نگر) : ـــ اقلیتی فینانس کارپوریشن نے جو اسکیمات شروع کئے ہیں ان کے نام کیا ہیں منسٹر صاحب بتائیں تاکہ ارکان اسمبلی کو بھی معلوم ہو جائے۔ آپ نے جو اسکیمات شروع کئے ہیں لیکن بینک والے لون دینے کیلئے تیار نہیں ہیں۔ بینک والے لون دینے سے انکار کر رہے ہیں۔ اقلیتی فینانس کارپوریشن نے جو لون منظور کرتا ہے۔ لوگوں کو آفیس کے چکر کاٹنا پڑتا ہے۔ آپ جو ایک ہزار روپیہ دو ہزار روپیہ لون دیتے ہیں وہ صرف پھرنے پر ہی خرچ ہو جاتے ہیں۔ آپ جو بھی مارجینل منی دیتے ہیں اسکو بینک والے ردی کی ٹوکری میں ڈال دیتے ہیں۔ وہاں پر آپ کی کوئی سننے والا نہیں ہے۔

شری محمد علی شبیر : ـــ سید سجاد صاحب نے کہا کہ آپ کے پاس کیا کیا اسکیمات ہیں۔ غریبی ہٹانے کیلئے جو پروگرام بنائے ہیں اسکے اندر ۱۰ ہزار روپیہ یونٹ کاسٹ رکھے ہیں جسمیں ہم ۲۵ فیصد دیتے ہیں یعنی ۲۵۰۰ روپئے اور ما باقی رقم ۷۵ فیصد بینک والے دیتے ہیں۔ اسی طریقہ سے سلف امپلائمنٹ پروگرام ہے یہ اسکیم دو لاکھ پچاس ہزار روپیہ کی ہے ہم لوگ مارجنل منی ۲۰ فیصد یعنی ۵۰ ہزار روپئے دیتے ہیں۔ ۷۰ فیصد بینک دیتا ہے اور خود لون لینے والے ۱۰ فیصد دیتے ہیں۔ ابھی مسٹر [illegible] ریڈی صاحب کو جواب دیتے وقت میں کہا کہ یہ حقیقت ہے کہ تھوڑے سے بینک والے تعاون نہیں کر رہے ہیں۔ ہم نے اسٹیٹ لیول پر بینک والوں کے ساتھ دو مرتبہ میٹنگ رکھے تھے۔ اب کچھ بینک ہم سے تعاون کرنا شروع کر دیئے ہیں۔ اسی بیچ میں جو نیشنل مائنارٹیز فینانس کارپوریشن بن رہا ہے۔ اسمیں کافی بجیٹ ہمارے پاس رہے گا۔ اس وقت اسٹیٹ فینانس کارپوریشن ۲۵ فیصد دیگا نیشنل مائنارٹیز کارپوریشن ۵۰ فیصد دیگا اور ہمیں صرف ۲۰ فیصد بینک والوں پر بھروسہ کرنا پڑیگا۔ ہمیں امید ہے کہ آئندہ آنے والے دنوں میں ضرور زیادہ سے زیادہ اسکیم گراؤنڈ کر کے بیروزگار مائنارٹیز کو فائدہ پہنچانے کی کوشش کریں گے۔

9.30 ఉ. శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపూర్) :- అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో 70 శాతం లోన్సు గ్రౌండు అవుతున్నాయని మిగిలిన వాటికి ఇబ్బందిగా ఉందని మంత్రిగారు

ఒప్పుకొన్నారు. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉండగా 1987–88, 1988–89లో మన రాష్ట్ర మైనారటీస్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ షరీఫ్‌గారు మనం ఇచ్చేటటు వంటి 25 శాతం ఆర్థిక సంస్థ భరిస్తుంది. మిగిలినటువంటి 75 శాతం బ్యాంకుల నుండి ఇవ్వడానికి ఇబ్బంది కల్గుతుంది కనుక సెంట్రల్ ఎడ్ గురించి ప్రయత్నాలు చేసి కొంత వరకు దానికి కావలసినటువంటి ప్రాజెక్టు రిపోర్టు అన్నీ తయారుచేసి పంపించడం జరిగింది. ఇప్పుడు అది ఏ స్థాయిలో ఉంది. మనకు సెంట్రల్ ఎడ్ శాంక్షన్ అయి వచ్చిందా? దానికి మంత్రిగారు ఏ విధమైన చర్యలు తీసుకొంటున్నారు. అదే విధంగా ఉర్దూ బచావో వినాదంతో ధర్నాలు చేస్తున్నారు. మీరు ఫీషు చేస్తున్నారని ఈ రెండింటికి నిర్దిష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:– అధ్యక్షా, గత ప్రభుత్వంలో 55 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. దాని తరువాత 22 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 1.20 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. బాంకర్సు విషయంలో కొంచెము ఇబ్బంది ఉంది మనకు తెలుసు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి క్లియరెన్సు గైడు లైన్సుకు ప్రయత్నం చేస్తున్నాము. ఈ మధ్యలోనే నేషనల్ మైనారిటీస్ కమీషన్ చైర్మన్ సర్దార్ అలీఖాన్ ఆధ్వర్యంలో రిజర్వేషన్సుకు ఒక మీటింగు జరిగింది. ఎస్.సి.లకు, ఎస్.టి.లకు, బి.సి.లకు వేళ్ళకు ఏ విధంగా రిజర్వేషన్సు ఇస్తున్నారో వాళ్ళ కూడా పర్సంటేజి ప్రకారంగా లోన్సు ఇవ్వాలని ప్రయత్నం జరిగింది. గత ప్రభుత్వంలో 6 లక్షల రూపాయలు బడ్జెటు ఉంటే ఇప్పుడు దానిని 40 లక్షల రూపాయలు చేసి ప్రతి జిల్లాలో ఉర్దూ భవనాన్ని తయారుచేసి ఉర్దూ భాషా అభివృద్ధికి ఉస్మానియా యూనివర్శిటీలో జర్నలిజం ఏర్పాటు చేసి ఉర్దూ కంప్యూటర్సును కొత్త కొత్తగా ప్రారంభించామని తెలియచేస్తున్నాను.

Mrs. Christine Lazarus (Nominated):- Mr. Speaker, Sir, this question pertains to the development of minorities. There is 30 per cent allocation in the loaning scheme for women. May I request the Hon'ble Minister through you to furnish how many applications of women have been submitted to the Minorities Finance Corporation? How many have been sanctioned? How many have been grounded? I would like to send through you, the perticulars of hundred applications of minority women who have been trained in the voluntary institutions. These women have been going from pillar to post, from the co-operatives to the bankers from 1992, have been deprived of this benefit under anti-poverty loaning scheme. I request the Minister through you to see that these schemes are grounded and applications are sanctioned. I also request the Minister

to assure the House that all pending schemes, particularly of women, are given importance.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:- అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యురాలు అడిగిన దానికి అప్లికేషన్లు ఎన్ని వచ్చినాయో ఆమెకు డిటేల్సు పంపిస్తాను. ఆమె చెప్పిన దానికి తప్పనిసరిగా ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. గంగాధర్ (భాన్సువాడ):- అధ్యక్షా, మైనారిటీస్ కార్పొరేషన్ నుంచి అల్ప సంఖ్యాక వర్గాలకు మ్యాచింగు గ్రాంటు ఇస్తున్నారా? మ్యాచింగు గ్రాంటు గురించి బ్యాంకువాళ్ళు లోన్సు ఇవ్వడంలేదు. కేంద్ర ప్రభుత్వం బాక్వర్డ్ క్లాసెస్ వాళ్ళకు నేరుగా చిన్న చిన్న పెట్టుబడులు పెట్టుకొని 10, 20 వేల రూపాయలు పెట్టుబడి ఇచ్చేటటువంటి గ్రాంటు మొత్తం బ్యాంకు ప్రమేయం లేకుండా మైనారిటీస్ కార్పొరేషన్‌కు ఈ ప్రభుత్వం గ్రాంటుగా రుణం ఇవ్వడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:- అధ్యక్షా, దాని విషయంలో ఇప్పుడే చెప్పడం జరిగింది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా, ఢిల్లీ నుంచి ప్రయత్నం జరుగుతుంది.

Sri Mohd. Virasat Rasoolkhan (Charminar):- Sir, the Budget allocation to the Minorities Finance Corporation is Rs. 1.20 crores. Out of that Rs. 70 lakhs are going towards salaries. What is the Minorities Finance Corporation doing in this matter? Morever, the banks are sanctioning loans whenever the B.C. Corporation or S.T. Corporation or the S.C. Corporation is forwarding the applications, but when the Minorities Corporation is forwarding the applications along with the margin money, these banks are refusing. I request the Hon'ble Chief Minister, Finance Minister and the Minorities Minister to make it mandatory on the part of the Bank people to release the amount whenever the sanction letter is sent from the Minorities Finance Corporation?

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, ఫైనాన్సు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్న వివిధ స్కీమ్సుకు పబ్లిసిటీ అనేది లేదు. ఇది ఒకటి. రెండవది అప్లికేషన్సు ప్రాసెసింగు మండల స్థాయిలో చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:- అధ్యక్షా, ఆల్ రెడీ జాయింట్ ఐడింటిఫికేషన్ ద్వారా జరుగుతుంది. ఇంకా గౌరవ సభ్యులు చెప్పినటువంటి దానికి పరిశీలించి ఈజీ చేసి లోన్సు ఇప్పించే ఏర్పాటు చేయిస్తాము.

## CLOSURE OF MOPEDS INDIA LIMITED

151-

*9364-Q.-Sri G. Muddukrishnama Naidu (Puttur):- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that Mopeds India Limited at Tirupati was closed since long time;

(b) if so, the reasons therefor; and

(c) the steps taken by the Government to re-open it?

Minister for Major Industries (Sri V. Rambupal Chowdary):- (a) The Unit is lying closed since September, 1980.

(b) Among various general reasons, inability to withstand superior technology and formulate a rehabilitation package by the company are reported to be main reasons.

(c) Under the provisions of Sick Industrial Companies Act, 1985, the Board for Industrial and Financial Reconstruction, in view of non-viability of the unit, has ordered the winding up of the unit.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, పారిశ్రామిక ఆర్థిక పున:నిర్మాణ మండలి పర్మిషన్ ఇచ్చారు క్లోజ్ చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొన్నది రీఓపెన్ చేయించడానికి. తిరుపతిలో బిజినెస్ మెషిన్ టూల్సు ఫ్యాక్టరీ క్లోజ్ చేశారు దాని గురించి కూడా ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా? తిరుపతిలో ఇంకా సిక్ ఇండస్ట్రీస్ మూసారా? రాష్ట్రంలో మొత్తం మీద సిక్ ఇండస్ట్రీస్ ఎన్ని ఉన్నాయి? ఎన్ని మూతపడినాయి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, వారు వేసిన కొశ్చన్ మోపెడ్ ఇండియా లిమిటెడ్ గురించి క్వశ్చన్ వేశారు. మోపెడ్ ఇండియా లిమిటెడ్ వరకు సమాధానం చెప్ప దలచుకొన్నాను. మొట్టమొదట 10 సంవత్సరాలు 1963లో మోపెడ్ ఇండియా లిమిటెడ్. శ్రీ కె.ఎల్. వర్ధరాజన్, కోయంబత్తూరు, ఫ్రెంచి కొలాబరేషన్‌తో ఏర్పాటు చేశారు. పది సంవత్సరాలు వైబుల్‌గానే యూనిట్ బాగా ఉన్నది. ప్రాఫిట్సు వచ్చినాయి. డివిడెంట్సు

9.40 ఇచ్చారు. కానీ టెక్నాలజీ ఔట్ డేటెడ్ అయినందున ఎక్స్‌పాన్షన్‌కు పోకుండా యూనిట్ సిక్
ఉ. అయింది. తరువాత ఒక ఎన్.ఆర్.ఐ. ముందుకు వస్తే అతనికివ్వాలని వుంటే, అతను ప్రపోజల్ ఇవ్వలేకపోయారు. దాని తరువాత అక్కడ వుండే వర్కర్సుకు ఇవ్వడం జరిగింది. బి.ఐ.ఎఫ్.ఆర్. వైండప్ చేయమని ఆర్డర్ వేసిన తరువాత అప్పిలేట్ అథారిటీ ఫయినాన్సియల్ రికన్‌స్ట్రక్షన్ ముందు వర్కర్సుకు అవకాశం ఇస్తే, వాళ్ళు ప్రపోజల్ ఇవ్వలేకపోయారు. అందువల్ల వైండప్‌చేసి, లిక్విడేటర్‌ను ఎపాయింట్ చేయడం జరిగింది. రివ్యూ చేసే అవకాశం లేదు.

**POLICE RAID ON POULTRY FARMS AT KESAVAPATNAM AND JORNAPALLI, KARIMNAGAR DISTRICT**

152-

*9324-Q.-Sri D. Chinamallaiah (Indurthy):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the police have raided recently the poultry farms at Kesavapatnam and Jornapalli of Karimnagar District and seized Rs. 1.15 crores worth of explosives; and

(b) whether the culprits have been caught; if so, the action taken against them?

Minister for Home (Sri A. Dharma Rao):- (a) Yes, Sir.

(b) Accused persons were arrested and crime cases have been booked against them.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రెడ్డి (నర్సంపూర్):– కోటి 15 లక్షలు విలువగల పేలుడు పదార్థాలు భయంకర పేలుడు పదార్థాలు వున్నమాట వాస్తవమేనా? ఆ వివరాలు ఏమి? నిందితులప్పైన ఏ సెక్షన్స్ క్రింద శిక్ష విధించారు? నిందితునికి ఏ సంవత్సరంలో లైసెన్స్ ఇచ్చారు? ఎప్పుడు ఇచ్చారు? ఎవరు ఇచ్చారు? పేలుడు పదార్థాల చీఫ్ కంట్రోలర్ రద్దు చేయవలసిన పని ఎందుకు వచ్చింది? మన రాష్ట్రములో పట్టుబడ్డారు. ఎప్పటి నుండి ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి? దయచేసి తెలపుతారా?

శ్రీ ఎ. ధర్మారావు:– చీఫ్ కంట్రోలర్ నాగపూర్ ఎందుకు రద్దు చేయవలసి వచ్చిందని అంటే, ఎక్స్‌ప్లోజివ్ డీలర్సుకు చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా స్టేషన్డ్ ఎట్ నాగపూర్ వారు లేకపోతే వారి సబార్డినేట్ ఆఫీసు ఎట్ మద్రాసు ఆ ఆఫీసుల వారు మాత్రమే లైసెన్సు ఇవ్వాలి. లేకపోతే లైసెన్స్ కాన్సిల్ చేయాలి అది లేకపోతే సస్పెండ్ చేయాలి.

ఆ లైసెన్స్ పొందిన వారు మాత్రమే ఎక్స్‌ప్లోజివ్స్‌లో డీల్ చేయడానికి వీలుంటుంది. ఇక్కడ రెండు కంపెనీలున్నాయి. కేశవ పట్టణంలో వంగా వీరాస్వామి అనేవతనికి లైసెన్స్ ఇచ్చారు. 1987లో ఇచ్చారు. తరువాత, జోర్నపల్లి అనే చోట అకినెపల్లి శ్రీనివాస్ అను నతనికి ఒక లైసెన్స్ ఇచ్చారు. 1986 లో దీన్ని ఇవ్వడం జరిగింది. వారి దగ్గర పట్టుబడ్డ ఇర్రెగులర్ మెటీరియల్ ఏ. శ్రీనివాసరావు, అతని తండ్రి సత్యనారాయణ వారి దగ్గర 92 లక్షల విల్వర కిమ్మత్తయిన మెటీరియల్ దొరికింది. ఎలెక్ట్రికల్ డెటోనేటర్స్ 425 బాక్సెస్ ఈచ్ డెటోనేటర్ కాస్ట్ రు. 800 లు, మొత్తం 81 లక్షల విల్వర అవుతుంది. గిలిటెన్స్ 150 బాక్సులు 3,750 కె.జి.లుంది. మొత్తం వర్త్ 4 1/2 లక్షలు. సేఫ్టీ ఫ్యూజులు 175 బాక్సులు దొరికాయి. వాటి విలువ సుమారు 92 లక్షల 10 వేలు కిమ్మత్తయిన ఇల్లీగల్ ఎక్స్‌ప్లోజివ్ మెటీరియల్, శ్రీనివాసరావు, అతని తండ్రి సత్యనారాయణ వారి ద్వారా దొరికాయి. శ్రీనివాసరావు పేరుతో లైసెన్స్ వుంది. మొత్తం మెటీరియల్‌ని లైసెన్స్ ప్రెమిసెస్‌లో కాకుండా వేరే పౌల్ట్రీ షెడ్‌లో, పిట్టల నరసయ్య, కొండ్రి నర్సయ్య పౌల్ట్రీని పెంచే వారు వున్నారు. వాళ్ళ పౌల్ట్రీలో దొరికింది. తండ్రి, కొడుకు ఇద్దరితోపాటు పౌల్ట్రీ యజమాని పి. నర్సయ్య, కె. నర్సయ్య అరెస్ట్ చేశాము. శ్రీనివాసరావు అరెస్టు కాలేదు. పౌల్ట్రీ యజమానిని అరెస్టు చేశాము. అక్కడ పని చేసే ప్రభాకర్ అనే వర్కరును అరెస్టు చేశాము. సత్యనారాయణను అరెస్టు చేశాము. అక్కడ పని చేసే యింకో వర్కరు ప్రభాకర్‌ను అరెస్టు చేశాము. ఆ కేసులో 5 ముద్దాయిలలో నలుగురిని అరెస్టు చేశాము. ఎక్స్‌ప్లోజివ్ యాక్ట్ క్రిందనే కాకుండా, టాడా క్రింద కూడా కేసును బుక్ చేశాము. వీరాస్వామి దగ్గర దొరికిన మెటీరియల్ 6 లక్షల 56 వేలు కిమ్మత్తయిన డెటోనేటర్స్ 982 ఐటమ్స్ దొరికాయి. దాన్ని కూడా టాడా క్రింద బుక్ చేసి, అరెస్టు చేశాము. అతను కూడా లైసెన్స్ ప్రెమిసెస్‌లో కాకుండా, యింకొక మరో నరసయ్య అనే అతని ప్రెమిసెస్‌లో అరెస్టు చేయడం జరిగింది. కేసును టాడా క్రింద బుక్ చేయడమే కాకుండా వీరి లైసెన్స్ కంటిన్యూ అయితే దీని వల్ల చాలా ప్రమాదం జరుగుతుందని చీఫ్ కంట్రోలర్‌కు మన ప్రభుత్వము వ్రాయడం జరిగింది. దానిమీద కంట్రోలర్ లైసెన్స్ కాన్సెల్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి కూడా మేము వ్రాస్తాము. ఇట్లా లైసెన్స్ ఇచ్చే విషయంలోనూ, డీలర్స్‌ను యూజ్ చేసే విషయంలోనూ, మోర్ కేర్, సూపర్‌విజన్ తీసుకోవలసి వుంటుందని వ్రాస్తున్నాము.

## బేరియం కెమికల్సు లిమిటెడ్‌లో లాకవుట్

153—

*9029—సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్), బి. వెంకటేశ్వరరావు (మధిర), డి. రాజగోపాల్, కె. బొజ్జి (భద్రాచలం), పి. రామయ్య (నిడుమోలు):— కార్మిక, ఉపాధిశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కొత్తగూడెంలోని బేరియం కెమికల్సు లిమిటెడ్ యాజమాన్యంవారు నోటీసు ఇవ్వకుండా 1993, జూలై నుండి చట్టవిరుద్ధంగా లాకౌట్ ప్రకటించిన విషయం ప్రభుత్వానికి విధితమేనా;

(ఆ) రసాయన పరిశ్రమలలో కనీస వేతనాలకు, పెట్టుబడి మళ్ళింపునకు సంబంధించిన జి.వో.ఎం.ఎస్.నెం. 183ను అమలుపర్చడంలో యాజమాన్యం విఫలమైనదన్న విషయం కూడా ప్రభుత్వానికి విధితమేనా.

(ఇ) అయినచో, కనీసవేతనాలు చెల్లింపు జరుగునట్లు చూడడానికి, చట్టవిరుద్ధ లాకవుటును ఎత్తివేయుడానికి తీసికొన్న చర్యలేవి?

కార్మిక శాఖామంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):- (అ) కొత్తగూడెంలోని బేరియం కెమికల్సు లిమిటెడ్ యాజమాన్యం వారు 29-7-93న లాక్అవుట్‌ను ప్రకటించారు అయితే, పారిశ్రామిక వివాదాల చట్టం 12(3) విభాగం క్రింద 2-9-1993 న కార్మిక శాఖ సంయుక్త కమీషనరు సమక్షంలో కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి 3-9-1993న లాక్అవుట్‌ను ఎత్తివేశారు.

(ఆ) యాజమాన్యం 26-12-92 తేదీ గల ఎం.ఎస్.నెం. 183 జి.ఓ. ప్రకారం కనీసవేతనాల రేట్లను అమలుచేసి, 1993 డిసెంబరు వరకు, బకాయిలతో సహా 7-1-94న చెల్లించింది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- ఈ బేరియమ్ కెమికల్ సంస్థ అనేది కొత్తగూడెంలో ప్రథమ సంస్థ. అక్కడ మంచి లాభాలు వచ్చాయి. కార్మికులు పని చేస్తున్నారు. పి.వి. వెంకటేశ్వరరావు అనే అసిస్టెంట్ లేబర్ కమీషనర్ దీన్ని విచారించి, ఇల్లీగల్ లాకౌట్ ప్రకటించి, ఒడంబడికను అమలు చేయకుండా వుండి చాలా రోజులు పట్టింది. ఆ అంశాన్ని నేను చదివి వినిపించను. సెటిల్ అయిందని అంటున్నారు కాబట్టి, ఒక చిన్న ఒడంబడిక గురించి, ఇంతకు క్రితమే జరిగిన కనీస వేతనాల సమస్య పైన ఒప్పందం కుదిరిందంటే ఆనందంతో వుండి. కార్మికులు పనికి పోదామని అనుకుంటే, అకస్మాత్తుగా లాకౌట్ చేసి వెళ్ళినారు. అసిస్టెంట్ కమీషనర్ వారు వ్రాశారు. దానితోపాటు 8 సంవత్సరాలుగా పని చేస్తున్న క్యాజువల్ కార్మికులను ఏ కారణం లేకుండా నోటీసు లేకుండా 43 మందిని తొలగించారు. దీనిలో 10-20 సంవత్సరాల నుండి సర్వీసు కలవారున్నారు. వీరికి పి.ఎఫ్. కానీ సెలవులు కానీ ఇవ్వలేదు. కార్మికులకు చట్టపరమైన ఏ సౌకర్యాలు కలిగించలేదు.
9-50 ఈ విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది, దీని మీద ఏమి చేస్తారు? ఎందుకంటే
ఉ. తమ దగ్గర ఆ లెటర్ ఉంది. నేను చదివి వినిపించి మీ సమయాన్ని వృథా చేయదలచ లేదు. ఇది ఒడంబడిక, కనీసం కమిషనర్ నేను మీ ఇంటికి అయినా వస్తాను అంటే నేను బెడ్ మీద జ్వరంతో ఉన్నాను, నేను వస్తాను అంటే బి.పి. పెరుగుతుంది. మా ఇంటికి రావద్దు అంటే, ఈ పద్ధతులలో బాధ్యతా రహితంగా ఒడంబడికలు కుదుర్చుకొని ఇంప్లిమెంట్ చేయకుండా అక్రమంగా లాకౌట్ చేసినటువంటి అతనిపైన ఏ రకమైన క్రిమినల్ చర్య తీసుకున్నారు? దయచేసి దీనితోపాటు, కొన్ని సెటిల్ చేశాము అంటున్నారు. 43 మందిని తొలగించారు. ఈ విషయంలో మీరు ఏమి చర్య తీసుకోబోతున్నారో దయచేసి చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– ఇప్పుడు లాకౌట్ ప్రకటించిన మాట వాస్తవం. తరువాత అది సెటిల్ అయి మళ్లా ఫ్యాక్టరీ నడుస్తున్న మాట కూడా వాస్తవం. కేజువల్ లేబర్ గురించి అయితే మాత్రము ప్రస్తుతానికి పెండింగు ఏమీ లేదు. అక్కడి నుంచి కూడా ఏమీ రాలేదు. యూనియన్సపరంగా రిక్వెస్ట్. తీసేసినటువంటి ఉద్యోగుల నుంచి కూడా మాకు ఏమీ రిక్వెస్ట్ ఎక్కడా రాలేదు ఇంతవరకు. నేను దాని విషయం తెప్పించి, పరిశీలించి మాట్లాడతాను.

## గుంటూరు జిల్లా, దుర్గిగ్రామం వద్ద శిల్పాలను మలచడానికి తగిన రాతి గనులు

154–

*9232–శ్రీ కె. వి. నర్సిరెడ్డి (గురజాల):– చిన్నతరహా పరిశ్రమలు, గనులు, భూవిజ్ఞాన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు జిల్లా, దుర్గిగ్రామంవద్ద శిల్పాలను మలచడానికి ఉపయోగించబడు ప్రత్యేకమైన రాతిగనులు ఏమైనా ఉన్నవా;

(ఆ) గత కొద్ది శతాబ్దాలుగా ఆ రాతిని ఉపయోగించుకొని ఆ ప్రాంత హస్తకళల వారు జీవనోపాధి పొందుతున్నారా;

(ఇ) ఆ రాయి పెద్ద ఎత్తున తమిళనాడులోని మహాబలిపురం, కర్నాటక, మహా రాష్ట్రలకు తరలింపబడుతున్నదా;

(ఈ) ఏ యితర ప్రాంతంలోను సదరు రాయి లభ్యంకానందున ప్రభుత్వం ఇతర రాష్ట్రలకు ఆ రాయి తరలింపుకు నిషేదిస్తుందా?

గనులు, చిన్న తరహా పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ సిహెచ్. వెంకట హరరామ జోగయ్య):– (అ, ఆ) అవునండీ.

(ఇ) కాందడీ.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. శివరామకృష్ణ ప్రసాద్ (మాచెర్ల):– గుంటూరు జిల్లా, దుర్గి గ్రామంలో రాళ్లను శిల్పాలుగా చెక్కి హస్తకళలను ప్రోత్సహించే కళాకారులకు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వారు లోన్స్ ఇప్పిస్తారా? అక్కడ షోరూమ్ పెడతారా? హస్త కళాకారులను ప్రోత్సహించడానికి వారికి లోన్స్ ఇప్పిస్తారా?

శ్రీ సిహెచ్. వెంకట హరరామ జోగయ్య:– ఇది మెయిన్ మినిష్టర్‌కి వేసిన క్వశ్చన్. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మినిష్టర్‌కి వేసిన క్వశ్చన్ కాదు.

**లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజీకి చెందిన ఇంటర్మీడియటు పరీక్ష పేపర్లు తిరిగి దిద్దుట (రివాల్యుయేషన్)**

155–

*9079–సర్వశ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 5–8–1993వ తేదీన ఉన్నత విద్యాశాఖ మంత్రి ఎల్.ఎ.క్యూ.నెం. 8653కు సమాధానమిస్తూ ఇంటర్మీడియటు పరీక్ష పేపర్లను తిరిగి దిద్దటానికి అనుమతిలేదని సభకు తెలియజేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజికి చెందిన కొందరు విద్యార్థుల పేపర్లను ఇంటర్మీడియటు బోర్డు తనంతతానుగా తిరిగి దిద్దిన విషయం వాస్తవమేనా; అయినచో కారణములేవి;

(ఇ) తిరిగిదిద్దడం మూలంగా వచ్చిన మార్కుల జాబితాలను జారీ చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇంటర్మీడియటు బోర్డును ఆదేశించిన విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, పై (ఆ) ఖండం దృష్ట్యా తిరిగిదిద్దడానికి బాధ్యులైన వ్యక్తులెవరు; వారిపై తీసికొన్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున డాక్టర్ పి.వి. రంగారావు:– (అ) సదరు కోర్సులో అంటే ఇంటర్‌మీడియేట్‌లో పేపర్లు తిరిగి దిద్దే విధానం అమలులోలేదని 5.8.93 తేదీన సభకు తెలియపరచడమయింది.

(ఆ) అవునండి. మొదటి సంవత్సరం ఇంటర్మీడియటు పరీక్షలోని ఇంగ్లీషు మొదటి పేపరులో ఎంతో బాగా వ్రాసిన లిటిల్‌ఫ్లవర్ జూనియర్ కళాశాలకు చెందిన కొందరు విద్యార్థులకు రెండవ సంవత్సరం పరీక్షలో తులనాత్మకంగా తక్కువ మార్కులు వచ్చాయని ఇంటర్మీడియటు బోర్డు దృష్టికి వచ్చినప్పుడు రికార్డుల పరిశీలనను చేపట్టడమయింది. ఈ కళాశాలలోని పెక్కుమంది విద్యార్థులకు 55 శాతం శ్రేణిలోనే మార్కులకు ఒకే మాదిరిగా ఇచ్చారని ఈ పరిశీలనలో వెల్లడయింది. అందువల్ల అతి రహస్యంగా ముగ్గురు వేర్వేరు ఎగ్జామినర్ల బృందంచే వారి సమాధాన వ్రాత పత్రాలను తిరిగి దిద్దించాలని బోర్డు తనంత తానుగా నిర్ణయం తీసుకుంది.

(ఇ) అవునండి. అరుగురు అభ్యర్థులకు సంబంధించి, సవరించిన మెమోలను జారీ చేయవలసిందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బోర్డును ఆదేశించింది. సదరు ఆదేశాలను పాటించడమయింది.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– మంత్రిగారికి, ప్రభుత్వ అధికారులకు మధ్య సమన్వయం లేదనేది స్పష్టముగా ఈ జవాబుతోనే ఈ సభకు గాని లేకపోతే తమకు అర్థమయిందని నేను అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటె గతములో ఒక ప్రశ్నకు జవాబు చెపుతూ 5–8–93వ తేదీన ఇదే సభలో పరీక్షా పత్రాలను తిరిగి దిద్దడానికి అవకాశం లేదు. అనుమతి లేదు ఇంటర్మీడియట్ బోర్డులో అని చెప్పి క్లియర్‌గా జవాబు చెప్పారు. దానిని వయిలేట్ చేస్తూ దానిని ఖాతరు చేయకుండా అసెంబ్లీలో చెప్పిన జవాబునే కాదని అంటే మంత్రిగారికి సరిగా సమాధానం ఇవ్వడానికి సమాచారం ఇవ్వలేదా అధికారులు, లేకపోతే మంత్రిగారికి దీని మీద సరయిన అవగాహన లేదా? విషయం ఏమిటంటే ఈ సభలో చెప్పిన సమాధానానికి విరుద్ధంగా, భిన్నముగా ఇంటర్మీడియట్ బోర్డు మళ్లా దిద్దేదానికి తావుందా? కాబట్టి ఈ సభను తప్పు త్రోవను పట్టించిన అధికారులు ఎవరు? ఆ రకంగా మంత్రిగారికి సమాధానం ఇచ్చిన అధికారులు ఎవరు? మరి వారి మీద ఈ మంత్రిగారు కాని, ప్రభుత్వం పక్షాన కాని ఏ రకమైన చర్య తీసుకుంటారు? పేపర్స్‌ను దిద్దడములో కాని మార్కులను ఇవ్వడములో కాని పలుమార్లు, అనేకసార్లు అవకతవకలు జరుగుతున్నాయని చెప్పి పిటిషన్స్ కాని దరఖాస్తులు కాని ఇచ్చినప్పుడు దాని మీద విచారణ జరగడం లేదు. ఇవన్నీ మేము గతములో కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయే ప్రయత్నం చేశాము. అప్పుడేమో వీలులేదని అన్నారు. ఆ తరువాత హైకోర్టు డైరక్షన్ ఇచ్చిన తరువాత దీనిని ఇంప్లిమెంట్ చేశారు. ఈ ప్రభుత్వములో ఉండే వారు అనేక మంది విద్యార్థులు, విద్యార్థినుల భవిష్యత్తును, ఈ రకంగా వారు పాడుచేస్తున్నారు. ఈ రకంగా పునరావృతం కాకుండా ఏ చర్యలు చేపడతారు? ఈ అవకతవకలు జరగకుండా వారికి వచ్చిన మార్కులలో తేడా లేకుండా ఉండడం కొరకు ఏ రకమైన చర్యలు చేపడతారు?

డాక్టర్ పి.వి. రంగారావు:– నేను చదివిన సమాధానం చాలా స్పష్టముగా ఉంది. ఆ రోజు 5–8–83న అసెంబ్లీలో అప్పటి ఉన్నత విద్యాశాఖమంత్రి సమాధానం ఇచ్చినప్పుడు "It was not in vogue" అని సమాధానం చెప్పారు. అంటే అప్పటికి అమలులో లేదు. పరీక్షల పత్రాలు మళ్లా దిద్దేది అమలులో లేదని చెప్పారు. మొన్న పరీక్షలలో లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇంటర్మీడియట్ బోర్డు వారికి చాలా సవివరంగా ఒక కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. వాటి ఆధారంగా సూమోటోగా ఒక నిర్దేశం ప్రకారం కాకుండా క్రమశిక్షణ చర్య తీసుకోడానికి అవకాశం ఉంటుందా? ఈ ఆరోపణలు నిజముగా అందులో వాస్తవం ఎంత ఉన్నది అని నిర్ధారణ చేసుకోడానికి మాత్రమే – అప్పటిదాకా పరీక్షా పత్రాలను రివాల్యూ చేసే పద్ధతి లేదు. అప్పుడు లేదు ఇప్పుడు లేదు కూడా, కాని నిజంగా విద్యార్థులకు అన్యాయం జరిగిందా, అన్యాయం చేసిన వ్యక్తి ఎవరు. అతని మీద క్రమశిక్షణ చర్య తీసుకోడానికి వీలుపడుతుందా లేదా అనే ఉద్దేశముతో ఇంటర్మీడియట్ బోర్డు తనకు తానుగా సూమోటోగా ఈ ఎగ్జామినేషన్ ఆన్సర్ పేపర్స్ చూడడం జరిగింది. అందులో లిటిల్ ఫ్లవర్

జూనియర్ కళాశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇచ్చిన కంప్లయింట్‌లో కొంత వాస్తవం ఉన్నదని నిర్ధారణ అయింది. దానికి కారణం ఏమంటే ఈ ఆరుగురు విద్యార్థులు కూడా చంద్రశేఖరరెడ్డి సన్ ఆఫ్ గుణవర్ధన్ రోల్ నెం. 250022 ఆయనకు 83 మార్కులు ఫస్ట్ ఇయర్‌లో వస్తే సెకండ్ ఇయర్‌లో 56 మార్కులు వచ్చాయి. అదే విధంగా వి. శ్రీకాంత్ బాబు సన్ ఆఫ్ నాంచారయ్య రోల్ నెంబర్ 250124 అతనికి ఫస్ట్ ఇయర్‌లో 82 మార్కులు వస్తే సెకండ్ ఇయర్‌లో 56 మార్కులు వచ్చాయి. మొదటి ఆయనకు 56, ఈయనకు 56. అదే విధంగా భానుప్రసాద్ సన్ ఆఫ్ ఎ.వి.వి.కె. ప్రసాద్ రోల్ నెం. 250020 కి 89 మార్కులు ఫస్ట్ ఇయర్‌లో వస్తే 57 మార్కులు సెకండ్ ఇయర్‌లో ఇవ్వడం జరిగింది. ఆర్.వి.ఆర్. జోసఫ్ రోల్ నెం. 250235 సన్ ఆఫ్ ఆర్. రెబెరో. అతనికి ఫస్ట్ ఇయర్‌లో 81 మార్కులు వస్తే సెకండ్ ఇయర్‌లో 56 మార్కులు వచ్చాయి. అదే విధంగా సి.వి.ఆర్. చక్రపాణి సన్ ఆఫ్ సి. సుబ్బారావు రోల్ నెంబరు 250025. అతనికి ఫస్ట్ ఇయర్‌లో 83 మార్కులు వస్తే సెకండ్ ఇయర్‌లో 56 మార్కులు వచ్చాయి. ఆరవ వ్యక్తి డి.ఎస్.ప్రభాకర రావు రోల్ నెం. 250030 సన్ ఆఫ్ డి. సత్యనారాయణకు 79 మార్కులు ఫస్ట్ ఇయర్‌లో

10-00 ఉ. వస్తే సెకండ్ ఇయర్‌లో 55 మార్కులు వచ్చాయి. 79 మార్కులు ఫస్ట్ ఇయర్‌లో వస్తే సెకండ్ ఇయర్‌లో 55 మార్కులు వచ్చాయి. అంటే కంటిన్యూస్‌గా సెకండ్ ఇయర్‌లో 56, 56, 57, 56, 56, 55 మార్కులు వచ్చాయి. అట్లాగా కావాలని తక్కువ వేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డు నిర్ధారణచేసుకొని, ఏ కారణాలవల్ల ఆ విధంగా చేశారో తెలుసుకొని అతన్ని క్రమశిక్షణా చర్య తీసుకోవలసిన అవసరం ఉందని భావించి ఈ ఆరుగురు అభ్యర్థుల పేపర్లనూ ముగ్గురు నిష్పక్షికమైన ఎగ్జామినర్లచే రీవాల్యుయేషన్‌కు పంపించడం జరిగింది. ఈ ప్రశ్న రాజేశ్వరరావుగారు సహృదయంతో వేసిన ప్రశ్న. అందువల్ల నాకు సమయం ఇస్తే వివరాలు సభకు అందిస్తాను. ఈ విధంగా రీవాల్యుయేషన్‌కు పంపినప్పుడు ఒక ఎగ్జామినర్ మొదటి విద్యార్థికి 69 మార్కులువేయగా రెండవ ఎగ్జామినర్ 68 మార్కులు, మూడవ ఎగ్జామినర్ 71 మార్కులు వేశారు. అదేవిధంగా రెండవ విద్యార్థికి అంటే శ్రీకాంత్‌బాబుకు రెండవసారి పేపర్లు దిద్దినప్పుడు మొదటి ఎగ్జామినర్ 73 మార్కులు, రెండవ ఎగ్జామినర్ 76 మార్కులు, మూడవ ఎగ్జామినర్ 64 మార్కులు వేశారు. అదేవిధంగా భానుప్రసాద్ అనే విద్యార్థికి మొదటి ఎగ్జామినర్ 63 శాతం, రెండవ ఎగ్జామినర్ 61 శాతం, మూడవ ఎగ్జామినర్ 63 శాతం మార్కులు వేశారు. ఇక జోసెఫ్ అనే విద్యార్థికి మొదట 56 మార్కులువస్తే రీవాల్యుయేషన్‌లో ఒక ఎగ్జామినర్ 70 మార్కులు వేశారు. ఇంకొక ఎగ్జామినర్ 73 మార్కులు వేశారు. అంటే 56 కూ 73కూ చాలా తేడా ఉంది కాబట్టి మొదటి అన్యాయం జరిగింది. అదే విధంగా మొదటిసారి 55 మార్కులు వచ్చిన విద్యార్థి డి.ఎస్. ప్రకాశ్‌రావుకు రీవాల్యుయేషన్ చేసినప్పుడు మొదటి ఎగ్జామినర్ 62 మార్కులు, రెండవ ఎగ్జామినర్ 69 మార్కులు, మూడవ ఎగ్జామినర్ 67 మార్కులు ఇచ్చారు. అంటే ఈ ఆరుగురి విద్యార్థులకు మొదట అన్యాయం చేశారని ఇంటర్మీడియట్ బోర్డు నిర్ధారణచేసుకొని ఆ ఎగ్జామినర్‌ను సస్పెండ్ చేశారు. అయితే ఈ ఆరుగురు విద్యార్థులు హైకోర్టుకు వెడితే హైకోర్టు వారు తీర్పు ఇచ్చారు. హైకోర్టులో వారు వేసిన రిట్ పిటిషన్ నెం. 11996/1993. అందులో కోర్టువారు స్పష్టంగా చెప్పింది ఏమిటంటే ఆరుగురు విద్యార్థులకు అన్యాయం జరిగిందని ఇంటర్మీడియట్ బోర్డువారు నిర్ధారణకు వచ్చారు. గనుక సెకండ్ టైం వాల్యుయేషన్

చేసినప్పుడు ముగ్గురు ఎగ్జామినర్లు వేసిన మార్కులలో ఏ సంఖ్య తక్కువ వుంటే ఆ మార్కుని యాడ్ చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం రెండవసారి వాల్యుయేషన్ చేసినప్పుడు ముగ్గురు ఎగ్జామినర్లు వేసిన మార్కుల్లో తక్కువ ఏది వుందో ఆ మార్కును యాడ్ చేయడం జరిగింది. తరువాత హైకోర్టువారు ఇంకో విషయం చెప్పారు. మిగతావారికి కూడా ఈ విధంగా రీవాల్యుయేషన్ చేయడానికి ఎందుకు వీలులేదని సభ్యులు అడిగారు. అయితే 6 లక్షలమంది యాన్యువల్ ఎగ్జామినేషన్స్ వ్రాస్తారు. అదే విధంగా 5 లక్షల మంది సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్ వ్రాస్తారు. అందువల్ల ఇంటర్మీడియట్ బోర్డు రెండవసారి పేపర్లు దిద్దకూడదని తీసుకొన్న నిర్ణయం సరైనదేనని హైకోర్టు పేర్కొనడం జరిగింది. అయినా ఈ కేసులో హైకోర్టు ఆదేశాల మేరకు రెండవసారి వాల్యుయేట్ చేసినప్పుడు ఇచ్చిన మార్కులలో తక్కువ మార్కులను బట్టి విద్యార్థులకు మెమోలు జారీ చేయడం జరిగింది. విద్యార్థులకు న్యాయం చేయాలని గౌరవ సభ్యులకు ఎంత ఆదుర్దా ఉందో ప్రభుత్వానికి అంతకంటే ఎక్కువ ఆదుర్దా ఉంది. వారికి సరైన న్యాయం చేయడమే ప్రభుత్వం యొక్క ఉద్దేశం.

## సభా కార్యక్రమము

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, కడకు చెప్పుకొనడానికి కూడా మాటలు రాని పరిస్థితులలో, మా గుండెలు బరువెక్కి, మా కళ్లలో నీళ్లు తిరిగే పరిస్థితి ఉంది. ఎందుకంటే మా పశ్చిమగోదావరి జిల్లాలోని రైతులంతా రెండవ పంటకు నీరు అందక వారు పెట్టిన పెట్టుబడి వృధా అయి, వరి పంట ఏ విధంగా నాశనం అయిపోతుందో ఈ వరి దుబ్బు చూడండి, ఈ వరి దుబ్బును మీకు పంపిస్తున్నారు.

(సభాపతికి వరి దుబ్బును అందజేశారు)

ఇందులో ఒక్క గింజయినా పాలు పోసుకొని వడ్ల గింజ అయ్యే పరిస్థితిలో ఉందేమో చూడండి. ఏ రకంగా నీటి పారుదల శాఖ వారు సెకండ్ క్రాప్‌కు నీరు అందించక నిర్లక్ష్యం చేస్తున్నారనడానికి ఇది నిదర్శనం. మీకు పంపించిన వరి దుబ్బును బయటకు తీసి ఏ విధంగా ఎండిపోయిందో పరిశీలించండి అధ్యక్షా. ఇది యావత్ ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన విషయం. ముఖ్యంగా నా నియోజకవర్గంలో కెనాల్ క్రింద 50 వేల హెక్టార్ల ఆయకట్టు ఉంటే, 10 వేల ఎకరాలలో పంటవేస్తే ఎలా ఎండిపోయిందో చూడండి. ముఖ్యంగా పెనువానిలంక తదితర గ్రామాలలో చేలకు కాదు కదా, మనుషులు త్రాగడానికి కూడా నీరు లేని పరిస్థితి ఉంది. అదే విధంగా జున్నూరు ఛానల్ చివరి గ్రామంలో కూడా పంటలు పూర్తిగా ఎండిపోయాయి. అక్కడి ప్రజానీకం త్రాగడానికి నీరు లేని పరిస్థితి ఉంది. అందువల్ల 'జీరో అవర్'లో ఈ అంశాన్ని ప్రస్తావించారు కాబట్టి సమాధానం చెప్పవలసిన అవసరం లేదని భావించకుండా దీని యొక్క ఇంపార్టెన్స్‌ను గుర్తించి మంత్రిగారు సమాధానం చెప్పి అక్కడి రైతులకు న్యాయం జరిగేందుకు తక్షణం మంత్రిగారు అధికారులను ఆదేశించమని మీ ద్వారా కోరుతున్నాను.

**Minister for Revenue (Sri K. Ram Reddy):-** I will pass it on to the Minister concerned to take necessary action.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి (సుజాతానగర్):- అధ్యక్షా, భద్రాచలం డివిజన్‌లో గోదావరి నదిపై గోగుబాక అనే గ్రామం వద్ద ఒక లిఫ్టు ఇరిగేషన్ ఉంది. ఇది ఆ ప్రాంతంలోని 4, 5 గ్రామాలలో పారకం కలిగినటువంటిది. గిరిజన ప్రాంతాలకు ఆధారమైనటువంటిది. ఆ ప్రాంతం మెరక ప్రాంతమైనందున అక్కడ కొద్దో గొప్పో పంట పండించడానికి ఉపయోగపడే లిఫ్టు ఇరిగేషన్ అది. దాని క్రింద తోటపల్లి, పెంటవీడు, సీతాపురం, గొమ్ముకోయగూడెం, కొత్తగూడెం, గొల్లగూడెం, కాచవరం మొదలైన 6, 7 గ్రామాలకు ఉపయోగపడేది. అయితే 1986 లో గోదావరి నదికి వరదలు వచ్చినప్పుడు ఆ లిఫ్టు ఇరిగేషన్‌కు వున్నటువంటి సేద్యపు నీటి కాలువలు పూర్తిగా ఒండ్రుతో నిండిపోయి శిథిలమైపోయి, నీరు పారలేని దుస్థితిలో ఉంది. అయినా ఈనాటివరకూ దానికి మరమ్మత్తులు చేయలేదు. అక్కడ 4, 5 వేల ఎకరాలలో నీరు అందవలసివున్నా ఇప్పటికీ నీరు అందకపోవడంతో రైతులు వేరుశనగ సన్‌ఫ్లవర్ వంటి మెరక పంటలు వేసుకొంటున్నారు. అక్కడ 4, 5 వేల ఎకరాల భూమి సాగులో వుండగా అక్కడినుంచి నీరు అందనందువల్ల అరకొరగా వచ్చే నీటిపై ఆధారపడి మెరకపంటలు వేసుకొన్నారు. అయితే ఈ సంవత్సరం, అలాగే గత సంవత్సరం - రెండు సంవత్సరాలుగా అక్కడ అరకొరగా వున్న వర్షాభావ పరిస్థితులవల్ల రైతాంగం అరకోటి రూపాయలమేరకు నష్టపోయింది. అయినప్పటికీ అధికారులు అక్కడి రైతాంగం రెండు పంటలు వేసుకొన్నట్లు రికార్డులలో వ్రాసి ఆ రికార్డును ఆధారం చేసుకొని ఎకరాకు 300 రూపాయల చొప్పున నీటి తీరువాను విధించి
10.10 ఇప్పుడు వత్తిడిచేసి ఎటాచ్‌మెంట్స్ చేస్తూ నిర్బంధపు వసూళ్లకు పూనుకొన్నారు. యిది చాలా శోచనీయమైన విషయం అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే, యీ ఒత్తిడిచేసి, నిర్బంధ విధానంతో వసూలు చేసేటటువంటి వసూళ్లను నిలుపుదల చేయాలి. రెండువల్లే ఎకరాలకు రు. 300 చొప్పున చేసి యిట్లా వసూలు చేయడం బాగా లేదు. అసలు అది, శిథిలావస్థలో వున్న లిఫ్టు ఇరిగేషన్ పథకము. దాన్ని దృష్టిలో పెట్టుకోకుండా మరమ్మత్తులు చేయకుండా, ఏదో వర్షపునీటిపై ఆధారపడివేసుకుంటున్నారు. వర్షాలు, సీజనల్ కండిషన్స్ పై ఆధారపడి వున్నది అనే విషయం మనకు తెలిసిందే. అటువంటి స్థితిలో యీ నిర్బంధ వసూళ్లను తక్షణమే ఆపు చేసి ఆ ఆరు గ్రామాల ప్రజానీకాన్ని ఆదుకోవలసిందిగా తమ ద్వారా మనవిచేస్తున్నాను. మంత్రిగారూ, యిది చక్కగానే వున్నది. దీనిపై ఆలోచించవలసిన పనిలేదు. మీరు ఆన్సర్ యివ్వాలని కాదు గాని, పంటలు పోయాయి ఒకవైపు, రెండవ వైపు శిథిలావస్థలో వున్నది లిఫ్టు ఇరిగేషన్ పథకము. అటువంటి వనరుల మీద నీటి తీరువా వేయడం, బలవంతపు వసూలు చేయడం ఏ మాత్రం దయాదాక్షిణ్యాలు లేని విధంగా వుంటుంది. కాబట్టి, మంత్రిగారు, రామిరెడ్డిగారు స్పందించి సమాధానం చెప్పి సంతృప్తి పరచాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి:- బలవంతపు వసూళ్లు జరగకూడదని ఆదేశాలు యిచ్చాము. ఇంతకు ముందు శ్రీ. వెంకటేశ్వరరావుగారు చెప్పినప్పుడు అటువంటివి స్పెసిఫిక్‌గా వుంటే - Definitely, I will take action.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- భద్రాచలం వగైరా డివిజన్లలో ...

Sri K. Ram Reddy:- Definitely, I will take action.

శ్రీ వి. నాగేశ్వరరావు:- అక్కడ 70 పర్సెంటు గిరిజనులు వున్నారు. చంద్రశేఖర్ గారికి తెలుసు. భీమ్‌రావుగారు వెళ్ళారు. లిఫ్టు ఇరిగేషన్ ఫంక్షనింగు కావడం లేదు. శిస్తులను ఎందుకు వసూలు చేస్తున్నారు?

శ్రీ కె. రామిరెడ్డి:- స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చాము అధ్యక్షా. Inspite of that if anybody is doing it, definitely, I will take action.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నేను మరొకరకమైన బాకీలవిషయం చెప్పుతున్నాను. సహకార సంఘాల రుణాలు పేరుతో ఏ రకమైన అవకాశం యివ్వకుండా దారుణంగా మానవమర్యాదలు వదిలి ఇళ్ళ మీద పడి దాడి చేసి జప్తులు చేస్తుంటే, అవమానాలు భరించ లేక చచ్చిపోతున్నారు - స్పెసిఫిక్‌గా ఉదాహరణ చెప్పుతాను. బలవంతపు జప్తులు భరించలేక ఒక యువతి ఆత్మహత్య చేసుకుంది ప్రకాశం జిల్లాలో, ఇంకొళ్ళు మండలం, గొనుకు గ్రామంలో హనుమంతరావు అనే రైతు బాకీ వుండి - యీ సంవత్సరం పంట దెబ్బ తిన్నది. ఇంట్లో లేడు, ఇంట్లో, భార్య, కుమార్తె మాత్రం వున్నారు. కుమార్తె మా నాన్నగారు లేరు - అప్పు యివ్వాలి, కొద్దిగ టైమ్ యివ్వాలని అడిగినది. లేదని, ఇంట్లో వున్న చెంబు, తపేలా బయట పడేసిన తరువాత ఆ అవమానాన్ని భరించలేక ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది తల్లి, లబోదిబోమని మొత్తుకుంటె ఆ కోపరేటివ్ వారే ఆ జీపులో హాస్పిటల్‌కు తరలించారు. ఇది చాలా దారుణమైన విషయం. యిది అనేక పత్రికల్లో కూడా వచ్చింది. ధర్మవరం మండలం, బొమ్మారెడ్డిపల్లిలో ఒక రైతు పంటలు పోయి సహకార సంఘ రుణాలు చెల్లించకపోతే ఇంట్లోకి వెళ్ళి, ఇంట్లో వున్న బీరువా మొత్తం వగైరా వస్తువులన్ని కూడా బయటకు పడేసి వసూలు చేయడంతో, ఆయన మందు తాగి చావు బతుకుల్లో వుండగా యీ మధ్య హాస్పిటల్‌లో చేర్పించారు. అదే విధంగా, ఖమ్మం జిల్లాలో కొన్ని, విశాఖలో కొన్ని ఉన్నాయి. స్పీకరు ద్వారా తమకు పంపిస్తున్నాము. యిది చాలా అన్యాయం. పంటలు లేవు, పంటలు లేని వారి దగ్గర యిళ్ళ మీద పడి యింత దుస్థితి పెట్టి రైతులను అత్యంత అవమానపరచి, నీచంగా జప్తులు చేసి బయట పడేసే వైఖరి ఏ రకంగా ప్రభుత్వానికి గౌరవం వస్తుందో నాకు అర్థం కావడం లేదు. దయచేసి అలాంటి బలవంతపు వసూళ్ళను ఆపుచేసే ఆ విషయాన్ని మీరు పరిశీలించండి? దీంట్లో వాస్తవమైన విషయాలను పరిశీలించి అవసరమైన చర్య తీసుకోవాలని మంత్రిగారు స్పందించి సమాధానం చెప్పితే మంచిదని నేను కోరుతున్నాను.

సహకార శాఖామంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):- అధ్యక్షా, వెంకటేశ్వరరావు కొన్ని ఇన్‌సిడెంట్సు గురించి చెప్పారు. ఆఫీసర్లు జప్తులు చేసి బలవంతపు వసూలు చేస్తున్నారని, అందువల్ల కొన్ని మరణాలు కూడా ఏర్పడుతున్నాయని చెప్పారు. అవి ఏమైనా మంటే,

నేను రిపోర్టు తెప్పించుకుని దాని మీద తగిన ఏక్షన్ తీసుకుంటాను. ఎక్కడా బలవంతపు జప్తులు వేయడం లేదు. ఇన్సిడెంట్స్ చెప్పారు కాబట్టి రిపోర్టు తెప్పించుకుని దాని మీద వి విల్ టేక్ ఏక్షన్.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయం. ఇన్ ఛార్జి మినిష్టరుగారు కూడా లేరు. దయచేసి ఎవరు అయినా ఒకరిని నోటు చేసుకోవలసిందిగా కోరుతున్నాను. మీరు కూడా ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంటు. ఉస్మానియా యూనివర్సిటీకి వేల ఎకరాలు గతంలో నిజాం ప్రభుత్వం గాని ఇతరులు గాని యిస్తే యివాళ అవి అన్యాక్రాంతం అవుతున్నాయి. అధికారులు గాని, వైస్ ఛాన్సలర్‌గాని ఎవరు కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. మీ దృష్టికి కొన్ని విషయాలు స్పెసిఫిక్‌గా తీసుకు వస్తున్నాను. అనేక సంవత్సరాల నుంచి వందలాది ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందని విద్యార్థులు, అధ్యాపక సంఘాలు ఆందోళన చేసినప్పటికీ యీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోనందువల్ల, వైస్ ఛాన్సలర్ పేర్ల మీద, మంత్రుల పేర్ల మీద అక్కడ కాలనీలు యూనివర్సిటీ పరిధిలో వస్తున్నాయి. యిలా ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన భూమి వందలాది ఎకరాలు ఇల్లీగల్‌గా లాండు గ్రాబ్ చేస్తుంటే – ఎవరు కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. దానికి, యిప్పటికీ కాంపౌండు వాల్ కట్టించాలనే ఆలోచన లేదు. యీ మధ్య బేగంపేట లాండు, ఉస్మానియా యూనివర్సిటీ అధీనంలో వున్నది దాన్ని కూడా తక్కువ ధరకు వేలం వేసి అన్యాక్రాంతం చేయాలని ప్రభుత్వంలో వున్న ఉన్నత స్థానంలో వున్నవారు ప్రకటించడం జరిగింది. విద్యార్థుల యొక్క ఆందోళన వల్ల యీ మధ్య అది ఆగిపోయింది. కోర్టులో వున్న లాండు, దాన్ని కూడా అన్యాక్రాంతం చేయాలని యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వంలో ఉన్నవారు ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా, యీ టిప్పుకాన్ మసీద్ దగ్గర వున్న లాండును ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ వారు కొంత ఎంక్రోచ్‌చేయడం జరిగింది. పబ్లిక్ స్కూలు, రామంతపురం లాండును గ్రాబ్ చేయడం జరిగింది. అదేవిధంగా మాణికేశ్వరి నగరిలోని లాండును యూనివర్సిటీ పరిసర ప్రాంతాలలోనిది. మనమందరం కూడా ప్రధానమైన రాష్ట్ర రాజధాని నగరంలో పేరున్న యూనివర్సిటీ అందరూ, అధికారులు వుంటారు, రెవిన్యూ డిపార్టుమెంటు వున్నది, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వుంటుంది, వీరందరూ సమక్షంలో యీ రకంగా భూమి అన్యాక్రాంతం అవుతుంటే అధికారులు ఏమి చేస్తున్నట్లు? ఇమ్మీడియేట్‌గా దీని మీద చర్య తీసుకోవాలి. జస్టిస్ కే. చిన్నపరెడ్డిగారితో కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటివరకు ఆ కమీషన్ ఏ రకమైన నివేదిక యిచ్చింది, ఆ నివేదికలో అసలు ఏమి వుంది; ఏ రకమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ఆదేశాలు యివ్వడం జరిగింది. అవన్నీ కూడా సభ దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. యిప్పటికీ అయినా నిర్ణయం చేసి ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి. జస్టిస్ చిన్నపరెడ్డి కమీషన్ నివేదిక ఆధారంగా, వారు ఏ చర్యలు సూచించారో అవి అన్నీ కూడా వెంటనే అమలుపరచాలని యీ ప్రభుత్వానికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. లేకపోతే వందలాది ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతుంది. ప్రెస్టీజియస్ ఆస్థులు, బిల్డింగ్స్, కింగ్ కోఠిలో ఉన్నవి గాని,

బేగంపేటలో వున్న వాటిన్నికి కూడా అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం వున్నదని కూడా యీ ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

డాక్టర్ వి. వి. రంగారావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు డాక్టర్ రాజేశ్వరరావు 10-2 చెప్పిన సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించింది. వారి దగ్గర వున్న వివరాలను పంపించ ఉమనండి, తగు చర్యలు తప్పకుండా తీసుకుంటాను.

شری سید سجاد :- ریونیو اور ہوم منسٹر س کے تعلق سے یہ مسئلہ ہے کہ شہر حیدرآباد میں محمدی لائین میں ملٹری والے جو تقریباً اور کئی مکانات کو جلا کر خاکستر کر دیئے تھے غریب لوگ بے بس ہو گئے تھے۔ وہ اپنی زندگی فٹ پاتھ پر گذار رہے ہیں۔ تین چار دن پہلے ملٹری والے دیوار اٹھا لیئے ہیں جن لوگوں کے گھر جلا دیئے گئے تھے انکے ٹوٹے پھوٹے سامان بھی لینے نہیں دیا جا رہا ہے۔ وہ غریب لوگوں کو انکے مکانات میں بھی داخل نہیں ہونے دیا جا رہا ہے۔ چیف منسٹر صاحب نے وعدہ کئے تھے اور کلکٹر کو حکم دیئے تھے کہ ان لوگوں کو مکانات الاٹ کریں۔ اور اسی وقت چیف منسٹر صاحب نے کہا تھا کہ ملٹری والوں کو شہر سے دور رہنا چاہیئے۔ کیونکہ شہر میں لا اینڈ آرڈر کا مسئلہ پیدا ہو رہا ہے۔ پولیس کو ملٹری والے کافی پریشان کئے ہیں کافی ظلم کئے ہیں۔ چیف منسٹر صاحب نے فی کس ۲ ہزار روپیہ دینے کا وعدہ کیا تھا لیکن ابھی تک ان غریب لوگوں کو نہیں ملا ہے۔ یہ لوگ سڑکوں پر پڑے ہوئے ہیں۔ کئی غریب لڑکیوں کی شادی کے جہیز بھی ملٹری والے جلا دیئے تھے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ماہ رمضان کا مہینہ چل رہا ہے عید بھی قریب ہے وہاں پر جو چند مکانات خالی پڑے ہوئے ہیں ان غریب لوگوں کو الاٹ کر دیں۔

مسٹر اسپیکر :- آپ بیٹھ جایئے۔

شری ایم رام ریڈی :- میں نوٹ کر لیا ہوں اسکا انتظام ہو جائیگا۔

شری سید سجاد :- تحقیقات بھی مکمل ہو گئی ہیں اسکی رپورٹ ایوان میں پیش کریں تو مناسب ہوگا کیونکہ غریب لوگ سڑکوں پر پڑے ہوئے ہیں۔ قیامت کے نام پر ....

شری ایم رام ریڈی :- ابھی ابھی حال ہی میں انکوائری ہوئی ہے برابر کارروائی کرینگے۔

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, సజ్జాద్‌గారు గతంలో కూడా ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. ఎక్స్‌గ్రేషియా కూడా డిక్లేర్ చేయడం జరిగింది. ఇళ్ళ గురించి అడిగారు నేను నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, ఇది ఆరోగ్య శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం. గత రెండు, మూడు సంవత్సరాలుగా శాసనసభలో ఈ విషయం ప్రస్తావిస్తూ వస్తున్నాను. హైదరాబాదులో వున్న చిన్న పిల్లల హాస్పటల్ 'నిలోఫర్'లో ఒక న్యూరోలాజికల్ యూనిట్‌ను ప్రారంభించవలసిందిగా కోరుతూ వస్తున్నాను. పిల్లలకు వచ్చే మెదడు నరాలకు, తత్సంబంధమైన జబ్బుల విషయంలో రాష్ట్రంలో ఎక్కడా ప్రత్యేక వైద్య సదుపాయం లేదు. ఇక్కడ పెడితే రాష్ట్రం మొత్తానికి ఉపయోగంగా వుంటుంది. నిలోఫర్

హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రభుత్వానికి అనేకసార్లు వ్రాశారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారు కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇది రూ. 10 లక్షలతో అయిపోతుంది. ఖర్చు కాని నిధుల నుండి ఖర్చు చేస్తామని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారు వ్రాశారు. కారణం ఏమిటో కాని మొత్తం మీద యిది అమల్లోకి రావడం లేదు. మంత్రిగారు యిదివరకు స్వయంగా హామీ యిచ్చారు. తప్పకుండా పరిశీలిస్తామన్నారు. అవసరం వున్న మాట నిజమే. మా దృష్టికి వచ్చింది అంటూ చాలా స్పష్టమైన హామీ యిచ్చారు. దురదృష్టం ఏమిటంటే ఈ రోజు వరకు అమలు కాలేదు. ఎప్పుడు, ఎవరికి గుర్తు చేసినా అమలుజరపడం లేదు. ఇది వ్యక్తిగతంగా ఒకరిద్దరు వ్యక్తులకు సంబంధించింది కాదు, రాష్ట్రం మొత్తం మీద చిన్న పిల్లలకు ఉపయోగపడేది. దీన్ని అమలు జరిగేలా చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, సింపుల్‌గా నోట్ చేసుకున్నాను అనే మాట కాకుండా, 8వ తారీఖున మీటింగ్ జరగవలసి వున్నది టైమ్ లేక పోస్ట్‌పోన్ అయింది. త్వరలో ఆఫీసర్స్‌తో కూర్చొని చర్చించి వుయ్ విల్ టేక్ యాక్షన్.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య, ముఖ్య మంత్రిగారికి సంబంధించినది. తెలంగాణా ప్రాంతంలో అదిలాబాద్ కరీంనగర్, నిజామాబాదు జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుండి 'ఆరె' కులం వారికి బిసి (డి) సర్టిఫికేట్ యివ్వడం జరుగుతోంది. ఈ యొక్క 'ఆరె – కటిక' వీరి క్లారిఫికేషన్స్ విషయంలో యంఆర్‌వోలు కలెక్టర్లకు వ్రాయడం, యిన్ని సంవత్సరాలుగా బిసి (డి) క్రింద యిస్తున్న క్యాస్ట్ సర్టిఫికేట్‌ను నిలిపి వేయడం జరిగింది. దానివలన విద్యా విషయకంగా యితర విధాలుగా నష్టం జరుగుతోంది. 40 సంవత్సరాలుగా యిస్తూ వున్న బిసి సర్టిఫికేట్‌ను క్లారిఫికేషన్ కావాలనే కారణంతో యంఆర్‌వోలు క్లారిఫికేషన్ కావాలని వ్రాయడం, ప్రభుత్వం డిస్పోజ్ చేయకపోవడం వల్ల 'ఆరె' కులం వారికి బిసి సర్టిఫికేట్ యివ్వలేకపోతున్నాము. ఇది మూడు, నాలుగు జిల్లాలకు సంబంధించినది. వారు ధర్నాలు కూడా చేస్తున్నారు. ఇక్కడ జనార్ధనరెడ్డిగారి దగ్గరకు వచ్చి వినతిపత్రం యివ్వడం కూడా జరిగింది. చెన్నారెడ్డిగారికి కూడా యిచ్చారు. కానీ యింతవరకు చర్య తీసుకోలేదు. కరీంనగర్, నిజామాబాదు, అదిలాబాదు వెనుకబడిన జిల్లాలు. వారు మీ ప్రాంతంలో కూడా వున్నారు. వరంగల్ ప్రాంతంలో కూడా వున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో యిచ్చిన విధంగానే బిసి(డి) సర్టిఫికేట్ 'ఆరె' కులం వారికి యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. నేను వారితో డిస్కస్ చేస్తాను.

శ్రీ యన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:- కృష్ణయ్యగారూ, రోజు మిగతా వారికి యిబ్బంది పెడుతున్నారు రూల్ మంది కొరకు, మన కొరకు కాదు.

శ్రీ యస్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- రూల్ అందరి కొరకు. నాకు అవకాశం వచ్చేదే రెండు రోజులకు ఒకసారి. అధ్యక్షా, ఇది విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం. సిరిసిల్లా ఏరియాలో 9 మండలాలలో, సిరిసిల్లా, బోయినపల్లి, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డి పేట, కోనరావు పేట, వేములవాడ, చెందుర్తి, గంభీరావు పేట, ముస్తాబాద్, ఈ నవ మండలాలలో గత నెల రోజులుగా నీరు లేక రబీ పంట పూర్తిగా నాశనం అవుతున్నది. రైతులు ప్రతి రోజు సిరిసిల్లాలో సెస్, అక్కడకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు వేలాది మంది. ప్రభుత్వం రోజూ 13 గంటలు కరెంట్ యిస్తున్నామంటున్నారు కానీ 6 గంటలు కూడా యివ్వడం లేదు. రబీ పంట ఈ 9 మండలాలలో నాశనం అవుతోంది. అందువల్ల సెస్ విషయంలో ఈ మండలాల్లో వెంటనే ఆదేశాలు యివ్వాలి. ప్రభుత్వం వాగ్దానం చేసిన ప్రకారం 13 గంటలు రోజుకు విద్యుచ్ఛక్తి యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికే కోట్లాది రూపాయలు విలువగల పంటలు పాడయ్యాయి. సిరిసిల్లా సెస్‌కు ఆదేశాలు యివ్వవలసిందిగా, 13 గంటలు రోజుకు విద్యుచ్ఛక్తి యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యస్. చంద్రశేఖర్:- నోట్ చేసుకున్నాము.

శ్రీ యస్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, మంత్రిగారు ఏమి చెప్పారో, వినబడలేదు.

మిస్టర్ స్పీకర్:- వారు చెప్పారు, మీరు వినలేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, ఒక విచిత్ర సంఘటన తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. డెమోక్రసీలో ప్రభుత్వానికి ఏమైనా తెలియజేయాలనుకున్నప్పుడు తాత్కాలికంగా ధర్నాలు చేయడం మామూలే. కానీ 17.2.94 నాడు చిన్న చింతకుంట, మండల్ హెడ్‌క్వార్టర్స్, మహబూబ్‌నగర్ జిల్లాలో కొంతమంది కార్యకర్తలు యండివో ఆఫీసు ముందు ధర్నా చేశారు. ధర్నా చేయడం వరకు బాగానే వుంది. గంటసేపు ధర్నా చేసినా ఎవరూ ఏమీ అనలేదు. వారు ఏమనుకున్నారో ఏమో కానీ తరువాత ఆ ఆఫీసులోని వారిని బయటకు నెట్టి ఆ ఆఫీసుకు తాళం వేసి, తరువాత యంఆర్వో ఆఫీసుకు వెళ్ళారు. అక్కడ కూడా స్టాఫ్‌ను బయటకు పంపి తాళం వేశారు. అధ్యక్షా, ప్రభుత్వం యిటువంటి వాటికి అనుమతిస్తే అసెంబ్లీకి కూడా తాళం వేసే ప్రమాదం వుందని భయం కలుగుతోంది. సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలి, లేదా ఎదుర్కోవాలి. ప్రభుత్వం ఏమీ ఆలోచించకుండా వుంటే ఇది చాలా ప్రమాదానికి దారి తీస్తుంది. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఇటువంటి కార్యక్రమాలకు అనుమతించవచ్చా అనేది తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇదే విధంగా కొనసాగితే, ప్రభుత్వం కొనసాగడం యిబ్బందికరంగా వుంటుంది కాబట్టి దీనికి పరిష్కారం కనుక్కోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం ఏమైనా కనుగొనే ప్రయత్నం చేస్తుందా?

శ్రీ యం. రఘుమారెడ్డి:– బ్రహ్మాండమైన విచిత్రం చెబుతారనుకున్నాను. ఆఫీసుకు తాళం వేయడం అంత విచిత్రమా?

మిస్టర్ స్పీకర్:– మీకు విచిత్రంగా కనబడాలని వారు చెప్పారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ...

డాక్టర్ జి. చిన్నారెడ్డి:– అధ్యక్షా, నర్సిరెడ్డిగారు చెప్పిన విధంగా మహబూబ్ నగర్ జిల్లాలోని చాలా మండల్ హెడ్ క్వార్టర్స్‌లో జరుగుతోంది. ఈ విషయంలో 304 నిబంధన క్రింద నోటీసు యిచ్చాము. టైమ్ యిచ్చి కూలంకషంగా చర్చ జరపాలి.

శ్రీ యం. రఘుమారెడ్డి:– జనాలు తాళం వేశారు. ఆఫీస్ స్టాఫ్ ఇళ్లకు పోయారు ప్రభుత్వం నిద్రపోతోంది.

మిస్టర్ స్పీకర్:– 304 తీసుకుందాము.

డాక్టర్ జి. చిన్నారెడ్డి:– మేము 304 నోటీస్ యిచ్చాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, సమాధానం కావాలి.

10-30 ఉ. శ్రీ యం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, పిటిషన్ వున్నది.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– అధ్యక్షా, ప్రివిలేజ్ మోషన్‌కు సంబంధించి యిచ్చాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, నాకు సమాధానం కావాలి.

మిస్టర్ స్పీకర్:– 304 అడ్మిట్ అయింది. సమాధానం వద్దు అన్నారు చిన్నారెడ్డి.

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. నర్సిరెడ్డిగారు రెయిజ్ చేసిన అంశం నోట్ చేసుకున్నాము. యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– నర్సిరెడ్డిగారు అనే సరికి, యిద్దరు, ముగ్గురు నోట్ చేసుకున్నారు.

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, ప్రివిలేజ్ మోషన్ యిచ్చాను.

మిస్టర్ స్పీకర్:– ప్రివిలేజ్ అంశం యిప్పుడెందుకు లేవనెత్తుతున్నారు? నోటీసు యిచ్చారా?

శ్రీ డి. శివరామరాజు:– నోటీసు యిచ్చాను సర్.

శ్రీమతి డి. అరుణ (చంద్రగిరి):- అధ్యక్షా, నేను కూడా ప్రివిలేజ్ నోటీసు యిచ్చాను అధ్యక్షా. 9వ తేదీనాడు యిచ్చాను.

మిస్టర్ స్పీకర్:- ప్రివిలేజ్ కంటే ముందు డిమాండ్స్ మీద మాట్లాడి త్వరగా పూర్తి చేయండి.

వివరణ నిమిత్తం కోరిన అంశం : -
అధికార కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యునికి ఆహ్వానం

శ్రీమతి డి. అరుణ:- అధ్యక్షా, ఎలక్షన్స్ అయిన వెంటనే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 1990 సంవత్సరంలో చంద్రబాబునాయుడు, కొందరు యితర ఎం.ఎల్.ఏలు కలిసి . . .

మిస్టర్ స్పీకర్:- నేను 304 తప్ప ఏదీ యిప్పుడు ఎలౌ చేయను.

శ్రీమతి డి. అరుణ:- జీరో అవర్ అధ్యక్షా.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, . .

మిస్టర్ స్పీకర్:- మీ యిష్టం. ఆమె ఫస్టు మాట్లాడతామన్నారు.

శ్రీమతి డి. అరుణ:- అధ్యక్షా, 1990 సంవత్సరంలో చంద్రబాబునాయుడుగారు కొంతమంది ఎం.ఎల్.ఏలతో కలిసి నా కాన్స్టిట్యుయెన్సీలోని చంద్రగిరి మండలంలోని కోటాల్ అనే గ్రామానికి వెళ్లి ఒక వాటర్ వర్క్స్ ఓపెన్ చేశారు అధ్యక్షా, జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను తీసుకువెళ్లి.

మిస్టర్ స్పీకర్:- ఈజ్ యిట్ ఎ ప్రివిలేజ్ నోటీస్?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీమతి డి. అరుణ:- 9వ తేదీనాడు నోటీస్ యిచ్చాము అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- సంబంధించిన వ్యక్తికి కూడా నోటీసు యిచ్చారా?

శ్రీమతి డి. అరుణ:- స్పీకర్‌గారికి నోటీసు యిచ్చాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మాకు ఒక రూలు, వారికి ఒక రూలా? ఆమె ప్రివిలేజ్ నోటీస్ గురించి మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు. కానీ యిచ్చే రూలింగ్స్‌లో రోజుకు ఒక రకంగా రూలింగ్స్ రావడం బాధాకరం. మేముపేరు ఎత్తితే చాలు రికార్డులోకి

పోదు. మీరు వ్యక్తులకు నోటీసు యివ్వాలి అని రోశయ్యగారు లేస్తారు. ఇప్పుడు యిదంతా ఏమిటి అధ్యక్షా, మీరు అనుమతిస్తే నాకు అభ్యంతరం లేదు. మీ యిష్టం.

ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):- అధ్యక్షా, వారు ప్రివిలేజ్ మీద రెయిజ్ చేసి మరొక మెంబర్ మీద చెప్పినప్పుడు ఏ స్టాండ్ తీసుకున్నానో, యిప్పుడు కూడా కాన్‌స్టెంట్‌గా అదే స్టాండ్ తప్ప, నా స్టాండ్‌కు గవర్నమెంట్ స్టాండ్‌కు డీవియేషన్ లేదు. మన వారిని దయచేసి గుర్తు తెచ్చుకోవలసిందిగా కోరుతున్నాము. ప్రతి ప్రివిలేజ్‌మోషన్‌లో మెన్షన్ పేరుతో అరగంట, ముప్పావుగంట, రెండు గంటలు కూడా మాట్లాడారు.

శ్రీ కె. విద్యాధరరావు:- వారు గంట మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, గంటల తరబడి మాట్లాడి సభాసమయం తీసుకోకూడదని నేను భావిస్తున్నాను. సభలో, ఒక సభ్యుడు ప్రివిలేజ్ మోషన్ యిచ్చినప్పుడు మెన్షన్ చేయడానికి అవకాశం వుంటుంది. మెన్షన్ చేసిన తరువాత తమరు తగు చర్యలు తీసుకోవాలి. అందువల్ల ఆమె ప్రివిలేజ్ మోషన్ యిచ్చినప్పుడు షి కేన్ మెన్షన్. మెన్షన్ పేరుతో ఎక్కువ సమయం తీసుకోవడం అటు, ఇటు ఎవరికీ న్యాయం కాదు. మనం సభా సమయం కాపాడుకోవాలి. షి కెన్ మెన్షన్, దట్సాల్.

శ్రీమతి జి. అరుణ:- అధ్యక్షా, కనీసం తెలుగుదేశం హయాంలో చేసిన వాటర్ వర్క్స్ కూడా కాదు. యక్స్ ఎంపి రాజగోపాల్ నాయుడు చేసిన వాటర్ వర్క్స్‌ను చంద్రబాబునాయుడు, మరి కొందరు ఎంఎల్‌ఏలతో వెళ్లి ఓపెన్ చేశారు. తరువాత, మొన్న అక్టోబర్ 25వ తేదీనాడు నేను నా కాన్‌స్టిట్యుయెన్సీలోని ఐరాన్ మండలంలో ప్రతి ఊరు తిరుగుతున్నాను. అది విని, నా దగ్గరకు టిపిలో మనుషులను పంపించి ప్రోగ్రామ్ పంపాలని అడిగారు. కానీ చంద్రబాబునాయుడుగారు కొంతమంది ఎంఎల్‌ఏలను, జిల్లాలో వుండే తెలుగుదేశం నాయకులను తీసుకువెళ్లి, 25వ తేదీనాడు వేదగిరివారిపల్లిలో పంచాయితీరాజ్ బిల్డింగ్ ఓపెన్ చేశారు. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ గొంతు చించుకొని అరుస్తూ వుంటారు వారందరూ, ఇది ఏమి ప్రజాస్వామ్యం అని అడుగుతున్నాను. ఒక మహిళగా నేను నా కాన్‌స్టిట్యుయెన్సీలో కష్టపడి పని చేస్తూ వుంటే, వారు ఇలాంటివి చూస్తూ వున్నారు. అతను ముఖ్యమంత్రి లేక ప్రధాన మంత్రి అధ్యక్షా, రోజా నేను అటెండ్ కావలసిన ఫంక్షన్స్‌లో ఓపెన్ చేయడానికి? మీరు రూలింగ్ యిచ్చిన తరువాత యిది ఏమిటి అధ్యక్షా, మహిళలకు గౌరవం అంటూ రోజా మాట్లాడతారు. మహిళలకు ఏమి గౌరవం యిస్తున్నారు అధ్యక్షా? కుప్పం ఎంఎల్‌ఏకు మా కాన్‌స్టిట్యుయెన్సీలో ఏమి పని? అతను ఎవరు అధ్యక్షా? మా కాన్‌స్టిట్యుయెన్సీకి వచ్చి యినాగరేషన్స్, ఓపెనింగ్స్ చేయడానికి అతను ముఖ్యమంత్రా లేక ప్రధానమంత్రా? నియం, నియమం అయినా ఎంఎల్‌ఏకు తెలియకుండా రారు. కాళహస్తిలో కాల్వల ఓపెనింగ్

సందర్భంగా గోపాలకృష్ణారెడ్డి. ఎంఎల్ఏను పిలిచి మా ముఖ్యమంత్రి వెళ్ళి ఓపెనింగ్స్ పెట్టారు. ఆ ఎం.ఎల్.ఏ ఎవరతడు?

మిస్టర్ స్పీకర్:- కలెక్టర్‌కు రిఫర్ చేశాను. 10.4 ఉ.

శ్రీమతి జి. అరుణ:- అటువంటిది కుప్పం ఎం.ఎల్.ఎ. నా నియోజకవర్గంలో ఎట్లా చేస్తారు? అది అడగాలి. అది మీరు రూలింగ్ ఇచ్చిన తరువాత కూడా. మా నియోజక వర్గంలో సూపర్ సి.ఎం.లాగా ఆయన ప్రవర్తిస్తున్నారు. అదేమిటో కనుక్కోవాలి. మీరు రూలింగ్ ఇచ్చిన తరువాత కూడా ఎట్లా చేశారు? కనుక్కోండి.

Mr. Speaker:- I have already sent it to the Collector for remarks. Nobody should answer for it.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇప్పుడు మీ దృష్టికి గౌరవ సభ్యులు తీసుకువచ్చారు. అక్కడ గ్రామమంతా కలసి డబ్బు తీసుకుని ఒక బిల్డింగ్ కట్టారు. కట్టి మా చేత ఓపెన్ చేయించారు. ప్రజల డబ్బు తప్ప మరొకటి కాదు. అన్ని నియోజక వర్గాలలో కూడా ఈ ప్రభుత్వంలో ఉండే మంత్రులు, సభ్యులూ కూడా ఓపెన్ చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

ఉలికిపడే పని లేదు. భయపడే పని లేదు. జె.ఆర్.వై. ఫండ్స్ ఈ ప్రభుత్వం డబ్బు కాదు. ఢిల్లీ నుంచి నేరుగా గ్రామాలకు ఇస్తారు. ఆ డబ్బు ప్లస్ గ్రామస్థులు వేసుకున్న డబ్బు కలిపి కట్టారు. అంతే కానీ మరొకటి కాదు.

మిస్టర్ స్పీకర్:- కలెక్టర్ రిమార్క్స్ కోసం పంపాను. పంపిన తరువాత whether it is to be sent to the Privilege Committee .....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇంకా ఎన్ని నియోజకవర్గాలలో ఎవరు ఓపెన్ చేశారో వారి పైన చర్య తీసుకోవాలని అడుగుతున్నాను .....

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- ప్రజలం నోట్సు. ప్రజలందరూ వేసుకున్నదానికి నన్ను పిలిచారు, వెళ్ళి వచ్చాను అని ఆయన చెబుతున్నారు. జె.ఆర్.వై. గ్రాంట్స్ ఇచ్చారు. ఆ ఫండ్స్, గ్రామస్థులు కలిపి వేసుకున్నారని అన్నారు. జె.ఆర్.వై. ఫండ్స్ విషయంలో డైరెక్టుగా గ్రామ పంచాయితీకి ఇచ్చారనీ, దానికి గ్రామస్థులు కలిపి వేసుకున్నారు అన్నారు. జె.ఆర్.వై. ఫండ్స్ విషయంలో వారు చెప్పిన

నిర్వచనం అన్వయించాలి. జెఆర్ వై ఫండ్స్‌ను సర్పంచ్‌లు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు చేసుకునే వీలుందా? ఇది కూడా గవర్నమెంట్ మనీ. There are standing instructions from the Government that without involving local M.L.A. nothing should be done so far as programmes are concerned. ఒక సర్క్యులర్ ఇచ్చాము. ఎక్కడయినా వయొలేట్ అయితే చర్య తీసుకోడానికి ఆల్‌రెడీ ఇచ్చాము. కాబట్టి జెఆర్‌వై ఫండ్స్ విషయంలో వర్తించదు అని తమరు రూలింగ్ ఇవ్వాలి గ్రామ సర్పంచ్‌లు చేసుకోవచ్చని తమరు రూలింగ్ ఇస్తే అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్:- జెఆర్‌వై ఫండ్స్ గవర్నమెంట్ ఫండ్స్ అంటే నేను కాదని ఎట్లా అంటాను? రూలింగ్ అవసరం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఆయన చెప్పింది కరెక్టా?

Mr. Speaker:- No need to give a Ruling on that because they are Government funds.

Sri K. Vidyadhara Rao:- J.R.Y. Funds have been clearly designated when the Scheme itself was sanctioned. The Funds will be at the disposal of the local Panchayats. The Gram Sarpanch and the Members they decide upon what works have to be executed with the local funds. Sir, the funds which are executed by the local Panchayats without the support, without the direction or without the permission of the Government, it becomes the local issue. స్థానిక సర్పంచ్‌లకు అధికారాలిచ్చి, వారి ఇష్టాను సారంగా పనులు చేసుకోవచ్చని చెప్పి, అతడికి ప్రారంభోత్సవం జరిపించే హక్కు లేదని చెప్పడం ఎంతవరకూ సమంజసం? ప్రభుత్వం, మీరు క్లారిఫికేషన్ ఇవ్వాలి. Are we to encroach upon the rights of the local Sarpanchs?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- జెఆర్‌వై ఫండ్స్ 80 శాతం సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తుంది, 20 శాతం స్టేట్ గవర్నమెంట్ ఇస్తుంది. మొత్తం గవర్నమెంట్ ఫండ్స్. ఇదేం నిర్వచనం నాకు అర్థం కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను మాట్లాడుతుంటే ఆయనకు మైక్ ఎట్లా వస్తుంది? This is all the confusion. We would like to have a Ruling from you and the Government also. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జెఆర్‌వై

క్రింద స్క్రీయిట్‌గా పంచాయితీలకు వారి ఇష్టానుసారంగా గ్రామాభివృద్ధి కోసం ఉపయోగించుకోవచ్చని అన్నారు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- No, No, Not to indulge and interfere like that

Sri K. Vidyadhara Rao:- Let the Speaker give a Ruling and Government give a direction.

(గౌరవ సభ్యురాలు శ్రీమతి జి. అరుణ, శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ లేచి మాట్లాడేందుకు ప్రయత్నించసాగారు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- ఒక లేడీ మెంబర్ మాట్లాడేటప్పుడు ....

(ఇంటరప్షన్స్)

శ్రీమతి జి. అరుణ:- అధ్యక్షా, ....

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడి కూర్చున్న తరువాత మైక్ ఇంకెవరికైనా ఇస్తాను. తెలియకుండా మాట్లాడితే ఎట్లా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, ....

Mr. Speaker:- You must control Chief Whip to the others. Don't send any balls to other courts.

(ఇంటరప్షన్స్)

జెఆర్‌వై ఫండ్స్ గవర్నమెంట్‌ది అన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చేది గవర్నమెంట్‌ది అవుతుంది. ఇన్‌వాల్వ్‌మెంట్ ఏమిటన్నది తరువాత.

(ఇంటరప్షన్స్)

అర్థం చేసుకోండి. వారిని పూర్తి చెయ్యనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను పూర్తి చేసిన తరువాత ప్రభుత్వం క్లారిఫికేషన్ ఇస్తే అభ్యంతరం లేదు. Once for all we want clarification from the Government. If they want to encroach on to the rights of the Local Bodies, we have no objection.

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- వారు చెప్పేది వినండి. వారిని మాట్లాడనివ్వండి. వినదలచు కోలేదంటె సరే.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:- అధ్యక్షా, ....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడేది వింటూ కూర్చోవాలా? సమరసింహారెడ్డిగారు మాట్లాడారు. వారేం అడుగుతారో అడగనివ్వండి. చెప్పనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. రాంబాబు:- అధ్యక్షా, .... ఒక క్లారిఫికేషన్.

మిస్టర్ స్పీకర్:- దీనిలో క్లారిఫికేషన్‌కు లేదు. లా మేకర్స్‌ని లా బ్రేకర్స్‌గా చేసే రూల్ ఫాలో చెయ్యకండి. దయచేసి కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

లా మేకర్స్ కావాలంటే వినరు.

శ్రీ కె. విద్యాధరరావు:- నాకు అవకాశం ఇచ్చి, ....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఏం పద్ధతండీ? రూల్ మేకర్స్ - కావాలంటే వినడం లేదు. విద్యాధరరావుగారు ఒక్క మాట నేను చెప్పేది విని చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:- నాకు అవకాశం ఇచ్చారు. చెప్పేది వినరా?

మిస్టర్ స్పీకర్:- ఒక్క సెకెండ్ వినండి. చంద్రబాబునాయుడు పేరు తీస్తే వారికి ఇచ్చారు. సమాధానం చెప్పారు. సమరసింహారెడ్డిగారు చెప్పారు. మీకు టైం

ఇస్తున్నాను. మేము మాట్లాడవద్దా అంటే ఎట్లా? నేను అననేలేదు. అనకుండానే ఎందు కంటారు?

Sri K. Vidyadhara Rao:- Sir, Hon'ble Minister for Panchayat Raj has got up and raised on objection. I would like to have a clarification from you and as well as from the Government. JRY Funds have been directly despatched to the concerned local Panchayats. In consultation with the villagers and the Panchayat Members, they have taken certain contributions from the villagers and they have created certain assets For inaguration of those assets, is the Panchayat President empowered to take his own decision or is he bound by the Government. స్థానిక సర్పంచ్ గ్రామస్థులతో కంట్రిబ్యూషన్స్ తీసుకుని జెఆర్‌వై ఫండ్స్‌తో కలిపి కన్‌స్ట్రక్ట్ చేసుకున్న అస్సెట్స్. పంచాయితీబోర్డు ఇంటెన్స్‌తో, ఆహ్వానం మేరకు కొందరు వెళ్లి ఇనాగ్యురేట్ చెయ్యరాదా? అసలు పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్‌కు అధికారం ఉందా, లేదా? రూలింగ్ ఇవ్వండి. వన్స్ ఫర్ ఆల్ క్లారిఫికేషన్ ఇవ్వండి. లేదా గవర్నమెంట్‌ని ఇవ్వమనండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మిస్టర్ స్పీకర్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు. ప్రతిదీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటూ ఆ పదాన్ని సర్యైన యుటిలైజేషన్ చెయ్యడం లేనందువల్ల విలువ తగ్గుతుంది. when he is speaking there is no Point of Order.

శ్రీ కె. రోశయ్య:- మామూలుగా ప్రివిలేజ్ మోషన్ అనేది రావడం, తమరు జాగ్రత్తగా పరిశీలించి రూలింగ్ ఇవ్వడం ఇదివరకున్న సాంప్రదాయం. ఇప్పుడు అలాగే ఇవ్వాలి. ఈ మధ్య మాస్తుంటే ప్రివిలేజ్ మోషన్స్ ఎక్కువగా వస్తున్నాయి. జీరో అవర్‌కు తోడుగా ప్రివిలేజ్ మోషన్ అవర్ అని కేటాయించాలేమో అన్నది నాకు అర్థం కావడం లేదు. ధర్మ సూత్రాలు, ప్రభుత్వ సూత్రాలు, చట్టాలు అందరికీ ఒకటిగానే ఉంటాయి. దానిని అన్వయింపచేసే దాన్ని తమరు కానీ ఎవరయినా కానీ జాగ్రత్తగా చెయ్యాలి. నిన్నా మొన్న ప్రివిలేజ్ మోషన్స్ వచ్చాయి. వాటి జోలికి పోవడం లేదు. ఇంకెన్ని వస్తాయో తెలియదు. ఇప్పుడు సభ ముందున్నది ఒక మహిళా సభ్యురాలు తన నియోజకవర్గంలో జరిగిన కార్య- 10-50 క్రమం తన ప్రమేయం లేకుండా మరెవరో చేశారని. అది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అని ఉ అన్నారు. దీనిలో ఉన్న పాయింట్ ఒక్కటే. ప్రభుత్వ నిధి ఎంత పర్సంటేజీ అని కాదు, ఒక్క రూపాయి ఉన్నా కూడా దానిని ఆర్గనైజ్ చేసే వారు ఎవరి చేతనయినా చేయించుకోవచ్చా లేదా తమరు ఆలోచించి రూలింగ్ ఇవ్వాలి. మీరు ఇచ్చే రూలింగ్‌కు కట్టుబడి ఉంటాము.

ఏ రూలింగ్ ఇచ్చినా ఫంక్షన్ ఏదయినా అర్గనైజ్ చేసేందుకు ఒక పద్ధతి ఉంటుంది. లోకల్ ఎం.ఎల్.ఎ. ఇన్‌వాల్వ్‌మెంట్ ఉండాలా, లేదా, ఏ కార్యక్రమానికి ఉండాలి. దేనికి ఉండరాదు అనేది చాలా జాగ్రత్తగా చూసి రూలింగ్ ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఒక ధర్మ సత్రం కట్టుకుంటే వారిదే ఉంటుంది, గవర్నమెంట్ ఫండ్ ఉండదు – దానికి చంద్రబాబు నాయుడుగారు ఇనాగ్యురేట్ చేస్తే ఎందుకు చేశావని ప్రివిలేజ్ మోషన్ తెచ్చే అవివేకపు ఆలోచన చేస్తామని అనుకోవడం లేదు. కానీ ఒక శాసనసభ్యురాలి నియోజకవర్గంలో – ప్రభుత్వం ఆర్థిక తోడు కూడా ఉంది, ఆ వివరాలకు పోను కావాలంటే చాలా ఉదంతా లున్నాయి. చిన్నచింతకుంట మండలంలో బందరుపల్లి గ్రామంలో రెండు, మూడు రకాల నిధులతో జడ్.పి. హైస్కూల్ బిల్డింగ్ కట్టారు. ఈ మధ్య ప్రారంభోత్సవం చేశారు. లోకల్ ఎంఎల్ఎకి సంబంధం లేదు. గుంటూరు జిల్లాలో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మరొక నాయకుడు వెళ్లి ప్రారంభోత్సవం చేశారు. ప్రభుత్వ కార్యక్రమం కాదు. అన్నిటికి వర్తిస్తుందని అనడం లేదు. ఏ ప్రివిలేజ్ మోషన్ అయినా జాగ్రత్తగా చెప్పండి. కలెక్టరుకు పంపామన్నారు. నా వరకూ అనుకుంటున్నాను. కలెక్టరు నుంచి వచ్చిన తరువాత, తమరు జాగ్రత్తగా పరిశీలించి ఒక తీర్పు ఇవ్వడం మంచిది. అట్లాగే మిగతావి కూడా. కానీ ఒక్క మాట మనవిచేస్తున్నాను. ఒక ప్రివిలేజ్ మోషన్ ఎవరయినా ఇస్తే ప్రతి రోజు దానిపైనే అడగడం, ఏమయిందని అనడం, నిన్న ఏమయిందనీ, మొన్న ఏమయిందనీ అంటే కాదు. ఏదయినా సరే నా శాసనసభా నియోజకవర్గంలో హక్కులుండాలని కోరు కుంటున్నప్పుడు, మరొక సభ్యునికి కూడా ఏ మాత్రం తక్కువ కాని హక్కులుంటాయి. నా స్వేచ్ఛ మరొకరి స్వేచ్ఛకు అడ్డు రాకూడదు అనే సూత్రం కూడా దృష్టిలో పెట్టుకోవాలి. జాగ్రత్తగా ఆలోచించి తమరు రూలింగ్ ఇవ్వాలి. గవర్నమెంట్ ఏజెన్సీల ద్వారా జరిగే కార్య క్రమాలకు లోకల్ ఎం.ఎల్.ఏ. పార్టిసిపేషన్ ఉంటుందా, లేదా, ఏ మేరకు ఉంటుంది. ఏ మేరకు అక్కర లేదు అనేది ఒకసారి జాగ్రత్తగా ఆలోచించి జడ్జిమెంట్ ఇస్తే దానిని ప్రభుత్వం ఫాలో అవుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. పెంచలయ్య:– అధ్యక్షా, నేనిచ్చిన ప్రివిలేజ్ మోషన్ ఏమయింది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– శ్రీమతి అరుణ ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. దాని మీద రోశయ్యగారు, సమరసింహారెడ్డిగారు చాలా సమర్థవంతంగా వారి బాధను వ్యక్తం చేస్తూ దాని మీద నిర్ణయం రావాలని చాలా ఉద్వేగంగా చెప్పారు.

శ్రీ కె. రోశయ్య:– బాధ లేదు. ఆగ్రహం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మొత్తానికి డిఫెండ్ చేశారు. సమరసింహారెడ్డిగారు మాత్రం జెఆర్‌వై ఫండ్స్ విషయంలో సర్పంచ్‌కు అధికారం ఉందా లేదా, దాని గురించి

వివరించి క్లారిఫికేషన్ కోరుతూ, ఏది ఏమయినా కానీ వారు కానీ రోశయ్యగారు కానీ అరుణగారికి బాసటగా నిలిచారు. ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఐ యాం సారీ. యావత్ సభ వింటున్న సమయంలోనే ఒక్క నిమిషం కాలంలోనే నేను మాట్లాడిన దాన్ని ఇంటర్‌ప్రిటేషన్ తెలివి గల ఆయన ఎట్లా చెబుతున్నాడో చూడండి. నేను డిఫెండ్ చేశానా? కేటగారికల్‌గా గైడ్‌లైన్స్ కావాలని అడిగాను కానీ డిఫెండ్ ఏమీ లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అరుణగారు చెప్పినట్లు ఆ సర్పంచ్ స్థానిక ఎం.ఎల్.ఎ.ను పిలిచే అవసరం ఉంది. రోడ్‌గార్డ్‌కు సంబంధించిన డబ్బులో ప్రజల డబ్బు ఉంది వారు చంద్రబాబునాయుడుగారిని పిలిచారు. ఆ గ్రామానికి వెళ్ళిన తరువాత అరుణగారు రాలేదని తెలిసి బహుశా వారు బాధపడి ఉండవచ్చు. అది వేరే విషయం. అరుణగారికి సంబంధించిన అంశాన్ని సర్పంచ్‌ను, అక్కడ హాజరైన అధికారులను వెరిఫై చేయ్యండి. కలెక్టరుకు పంపామన్నారు. వెరిఫై చెయ్యండి. సర్పంచ్ మీద ప్రివిలేజ్ ఉంటే తీసుకోండి. కానీ కౌంటర్ బ్యాలన్స్ కాకుండా చూడాలని చెబుతున్నాను. కృష్ణమూర్తిగారు వారి సభ్యుడు, ఆయన మాట్లాడితే ఒక్కరు కూడా, ఆయన తమ పార్టీ సభ్యుడు కాదన్నట్లు, మాట్లాడలేదు. సమరసింహారెడ్డిగారు, ఈ రోశయ్యగారూ ఆనాడు ఎక్కడకు పోయారు? అప్పుడు ఒక్కరు కూడా మాట్లాడకుండా కౌంటర్‌బ్యాలెన్స్‌గా చేసి, అరుణగారు ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌కు సపోర్టు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- దానికీ, దీనికీ సంబంధం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పార్షియల్‌గా ఉండకుండా, ఇంపార్షియల్‌గా ఉండమని అంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- జె.ఆర్.వై. ఫండ్స్ గురించి గవర్నమెంట్ ఫండ్స్ అని చెప్పారు.

శ్రీ కె. రోశయ్య:- కృష్ణమూర్తిగారు మాట్లాడిన ప్రివిలేజ్ మోషన్ సందర్భంలో కానీ మా గవర్నమెంట్ స్టాండ్ స్థిరంగా ఉంది. వేరియేషన్ లేదు. కాకపోతే ఒకటి. కృష్ణమూర్తిగారు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చినప్పుడు ఆ వైపు నుంచి ఎవరూ కూడా మరొక మాట చెప్పడానికి ప్రయత్నం చెయ్యకపోగా, హర్షధ్వానాలతో స్వాగతం చెబితే మేమేం డిఫెండ్ చెయ్యగలం? డిఫెండ్ చెయ్యవలసిన పనేమిటి? వారే అమితోత్సాహంతో దొరకనే దొరికాడు కృష్ణమూర్తి. భుజాన ఎక్కించుకుందాం అంటే మాకు చెప్పే అవసరం లేదు. కృష్ణమూర్తి మా పార్టీ సభ్యుడు. మాట్లాడవలసిన అవసరం ఉంటే మాట్లాడతాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- గవర్నమెంట్‌ని రిప్లయ్ అడుగుతారు. సమాధానం చెప్పనివ్వరు. మీకు రూల్స్ లేవు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ...

శ్రీ టి. పెంచలయ్య:- నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. ఇది లా బ్రేకింగ్ థింగ్ అవుతుంది. నేను అడ్మిట్ చెయ్యను. కూర్చోండి. నేను కలెక్టరుకు పంపాను. ఇంకా ఏదయినా ఉంటే ఛేంబర్‌కి రండి. మాట్లాడుదాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వారు నా పేరు ప్రస్తావించారు.

శ్రీ టి. పెంచలయ్య:- నాకు అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్:- నో, కూర్చోండి. లేకపోతే మీ మీదే ప్రివిలేజ్ వస్తుంది. నేను ఎలవ్ చెయ్యను.

శ్రీ టి. పెంచలయ్య:- నాకు అవకాశమివ్వరా?

మిస్టర్ స్పీకర్:- ఇవ్వడం లేదు. కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

చెప్పేది వినండి. జిఆర్‌వై గురించి చెప్పనివ్వండి.

శ్రీ టి. పెంచలయ్య:- చెప్పేది వినకుండా ...

మిస్టర్ స్పీకర్:- కూర్చోవాలి. మినిమం కర్టెసీ ఉండాలి. లేకపోతే మిమ్మల్ని నేం చెయ్యవలసి ఉంటుంది.

శ్రీ టి. పెంచలయ్య:- నా ప్రివిలేజ్ మోషన్ ఏమయింది? నా ప్రివిలేజ్ మోషన్ వుంది సర్.

మిస్టర్ స్పీకర్:- రూల్ 293 క్రింద ప్రివిలేజ్ మోషన్‌లను ఎత్తివేస్తున్నాను. నా

11.00 ఉ. ప్రివిలేజ్ మోషన్, నా ప్రివిలేజ్ మోషన్ అంటే ఎవరు సమాధానం చెబుతారు. మీరు కూర్చోవాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు సమస్య శ్రీమతి జి. అరుణగారికి సంబంధించి అని కానీ, చంద్రబాబునాయుడుగారికి సంబంధించి అని కానీ నేను చెప్పడం లేదు. నేను ఒక్కటే ప్రస్తావన ఏమి చేశాను అంటే ఈ ఇష్యులో What are the guidelines? Already, a Circular was issued from the Government. There is no change on that from our side. We are very clear on that. విద్యాసాగరరావుగారు కృష్ణమూర్తిగారు ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ గురించిన ప్రస్తావన తెచ్చారు. ఇక్కడ లేడీ మెంబర్ ఆవేదన చూశాము. He was defending himself. ఆయన లేచి నిలబడగానే ముందుగా చంద్రబాబునాయుడుగారు చెబుతూ వుంటే ఫరవాలేదులే అనుకున్నాము. గట్టిగా మా వాడిని సపోర్ట్ చేస్తున్నారని అనుకున్నాం. అంతకంటే వేరే అభిప్రాయం మాకు లేదు. స్పెషల్ ప్రధానంగా నేను ఈ రోజు ఇంటర్ ఫియర్ అయి చెప్పవలసిన అవసరం ఎందుకు వచ్చిందంటే ఇంతకు మునుపు తామే నన్ను పిలిచి శివరామరాజుగారు ప్రస్తావించిన అంశంలో నాకు ఒక కాగితం ఇచ్చారు. ఆ అంశం విషయంలో తక్షణమే నేను వెళ్ళి ఏమి చర్య తీసుకోవలయుననేది చెప్పి రావడం కూడా జరిగిందని మనవిచేస్తున్నాను. మరి అరుణగారి విషయంలో ఒక స్టాండ్, శివరామరాజుగారి విషయంలో ఒక స్టాండ్ ఇంకొకరి విషయంలో ఇంకొక స్టాండ్ తీసుకోవడం అనేది వుండదు. Our stand will be always consistent. There is no change from the Circular we have already issued. దీనిలో జె.ఆర్.వై. ఫండ్స్ సమస్య గురించి అడిగారు. జె.ఆర్.వై. ఫండ్స్ విషయంలో There are certain guidelines issued by the Government of India. There is a Manual. It is the money given by the Government of India and the State Government 80 శాతం కేంద్ర ప్రభుత్వం, 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం క్రింద షేర్ అయిన డబ్బు యివ్వడం జరుగుతుంది. కొద్దిగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చిన స్కూల్స్ మీద ఎలా రెగ్యులేట్ చేస్తారు, ఏమి చేస్తారనే విషయంలో గవర్నమెంట్ కంట్రోల్ వుంటుంది. గవర్నమెంట్ ప్రమేయం లేకుండా గ్రాంట్ ఇన్ ఎయిడ్ స్కూల్స్లో ఏమీ జరగడానికి వీలులేదు. పబ్లిక్లీ ఎలెక్టెడ్ సర్పంచ్ అయి గవర్నమెంట్ ఫండ్స్ అక్కడ నుంచి వచ్చి చేస్తున్నప్పుడు మేము యివ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. The Circulars are very clear. Where Government money is involved, irrespective of the party, he must be brought into the picture, he must be associated with the programmes. తమరు దీని మీద రూలింగ్ యివ్వాలి. ఇందులో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. Keeping in view, give a comprehensive ruling so that it can be followed in future also.

మిస్టర్ స్పీకర్:– ఈ మ్యాటర్ ఇంతటితో అయిపోయింది. దీని మీద రూలింగ్ ఇవ్వకుండా మరల మీ పేరు తీశారు అని చెప్పి, ఫంక్షన్స్కు పోవద్దు అన్నారు. జె.ఆర్.వై. గవర్నమెంట్ ఫండ్స్ అని కూడా క్లియర్ అయింది.

డాక్టర్ జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, ....

శ్రీ టి. పెంచలయ్య:- అధ్యక్షా, అధ్యక్షా, .....

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్:- మీరు హౌస్ జరగకూడదని ఈ విధమైన ఛాన్స్ తీసుకుంటే నేను ఎలౌవ్ చేయను. ఒకనాడు జరిగిన పొరబాటుకు ఇప్పుడు ఇబ్బందులు జరగకూడదని చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఒక్క నిమిషం ...

మిస్టర్ స్పీకర్:- మీకు ఒక్కరికి ఇస్తే అందరికి యివ్వాలి. చిన్నారెడ్డిగారికి ఇవ్వాలి. I am not allowing that. I give a ruling. ప్రభుత్వ డిమాండ్స్ కానీ, 304 కానీ రావద్దా? ఈ గొడవలతోనే సమయమంతా వేస్ట్ అవుతున్నది.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, .... ఒక్క నిమిషం.

మిస్టర్ స్పీకర్:- ఇటు మీకు సమయం ఇస్తే అటు ఆరుగురికి సమయం ఇవ్వవలసి వస్తుంది. టైమ్ వేస్ట్ అవుతున్నది. ఒక్క నిమిషం లేదు, ఏమీ లేదు. ఇది పద్ధతి కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సమరసింహారెడ్డిగారు చాలా వివరంగా చెప్పారు. తమరికి అప్పీల్ చేస్తున్నాను. శాసనసభ్యులందరి గౌరవానికి సంబంధించిన విషయం కేవలం కృష్ణమూర్తిగారు, అరుణగారికి సంబంధించిన విషయం కాదు. ఇప్పుడు జె.ఆర్.వై. నిధుల గురించి వారు వివరణ ఇచ్చారు. కృష్ణమూర్తిగారు వివరణ ఇచ్చారు. ఇప్పుడు సమస్య ఏమిటంటే గౌరవనీయులైన నాదెండ్ల భాస్కరరావుగారి నియోజకవర్గంలో నన్నపనేని రాజకుమారిగారు, ధర్మారావుగారు, విచ్చలవిడిగా ప్రారంభోత్సవాలు చేస్తూ వుంటే (without the consent of Bhaskara Rao) అసలు ఆలోచన అనేది చేస్తున్నారా? Deliberately they are doing it. ఏదో జె.ఆర్.వై. అని, చంద్రబాబు నాయుడుగారు సొంతంగా పోతే ఏదో మిక్సప్ చేద్దాము, కౌంటర్ చేద్దామని ఆలోచిస్తున్నారు కానీ మరి వారు చేస్తున్న పనే అది. గౌరవనీయులైన నాదెండ్ల భాస్కరరావుగారు ఎక్స్ ఛీఫ్ మినిస్టర్‌గా నియోజకవర్గంలో వేరే విహారం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- రోశయ్యగారు చెప్పిన మాట మీరు వినలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పోలీసు బలగంతో ఎన్నో ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఫౌండేషన్స్ వేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- అందుకనే నేను ఇచ్చే రూలింగ్ ఇప్పటి నుంచి అయినా ఫాలో అయితే బాగుంటుంది; కానీ ఫాలో అవుతారా అని; ఆఫీసర్స్ గురించి చెబుతారు. మిగతా ప్రివిలేజ్ గురించి చెబుతారు;

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- స్పీకర్ ముందు ధైర్యంగా చెప్పే నైతిక హక్కు వారికి వున్నదా అని అడుగుతున్నాను;

మిస్టర్ స్పీకర్:- మీకు సబ్జెక్ట్‌తో అవసరం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సబ్జెక్ట్ కాదు; రోశయ్యగారు చాలా స్పష్టంగా చెప్పారు. మేము సమయం తీసుకోదలచుకోలేదు వివరంగా చెబుతున్నాం అని. ఇదేనా అండీ సభ్యుల యొక్క గౌరవాన్ని, సాంప్రదాయాన్ని, ప్రజాస్వామిక పద్ధతిని పరిరక్షించేది? ఈనాడు కృష్ణమూర్తి కాదు, మిగతా సభ్యులు కాదు, నాదెండ్ల భాస్కర రావుగారి నియోజకవర్గంలో వీర విహారం చేస్తున్నారు. రోశయ్యగారు, సమరసింహారెడ్డిగారు దాచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు; అరుణగారు చెప్పిన విషయంలో ఖచ్చితంగా ఒక రూలింగ్ ఇవ్వండి; We are supporting her. At the same time, what happened to your ruling about the Chief Minister's son? Sri K.E. Krishna Murthy has not come to the House.

మిస్టర్ స్పీకర్:- ఒక్క క్షణం అనే దానికి మొదలు నిర్వచనం చెప్పాలంటున్నాను. మీరు చేసిన పొరపాటు ఏదో నాకు తెలియదు కానీ ఒక్క క్షణం అనే దానికి నిర్వచనం మొదట ఇవ్వండి. మూడు నిమిషాలు మాట్లాడి క్షణం అంటే మీరు కూర్చుంటారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- క్షణానికి మనం ఇచ్చిన నిర్వచనానికి మన పెద్దలు, క్షణానికి ఇచ్చిన నిర్వచనానికి చాలా భేదం వున్నది;

మిస్టర్ స్పీకర్:- ప్రివిలేజ్ మోషన్ మీద నేను కూర్చోమన్నప్పుడు కూర్చోకపోతే మీరు లా బ్రేకర్స్ అవుతారు. లా మేకర్స్‌గా వుండండి;

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- స్పీకర్ సర్, విద్యాసాగరరావుగారు ఏదో చెప్పారు;

మిస్టర్ స్పీకర్:- అమ్మా ఇలానే మైకులు తీసుకుని గవర్నమెంట్ బిజినెస్ పోనివ్వ; షోన్, తీసుకోండి;

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- నేను మాత్రం ఎప్పుడు కూడా తెనాలి నియోజక వర్గంలో అఫీషియల్ ఫంక్షన్‌లో ఈ నాలుగు సంవత్సరాలలో ఎప్పుడు పాల్గొనలేదు. ఏదయినా రుజువు వుంటే చూపించండి. ప్రయివేట్ ఫంక్షన్స్‌కు ఎక్కడయినా పిలిచి వుంటే ప్రయివేట్‌గా పెళ్ళిళ్ళకు వెళ్ళి వుంటాను.

శ్రీ ఎన్. భాస్కరరావు (తెనాలి):- అధ్యక్షా, నేను ఎప్పుడు అనవసరంగా జోక్యం చేసుకోను. ఇక్కడ చర్చ జరుగుతున్నదంతా పేపర్లో చూశాను. ఇప్పుడు ఇక్కడ కూర్చుని కూడా చూశాను. ఒకరి నియోజకవర్గంలో ఇంకొకరు ఇంటర్‌ఫియర్ అవడం అనేది మంచి పద్ధతి కాదు. నా నియోజకవర్గంలో రోశయ్యగారు కానీ, ధర్మారావుగారు కానీ, ఆ అమ్మాయి కానీ అనేక సందర్భాలలో ఇంటర్‌ఫియర్ అయ్యే పద్ధతి మంచిది కాదు.

(తెలుగుదేశం సభ్యులు ఏ అమ్మాయి? అని ప్రశ్నించారు)

గౌరవ సభ్యురాలు శ్రీమతి రాజకుమారి పట్టాలు పంచి వచ్చింది. ఆ అమ్మాయి ఏమీ చేయ లేదని చెప్పడంతో ఈ మాట చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు కూడా అమ్మాయి, అబ్బాయి అని ఎందుకు అంటారు. పేరు చెప్పండి.

శ్రీ ఎన్. భాస్కరరావు:- తప్పు క్షమించండి. ఈ మధ్య మార్కెట్ కమిటీలు వేశారు. ఆ మార్కెట్ కమిటీకి నన్ను మంత్రిగారు లిస్టు అడిగారు. ఇచ్చాను. నేను వేసిన ఒక్క పేరు లేకుండా ఎవరినో, ఎవరివో పేర్లతో లిస్టు వచ్చింది. రోశయ్యగారు, ధర్మా రావుగారు, ఆ అమ్మాయి దానిని ప్రారంభోత్సవం వేశారు.

(ప్రధాన ప్రతి పక్షం నుంచి షేమ్, షేమ్ అని కేకలు)

అధ్యక్షా, ఇది పార్టీకి సంబంధించిన విషయం కాదు. శాసనసభ్యుడి మర్యాదకు సంబం ధించిన విషయం. తమరు అడుగుతున్నారు గనుక నేను చెబుతున్నాను. పార్టీలోనే ఈ విషయం రెయిజ్ చేయాలని అనుకున్నాను. ముఖ్యమంత్రిగారికి లెటర్ వ్రాసాను. ఈ విషయాలు అక్కడే మాట్లాడుతానని మనవిచేస్తున్నాను. ఇక్కడ శాసనసభ్యత్వానికి సంబం ధించిన విషయాలు అనేక సందర్భాలలో రోశయ్యగారు ఒక ఆఫీసర్‌కు ఫోను చేసి నువ్వు టెంపుల్‌కు మెంబర్‌ను వేయడానికి వీలులేదు. ఆ మెంబర్‌ను, నేను చెప్పిన వాడినే వేయాలి అని అన్నారట. ఆ ఆఫీసర్ నాకు చెప్పారు. కావాలంటే ఆ ఆఫీసర్ పేరు తమరికి తెలియ జేస్తాను. కానీ ఇలాంటి విషయాలు మంచివి కావు. ఇది మంచి సాంప్రదాయం కాదు. ఎవరి శాసనసభ్యత్వం వ్యవహారం వాళ్ళు చూసుకోవాలి. అట్టి విషయాలను ఆలోచన చేసు కోవాలి. లేకపోతే అది పార్టీకి దెబ్బ శాసనసభ్యులకు దెబ్బ అని మనవిచేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్షం నుండి - షేమ్, షేమ్ అని నినాదం)

శ్రీ కె. రోశయ్య:- ఏమిటి? ఏమిటి? ఏమైనా జరిగిందా? ఎవరైనా పోయారా ఏమిటి? ఏమిటి ఆ కేకలు?

అధ్యక్షా, భాస్కరరావుగారు గౌరవ శాసనసభ్యునిగా ఏదైనా మాట్లాడేటప్పుడు అందులో ఇలాంటి సభలో మాట్లాడేటప్పుడు వెరిఫై చేసుకొని మాట్లాడటం ఉచితంగా ఉంటుందని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. మార్కెట్ కమిటీ ఫంక్షన్‌కు నేను వెళ్ళానని వారు చెప్పారు. నేను వెళ్ళినట్లు ఋజువు చేస్తే కనుక I am tendering my resignation. ఏమి మాట్లాడుతారండీ.

శ్రీ ఎన్. భాస్కరరావు:- అధ్యక్షా, మార్కెట్ కమిటీకి వెళ్ళలేదు కాని ....

శ్రీ కె. రోశయ్య:- మీరు ఏమి చెప్పారు ఇప్పుడు?

శ్రీ ఎన్. భాస్కరరావు:- అచ్చా,ఐ విత్ డ్రా ఇట్.

Sri K. Rosaiah:- There it is.

శ్రీ ఎన్. భాస్కరరావు:- ఎలక్ట్రిసిటీ సబ్-స్టేషన్ గురించి సార్ ...

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు ఒక మాట మాట్లాడారు. చాల గౌరవనీయులు అబద్ధం ఆడకూడదన్నారు. అదే మాట ప్రతి ఒక్కరు కూడ ఆలోచించాలి. నేను ఎలక్ట్రిసిటీ మంత్రిగా తెనాలిలో ఒక 132 కె.వి.సబ్-స్టేషన్‌ను నా ప్రోద్భలంతో, వారి (శ్రీ ఎన్.భాస్కర రావు) ప్రయత్నంతో, అదే విధంగా మిగిలిన వారి ప్రయత్నంతో శాంక్షన్ చేయించిన తరువాత నేను స్వయంగా వెళ్ళి వారిని అడిగాను, వారు వస్తానని చెప్పారు. కావాలంటే అధ్యక్షా, మీరు విద్యాధరరావుగారిని, విద్యాసాగరరావుగారిని, నాగేశ్వరరావుగారిని పంపండి ఇన్విటేషన్ కార్డులో కాని, అక్కడ వేసిన రాయిలో గాని వారి పేరు ఉందో లేదో చూడ మనండి. లేకపోతే straightaway I will tender my resignation without any further enquiry. మీరు వస్తానని చెప్పి, మీరు రాకుండా, మీకు వేరే పనులు ఉంటే, ప్రభుత్వ కార్యక్రమాలు చేయక్కరలేదా? మంత్రులుగా మేము మా బాధ్యతలు నిర్వ హించక్కరలేదా? మీరు ముఖ్యమంత్రిగా చేశారు, మంత్రిగా చేశారు. మీరూ ఇలాగే చేశారా? ఏమి మీకు బాధ్యత ఉండదా? ఎలక్ట్రిసిటీ బోర్డు వారు ఒక సబ్-స్టేషన్ నిర్మాణం చేశారు. నిర్మాణం పూర్తి అయిన తరువాత, మెమ్బర్లని బోర్డు అధికారులు వచ్చి అడిగారు. నేను అడిగాను. నాతో మీరు స్వయంగా చెప్పారు - ఎస్, వెళదాం, వస్తానని చెప్పారు. బోర్డుకు మీరు ఏమి చెప్పారో నాకు తెలియదు. కార్డు చూడండి. ఒకవేళ వారిని పిలవ లేదని కాని, వారి ప్రమేయం లేదని కాని అంటే - You can pull up the electricity board authorities also. విత్ ఏ మినిస్టరు ఫౌండ్ చేయడమే కాదు

మోరల్‌గా I will take up the responsibility. అధ్యక్షా, మైక్ వచ్చిందని ఏది పడితే అది మాట్లాడితే ఎట్లా? అయినదానికి కాని దానికి అందర్నీ కలిపి ... తరువాత ఇంకొకటి ఏదో అన్నారు – ఏదో దేవస్థానానికి నేను ఫోన్ చేశానని చెప్పారు. వాడెవడో నీకేమి చెప్పాడో నాకేంటి సంబంధం? దేవస్థానం ట్రస్ట్ బోర్డు ..... ఈజ్ ఇట్ ఏ ప్రివిలేజ్? నాగేశ్వరరావుగారు మీరు చెప్పండి. ఇంత అనుభవం కల్గిన వారు నీవు (శ్రీ ఎన్. భాస్కరరావునుద్దేశించి) ఇట్లా మాట్లాడితే ఎలాగయ్యా?

శ్రీ ఎన్. భాస్కరరావు:– ఇలా చెప్పితే ఇన్‌స్టాన్స్‌స్ ఎన్నో ఉన్నాయి. మీకు వ్రాసి పంపమంటే. వ్రాసి పంపుతాను. కాని మీరు ఏమిటి? శాసనసభ్యుని యొక్క ప్రివిలేజెస్ గురించి మాట్లాడారు కనుక వాటి అన్నిటిని ఎత్తాను. ఇంకా ఏమైనా ఉంటే మా పార్టీలో మాట్లాడుకొంటాం అని మనవిచేస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– సార్ ... సార్ ...

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈ సమస్య అరుణగారు ...

మిస్టర్ స్పీకర్:– (శ్రీమతి నన్నపనేని రాజకుమారినుద్దేశించి) ఎక్స్–స్పీకర్ రామ చంద్రారెడ్డిగారు మాట్లాడుతున్నారు. మనం రిగార్డ్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. కొన్ని ప్రిన్సిపుల్స్ ఉన్నాయి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి):– అధ్యక్షా, ఈ సమస్య ఏమిటంటే ..... కొద్దిగా తమరు వినాలి, మీ సెక్రటరీగారు కూడా వినాలి. మీ ప్రజంట్ కాన్వర్జేషన్ కొద్దిగా ఆపి ..... ఈ విషయం అందరికీ సంబంధించినది. దీని కొరకు ఒక మార్గం వెతకాలి కాని, ఈ విధంగా మీరు చర్చించుకోవడం భావ్యం కాదు అని నేను నిలబడి ఉన్నాను.

శ్రీమతి అరుణగారికి బాధ కల్గింది. వారి నియోజకవర్గంలో ఒక సంస్థను ప్రారంభించేటప్పుడు వారికి కూడ తెలుపవలసి ఉంది. వారిని కూడ ఆహ్వానించవలసి ఉన్నదని ఆమె చెప్పుకొన్నారు. దానికి ప్రతిపక్షనాయకులు కొందరు కొన్ని ప్రారంభోత్సవాలు చేశారని, వారిని పిలవలేదని ఇస్యూ రేయిజ్ చేశారు. ఇది ఎంతవరకు సాధ్యం అన్నది మొదలు గమనించాలి. సమరసింహారెడ్డిగారు మినిష్టరు అయ్యాక, ఆయన పర్మిషన్ లేనిదే పంచాయితీరాజ్ ఫండ్స్ నుండి ఏ బిల్డింగ్ ఇనాగరేషన్ చేయవద్దని ఒక సర్క్యులర్ ఇచ్చినట్లు నాకు జ్ఞాపకం. అది అంతగా పాటించడం లేదు. గ్రామ పంచాయితీ, మండల పరిషత్, జిల్లాపరిషత్ అనే మన త్రీ–టైర్ సిస్టమ్‌లో ఒకటికి ఒకటి సబార్డినేట్ కాదు. మూడు కూడ అటానమస్. ఏ కమిటీ అయినా తీర్మానం చేసి ఇనాగరేషన్ చేయాలంటే చేయ వలసిందే. అది ఎంతవరకు సాధ్యమవుతుందనేది ఎవరికి కూడా అస్యూరెన్స్ ఇవ్వలేదు.

ఒక ఎలక్టెడ్ బాడీ, ఒక గ్రామ పంచాయితీ ఒక పార్టీ సిద్ధాంతాలపైన అయినప్పుడు ఆ పార్టీ నాయకులను పిలుచుకొంటారు. కాని సాంప్రదాయం ప్రకారం ఏ పార్టీ శాసన సభ్యుడైనా పిలవాలి. వారి పేర్లు కార్డులో వేయాలి. అక్కడ ఏదైనా ఇనాగరేషన్ స్టోన్ పెడితే, దాని మీద పేరు ఉండాలి. ఇట్లా కొన్ని చేయగల్గుతాం. కాని శాసనసభ్యుని పర్మిషన్ లేనిదే, మండల ప్రెసిడెంట్ పర్మిషన్ లేనిదే గ్రామ పంచాయితీల్లో ఏ కార్యక్రమాలు చేయవద్దని చెప్పడం అది ఆచరణ రూపకంగా సాధ్యం కాదు. ఎందుకంటే, ఈ త్రీ-టైర్ సిస్టమ్‌లో ఒక దానికి ఒకటి సబార్డినేట్ కాదు. గవర్నమెంట్‌కు అధికారం ఉంది. గైడ్ లైన్స్ ఇచ్చారు. మంత్రి సమరసింహారెడ్డిగారు చాల స్ట్రిక్ట్‌గా గైడ్‌లైన్స్ ఇచ్చారు. కాని మంత్రి దగ్గర దాకా పర్మిషన్ కాదు కాని, ఆ జిల్లా కలెక్టరో, లేక జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరో, ఎవరినో ఒకరిని కో-ఆర్డినేషన్ కొరకు పెట్టాలి. ఒక మంత్రి ఒక నియోజవర్గంలోని పోయే కేసుల్లో నా నియోజకవర్గం కూడ ఉంది. నాది ఇంటర్‌నేషనల్ నియోజకవర్గం. ముఖ్యమంత్రి నాకు తెలియకుండా నా నియోజకవర్గానికి రెండుసార్లు వచ్చారు.

(తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు "షేమ్" అన్నారు.)

తక్కిన మంత్రులు ఒక అరడజను మంది అరవైసార్లు అయినా వచ్చారు. నాకేమీ అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రిగారితో చెప్పాను. నియోజవర్గాల్లో మీరు కన్‌ఫ్యూజ్ అయ్యారు, ఇక ముందు నాకు తెలపండి వస్తాను అంటే, వారు దయతో ఒప్పుకొన్నారు. ఇక ముందు అట్లా జరగదని అన్నారు. అట్లా జరగడం లేదు. అట్లాగే మొన్న మంత్రి జనార్ధన్‌రెడ్డిగారు, ఆయనకు కోపం వస్తే, నా నియోజకవర్గానికి వస్తాడు. నేనేమి వద్దనటం లేదు. దానికి ఒక సాంప్రదాయం డెవలప్ చేయండి. కావాలని అవాయిడ్ చేయకండి. ఏ పార్టీకి చెందిన శాసనసభ్యులైనా వారి చేతుల్లో ఉండే గ్రామ పంచాయితీల్లో జరిగే కార్యక్రమాల్లో సత్సంప్రదాయాలను చూసి, శాసనసభ్యులను పిలిచి నట్లయితే, దానికి పరపతి పెరుగుతుంది. ఆ గ్రామాల్లో ఇంకా ఏమైనా పనులు ఉంటే, విని చేసే అవకాశాలు ఉంటాయి. అసలు సమస్యను విడిచి చాల దూరం వెళ్ళిపోయాను. కనుక మీరు దయచేసి ఈ విషయాన్ని ఇంతటితో ఆపుచేయండి. ఇక ముందు ఏ పార్టీ శాసనసభ్యుని చేతుల్లో ఉండే గ్రామ పంచాయితీలు కానివ్వండి, మండలాలు కానివ్వండి. మండలాలు ఇప్పుడు లేవనుకోండి ... ఏ కార్యక్రమం అయినా తప్పకుండా పోయి వారిని అడగాలి. వారు పేర్లు కార్డుల్లో వ్రాయాలి. వారికి ఇష్టం ఉంటే వస్తారు లేకుంటా లేదు.

ఈ హౌస్‌లో చాలా ఓపికతో నేను 15 రోజుల నుండి వింటూ వచ్చాను. నిన్నటి నుండి అప్పుడప్పుడు హౌజ్‌ను ఆర్డరులో తేవాలనే ప్రయత్నంలో చర్చలో పాల్గొంటున్నాను నేను అపోజిషన్‌లో కూర్చొనప్పుడు, తెలుగుదేశం గవర్నమెంట్ ఉన్నా, మేము కాంగ్రెస్ సభ్యులం, తెలుగుదేశం పార్టీ సభ్యులందరం కలిసి ఇటువంటి శాసనసభకు సంబంధించిన

ఇష్యూ వచ్చినప్పుడు నేను గాని, ఇంకొక ఆరు మంది ఎం.ఎల్.ఏ.లు గాని లేచి చెప్పితే, వారు వినేవారు. అది బాగా గడిచిపోయేది. నారాయణరావుగారికి బాధ తప్పేది. కనుక మీతో నేను మనవిచేసేది, ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు ఏదో సీనియర్ మెంబర్స్ లేచి సలహా ఇస్తే, దానితో ఊరుకోవడం మంచిది. అట్లా కాకుండా పోతే, చాల విలువైన టైమ్ వృథా అయిపోతుంది. ఇంత చిన్న గ్రామ పంచాయితీ వ్యవహారాన్ని ఇంత పెద్ద అసెంబ్లీలో చెప్పడం మంచిది కాదు. గంటల కొద్దీ దానిని గురించి చర్చించుకోవడం బాగుండదు. ఈ త్రీ-టైర్ సిస్టమ్‌లో సాధ్యమైనంత వరకు శాసనసభ్యులను తప్పకుండా పిలవాలి. ఈ సమస్యను ఇంతటితో వదలిపెట్టి, సభలో వేరే కార్యక్రమాలు చేపట్టడానికి ప్రయత్నించ వలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు రూలింగ్ ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్:- రూలింగ్ ఇచ్చే పద్ధతి ఉంది ... దయచేసి కూర్చోండి.

శ్రీ డి. శివరామరాజు:- నాకు కూడా అవకాశం ఇవ్వాలి.

Mr. Speaker:- It is not at all good on your part.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆయన ప్రెజెంట్ ఇష్యూ గురించే చెప్పుతారు సార్?

మిస్టర్ స్పీకర్:- రామచంద్రారెడ్డిగారు చెప్పిన తరువాత నా సమాధానం కూడ రావాలి కదా!

శ్రీ డి. శివరామరాజు:- నా గోడు కూడ వినండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఈ సమస్య ఇంతటితో ముగించాలి. I earnestly appeal.

(శ్రీ డి. శివరామరాజు నిలబడి ఉండటంతో)

మిస్టర్ స్పీకర్:- మీరు ఒక మాట వినండి, రామచంద్రారెడ్డిగారు చెప్పారు. దానికి సమాధానం ఏమిటో కూడ నన్ను చెప్పనీయరా?

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, నాకు మైక్ ఇవ్వాలండి. ఇప్పుడు సభలో జరుగుతున్న విషయం గురించే చెప్పుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- రాజుగారు మీకు మైక్ ఎట్లా వస్తుందండీ? సమదర్శింపో రెడ్డిగారు స్ట్రిక్ట్‌గా ఇన్‌స్ట్రిక్ట్ చేశామని చెప్పిన తరువాత, మీరు దానిని విడిచిపెడితే హుందాతనంగా ఉంటుంది. రామచంద్రారెడ్డిగారు చెప్పిన దాని మీద నన్ను చెప్పనీయండి.

శ్రీ డి. శివరామరాజు:- పంచాయితీరాజ్ మంత్రిగారు పట్టాలు ఇవ్వడంలో రెవెన్యూ మినిస్టరు కూడ ......

మిస్టర్ స్పీకర్:- ఐ హేవ్ గివెన్ ఈవెన్ టు ది రెవెన్యూ మినిస్టరు ..... ఇక లాభం లేదు మీరు కూర్చోండి.

శ్రీ డి. శివరామరాజు:- మైకు యివ్వండి. 11.20 ఉ.

శ్రీ కె. విద్యాధరరావు:- మీ రూలింగు వయొలెట్ అయింది. జీ.ఓ.లు వయొలేట్ అవుతున్నాయి.

మిస్టర్ స్పీకర్:- మీరందరూ వయొలేట్ చేస్తున్నారు. అందరికీ కావాలంటే యిస్తాను. మీ వెనక చూడండి ఎంతమంది చేతులెత్తారో.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- నేను గంట నుంచి అడుగుతున్నానండి.

మిస్టర్ స్పీకర్:- మీ పార్టీని అడిగాను ఏం చెయ్యమంటారని. నేనేం చెయ్యను? ఎవరికి యివ్వాలి? టైమంతా వేస్టు చేస్తున్నారు. శివరామరాజుగారు, యిది లాస్టు.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, మాజీ మంత్రి, పెద్దలు, గౌరవ శాసన సభ్యులు, రామచంద్రారెడ్డిగారు చెప్పారు. వారికి తమ ద్వారా మనవి చేసేదేమంటే, తమరు స్పీకరుగా అక్కడ నుంచి యిచ్చిన ఆదేశాలు సక్రమంగా నడవకపోవడం వల్ల ఈ పద్ధతులు వస్తున్నాయని. రోశయ్యగారు జీరో అవర్ తర్వాత ప్రివిలేజ్ అవర్ కూడా పెట్టుకోవా లన్నారు. అవును, తప్పనిసరిగా అవసరమే. ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి? అది ఎవరి మూలంగా, ఎందుకు పెట్టాలో కూడ ప్రజలకు, గౌరవ శాసనసభ్యులకు తెలుసు. తమరు యిచ్చిన ఆదేశాల ప్రకారం, శాసనసభ్యుని నియోజకవర్గంలో ఎక్కడైనా ఫంక్షను జరిగినా వారి ఇన్‌వాల్వుమెంటు వుండాలని అన్నారు. జీ.ఓ.లు వెళ్ళాయి. నా నియోజకవర్గంలో హెడ్‌క్వార్టర్సులో జనవరి 3వ తేదీన కాంగ్రెసువారు ఒక సభ పెట్టి, నన్ను అడగడం గాని, నా అనుమతి పొందడం గాని చేయకుండా నేను అధ్యక్షత వహించానని, శిలాఫలకం మీద పేరు వేసి, గౌరవ మంత్రిణి మాగంటి వరలక్ష్మిగారు పంచాయితీరాజ్ గెస్టుహౌసు ఓపెన్ చేశారు. అలాగే హరిబాబుగారు, గౌరవ మంత్రిగారు ఒక బ్రిడ్జి ఓపెన్ చేశారు. నేను కలెక్టరును అడిగాను, ఏమిటయ్యా ఈ ప్రోటోకాల్, జీ.ఓ.లు ఎందుకు, శాసనసభ ఎందుకు? మంత్రులు బయట, శాసనసభలో యిచ్చిన హామీలు జరగకపోయినా, స్పీకర్‌గారు స్వయంగా యిచ్చిన ఆదేశాలకు విలువ లేకపోతే, మరి ప్రజాస్వామ్యం విలు ఏమిటి? ఇప్పటివరకూ జరిగింది, జరగకపోయినా, ఈ రోజు 2 గంటలకు భూపతిరాజు విజయకుమార్‌రాజుగారు, కాంగ్రెస్ ఎం.పి. నా నియోజకవర్గం గణపవరం మండల హెడ్ క్వార్టర్సులో 6 లక్షల రూపాయల బిడ్జి, మూడున్నర లక్షల రూపాయల

ఆర్.డబ్ల్యు.ఎస్. ట్యాంకు, అలాగే కొన్ని పట్టాలు యివ్వబోతున్నాడు. దానికి నా అనుమతి వుందని, ముఖ్య అతిథి అని కూడా రాశారు. అది నాకు తెలియదు. నేను శాసన సభ్యుడిగా యిక్కడ పాల్గొంటున్నాను. అక్కడ నా పేరు వేసి దానికి నా అనుమతి పొందినట్లు సృష్టించి జరుగుతోంది. పెద్దలు ఉపన్యాసాలు చెబుతారు. ఈవేళ ఆ కార్య క్రమం జరగకుండా ఆపేంతవరకూ ఈ సభను నడవనివ్వను.

(శ్రీ డి. శివరామరాజు పోడియంకు దగ్గరగా వెళ్ళి నిలబడ్డారు)

శ్రీ కె. రోశయ్య:- రాజుగారి ఆవేదనతో నేను ఏకీభవిస్తున్నాను. అందరికీ ఒకటే సూత్రం వుండాలి. నేను కన్సిస్టెంట్‌గా చెబుతున్నాను, చంద్రబాబునాయుడుగారికి ఒకటి, రాజుగారికి ఒకటి, రోశయ్యకు ఒకటి అని కాదు. అరుణగారు ప్రివిలేజ్ మోషన్ యిచ్చారు. రాజుగారు యిచ్చింది కూడా అదే. మీరిద్దరూ చెపుతున్నది ఒకటే. కాదనడం లేదు. గవర్న మెంటు వైపు నుంచి, మేము స్పష్టం చేస్తున్నాం. ఇప్పటివరకూ కాదు, రేపటినుంచి జరగ వలసింది కూడా జాగ్రత్తగా ఆలోచించి, దయచేసి కావాలంటే రిజర్వుడు రూలింగు యివ్వండి.

Mr. Speaker:- Now, I am going to give-all the members if anybody speaks here, I cannot allow. దానిమీద నా రూలింగు వినండి. దయచేసి కూర్చోండి.

Sri P. Nageswara Rao:- Through you Sir, I am appealing to the Member. వారు ఆవేదనతో వున్నారు.

మిస్టర్ స్పీకర్:- (శ్రీ డి. శివరామరాజునుద్దేశించి) మీరు కూర్చోండి. ఇది మంచిది కాదు. అందరూ యిదే మొదలు పెడతారు. Resume your seat.

(Interruptions)

I am not hearing anybody unless he resumes his seat.

(శ్రీ డి. శివరామరాజు తమ స్థానానికి వెళ్ళి కూర్చున్నారు.)

శ్రీ పి. నాగేశ్వరరావు:- రామచంద్రారెడ్డిగారు, రోశయ్యగారు చెప్పినట్లు, Let us come to an understanding. వయొలేషన్సు జరుగుతున్నాయని మీ దృష్టికి వస్తోంది. పెద్దపెద్దవాళ్ళే వయొలేట్ చేస్తున్నారు. అంతకు ముందు ప్రతిపక్ష నాయకులే అనేవారు. ఇప్పుడు అధికారపార్టీ సభ్యులు మాజీ ముఖ్యమంత్రి, మాజీ స్పీకర్‌గారు కూడ ఆరోపణలు చేస్తున్నారు. Let us have some discussion in your Chamber Sir. I am requesting through you Sir the Hon'ble Rosaiahgaru or *Panchayat* Raj Minister or Revenue Minister

శివరామరాజుగారు తమ నియోజకవర్గంలో 2 గంటలకు కార్యక్రమం అన్నారు. ఇప్పుడు 11.40 అయింది. మీ గౌరవం, అట్లాగే సభ్యులు ఎంతోమంది పెద్దలు ఆవేదనను అర్థం చేసుకోవాలంటే ఈ ప్రభుత్వం వెంటనే ఆ కార్యక్రమాన్ని ఆపుచేయించండి. ప్రార్థిస్తున్నాను. మీ ఛాంబరులో ఏదైనా మీటింగు పెడితే గాని పరిష్కారమార్గం దొరకదు. చాలామందికి ఆవేదన వుంది. ఇంకా నోటీస్ వింటాం. నోటీస్ కావు, అది నిజం. మీ ఛాంబరులో మీటింగు పెడితే వస్తాం. ప్రస్తుతం పరిష్కారమార్గంగా రోశయ్యగారుగాని, సమరసింహా రెడ్డిగారు గాని శివరామరాజుగారి సమస్యకు పరిష్కారం చెప్పాలని నేను అందరికీ మరీ మరీ విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- రోశయ్యగారు, రామచంద్రారెడ్డిగారు, సమరసింహారెడ్డిగారు ఇన్‌వాల్వుమెంట్ ఆఫ్ ఎం.ఎల్.ఏ. గురించి క్లియర్‌గా చెప్పారు.

శ్రీమతి జి. అరుణ:- *** నా నియోజకవర్గంలో అలా జరిగింది కాబట్టి చంద్రబాబు నాయుడుగారి చేత క్షమాపణ చెప్పించండి అధ్యక్షా, మహిళలకు అన్యాయం జరగకూడదని మీరు రూలింగ్ యివ్వాలి. ప్రజాస్వామ్యం అంటూ గొంతు చించుకుని అరుస్తారు. ఆ ప్రజాస్వామ్యానికి విలువ ఏమిటి? మీరు రూలింగ్ ఇవ్వండి అధ్యక్షా.

మిస్టర్‌స్పీకర్:- వినండి. నాగేశ్వరరావుగారు, రోశయ్యగారు, సమరసింహా రెడ్డిగారు సమగ్రంగా చెప్పారు.

(అంతరాయం)

శ్రీమతి జి. అరుణ:- వాళ్లకు ఒక నీతి, మాకు ఒక నీతి.

మిస్టర్ స్పీకర్:- వారికి విప్ లేరు, మీకు కూడ లేకుంటే ఏమి చేయాలి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రూలింగు యివ్వండి.

Mr. Speaker:- I am not allowing. What I can do? I am not controlling you also.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేమేదో తప్పు చేస్తున్నట్లు రికార్డులోనికి పోయింది.

---

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- శివరామరాజుగారు అన్నదానికి కూడా మీరు సమాధానం చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- శ్రీమతి అరుణగారు అన్న విషయం గురించి సార్, One tning I want to tell.

Mr. Speaker:- I am not allowing.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మైక్‌లో వచ్చింది కాబట్టి అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- శివరామరాజుగారు మీరు సమానంగా వున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారు నా పేరు మెన్షన్ చేశారు. అందుకని అడుగుతున్నాను సార్.

Mr. Speaker:- I am removing.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- శ్రీమతి అరుణగారు మాట్లాడుతూ ... సార్...

Mr. Speaker:- I am not allowing. మిమ్ముల్ని కంట్రోల్ చేయడం చాలా కష్టం. ఆంధ్రప్రదేశ్‌లో చాలా టాప్‌లో వున్నామని భావించుకుంటూ వుంటారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్, అరుణగారు మాట్లాడుతూ నా పేరు ప్రస్తావించారు. వారు చెప్పిన ...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడయినా ఆపుతారా? ఆపే ప్రశ్న లేదు. ముందు మీ చంద్రశేఖర్‌ను కూర్చోబెట్టండి. ఒకపార్టీకి ఒక సిద్ధాంతం అని లేదు. అందరికీ ఒకే సిద్ధాంతం ఇటువంటి వారికి ఎవరూ చెప్పలేరు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- స్పీకర్ సార్, అరుణగారు వారి బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మోషన్ మీద మాట్లాడుతూ తనను తప్పుదోవ పట్టించడం కోసం విద్యాధరరావు, విద్యాసాగర్ రావుగార్లు ప్రయత్నం చేస్తున్నారు. మసిమూసి మారేడుగాయ చేస్తున్నారు అని అన్నారు.

మిస్టర్ స్పీకర్:- అప్పుడు మైక్ ఇవ్వలేదు. అది రికార్డులోకి పోలేదు. ఇప్పుడు మీరు పోవాలని చూస్తున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పుడు వారు ఇచ్చినదానికి రూలింగ్ ఇవ్వండి. సభ్యులందరూ తమ తమ ప్రివిలేజ్ గురించి అడుగుతున్నారు. ఇక మా ప్రివిలేజ్ ఇస్యూ మిగిలింది. మీరు వెంటనే కాంప్రహెన్సివ్ రూలింగ్ ఇస్తే సరిపోతుంది.

Mr. Speaker:- Let me tell first.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, శివరామరాజుగారి ఇస్యూలో, మన స్టేట్‌లో శాసనసభ్యులకు, మిగతావాళ్లకు గవర్న్ చేస్తూ చెప్పగలుగుతారు. ఇక్కడ పార్లమెంట్ సభ్యునెప్ట్ పెట్టుకున్నారు. పార్లమెంట్ సభ్యుని ప్రివిలేజ్ ఆలోచించి తగు విధంగా రూలింగ్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- నేను విని ఇవ్వాలి గానీ మీరు బ్రేక్ చేస్తుంటారు But he must give notice ఇది శాసనసభలో ప్రివిలేజ్.

శ్రీ కె. రోశయ్య:- దయచేసి నన్ను అర్థం చేసుకోండి. స్పీకర్‌గారిని ఇప్పుడు రూలింగ్ ఇవ్వమన్నారు. జాగ్రత్తగా, కూలంకషంగా ఆలోచించి వీటి మీద. There are number of issues. రాజుగారు మెన్షన్ చేయకముందు ఇస్యూ చెబుతున్నారు. జాగ్రత్తగా చూచి రూలింగ్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- నాకు ఈవేళ 2 గంటలకు ఇనాగ్యురేషన్స్ ఉన్నాయి. నేను సమర సింహారెడ్డిగారికి ఇనస్ట్రక్షన్స్ ఇచ్చినప్పుడు కాకుండా చూస్తాను అని అన్నారు. రెవిన్యూ మంత్రిగారు చెప్పలేదు. ఇంకా ఆయన పేరు పెట్టారు. ఆయన లెక్క. నా వద్ద నా పేరు పెట్టకపోయినా వోట్లు నాకే వచ్చాయి. ఇనాగ్యురేషన్ జరగకుండా వుండాలని కలక్టరుకు ఇనస్ట్రక్షన్స్ ఇచ్చాము.

శ్రీ కె. రోశయ్య:- నేను వీటిని చేయలేను. ఎందుకంటే అసలు ప్రోగ్రాం నాకు తెలియదు. ఏ డిపార్ట్‌మెంట్ ప్రోగ్రామ్ అనేది కూడా తెలియదు. వారు చెప్పిన ఇన్ఫర్మేషన్ మినహా నా వద్ద రెడీగా సమాచారం లేదు. తమ ద్వారా సభకు హామీ యిస్తే, అమలు జరపకపోతే తల వంచుకోవాలి. అది నా వల్ల అయ్యేది కాదు. ఇది ఏ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిందని చెప్పారో ఆ డీటెయిల్స్ యిస్తే నాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు సమరసింహారెడ్డి, రెవిన్యూ మినిష్టరు ఇద్దరితో మాట్లాడారు. సమరసింహారెడ్డిగారు ఆపారు. రెవిన్యూ మినిష్టరుగారు ఏమీ చెప్పలేదు. వారు పిటీషన్ ఇచ్చారని చెప్పారు. కలక్టరుకు కూడా చెప్పారు. This has been instructed, that is what the Minister Sri D.K. Samarasimha

Reddy told. మీ పేరు చెప్పి కలక్టరుగారికి ఇనస్ట్రక్షన్స్ ఇచ్చారు. ఇది చెప్పినా మీరు వినకుంటే ఎట్లా.

శ్రీ కె. విద్యాధరరావు:- సమరసింహారెడ్డిగారు స్పష్టంగా చెప్పారు. వారు తప్పు దోవ పట్టించే విధంగా సమాధానం చెప్పారు. కేవలం శాసనసభ్యుని యొక్క కాదు. ఇందులో ఎంపి కూడా ఇన్‌వాల్వ్ అయ్యారు కాబట్టి పరిశీలన చేసి రూలింగ్ ఇవ్వండి అని మీమీద పెట్టారు. దానికి మీరు కూడా కొంత ఇరిటేట్ అయ్యారు. శాసనసభ జరుగుతుంటే, శాసనసభ్యునికి తెలియకుండా, ముఖ్యఅతిథిగా పేరు తీసుకొని రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన, బ్రిడ్జికి శంకుస్థాపన, భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం పెట్టారు. మీరు ఇచ్చిన రూలింగ్‌కు గానీ, చీఫ్ సెక్రటరీగారు జి.ఓ.కు గానీ, ప్రభుత్వం ఇచ్చిన హామీకి గానీ, రోశయ్యగారు చేసిన ప్రసంగానికి గానీ అర్థం వుందా ఆలోచించండి. క్యాటగరికల్‌గా సమరసింహారెడ్డిగారు కానీ, లెజిస్లేచర్ ఎఫయిర్స్ మినిస్టరుగారు కానీ వెంటనే ఈ 3 కార్యక్రమాలు ఆపుతామని స్పష్టమయిన ఆదేశాలు ఇస్తూ, హామీ ఇవ్వ వలసి ఉంది. లేకపోతే ప్రయోజనం లేదు. ప్రతిరోజూ ఇదేవిధంగా ప్రివిలేజ్ వస్తూనే ఉంటుంది. రోశయ్యగారు ఎందుకు ఈ డిపార్ట్‌మెంట్స్ గురించి నాకు తెలియదు అన్నారు. స్పష్టంగా సభ్యులు చెప్పారు. రక్షిత మంచినీటి పథకం. ఇది 3 లక్షల 50 వేలకు సంబంధించింది. వంతెన 6 లక్షల రూపాయలు, భూమి పట్టాలు పంపిణీ చేస్తున్నారు. ఇది గణపవరంలో జరుగుతోంది. వారి పేరు మాట వరసకు రాసుకొని విజయకుమార్ రాజు ఎం.పి.చే ప్రారంభోత్సవం అని చెప్పారు. అసలు ఎం.పికి ఎక్కడి నుండి వచ్చింది ఆ అధి కారం? స్థానిక శాసనసభ్యుని విషయాలలో శాసనసభలో రూలింగ్ కూడా ఉంది. శాసనసభ జరిగే సందర్భంలో ఎటువంటి ప్రారంభోత్సవాలు గానీ, కార్యక్రమాలు గానీ, ఎసయిన్‌మెంట్ కమిటీ మీటింగ్స్‌కు కానీ వెళ్ళ కూడదని రూలింగ్ ఉంది. శాసనసభ ఇక్కడ జరుగుతుంటే ఆ కార్యక్రమాలు ఎందుకు జరపాలి? కేవలం శాసనసభ్యుని పేరు తీసుకుంటే అనుమతిపొంది నట్లా అని అడుగుతున్నాను. ఆయన ఇక్కడ సభలో ఉంటే అక్కడ అనుమతి ఏ విధంగా ఇచ్చారు? దయచేసి క్యాటగరికల్‌గా రూలింగ్ ఇచ్చి అది ప్రభుత్వం అమలుజరిపేలా చూడాలి. లేకపోతే రోజుకొక ప్రివిలేజ్ ఇస్యూ వస్తుంది. I would appeal through you, Sir, that the Legislature Minister responds (to our pleas). లేకపోతే మౌనంగా కూర్చుందాము అంటే చెప్పండి కూర్చుందాము.

శ్రీ కె. రోశయ్య:- యాక్చుయల్‌గా తమరు 10.02 కు 304 తీసుకోవడం ప్రారంభించారు. ఇప్పుడు 11.35 అయిన తరువాత కూడా తీసుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితులలో ఈ కార్యక్రమం అంతా ఆపి నేను వెలుపలకు వెళ్ళి కంటాక్టు చేయాలి, ఆయన దొరకాలి. నేను హామీ ఇచ్చి, దానిని ఫెయిల్ చేసుకొని ఈ సభ ముందుకు రావ డానికి తయారుగా లేను. తమరు హామీ కోరితే సాధ్యాసాధ్యాలు చూడాలి.

(శ్రీ డి. శివరామరాజు శాసనసభాధ్యక్షుని పోడియం వద్ద క్షేత్రాయించారు)

మూడు డిపార్ట్‌మెంట్లు చూడాలి. పరిస్థితి నాకు తెలియదు. నా పేరు తీసుకున్నారు అన్నారు. వారి పేరు ఉందా లేదా అనేది కూడా నాకు తెలియదు. పరిస్థితిని నా వైపు నుండి కూడా చూచి అర్థం చేసుకోవాలని కోరుకుంటూ, ఈ పరిస్థితులు అన్నింటినీ కూలంకషంగా ఆలోచించి తమరు ఫైనల్ రూలింగ్ ఇవ్వండి. ఇప్పుడు శాసనసభ ముందుకు ప్రివిలేజ్ మోషన్ వచ్చింది. ఆ చర్చలో ప్రత్యేకమయిన కన్వెన్షన్ ఏ రకంగా అయితే వచ్చిందో దానిని దృష్టిలో పెట్టుకొని రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సభ నడిపించేది ఒక్క స్పీకర్‌మీదనే వుంది. మీ ఇష్టం వచ్చినట్లు ఒక్క మనిషి మీద పెట్టి పరీక్ష చేసినట్లు మీరందరూ కలిసి మినిమం ఫ్లోలో కాకుండా ఉంటే స్పీకర్ ఏమీ చేయలేరు. నేను చెప్పేది అర్థం చేసుకోండి. వారు చెప్పింది అర్థం చేసుకోండి. మీరు రెండు గంటలు అని చెప్పారు. కలక్టరుగారితో మాట్లాడుతారు. వారిని అక్కడకు వెళ్లమనండి. రోశయ్యగారి దగ్గరకు మెంబర్ వెళితే ఇది వుంది అంటే ఆయన ఫోన్ చేస్తారు.

(అంతరాయం)

(గౌరవ ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

Mr. Speaker:- I will have to adjourn the House if this goes on. ఏమి లాభం చెప్పండి. ఎవరైనా ..... 11.40 ఉ.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- నా అప్పీల్ కూడా ఈ హౌస్‌ను 10 నిమిషాలు ఎడ్జర్న్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- నేను ఎందుకు చెయ్యాలని అడుగుతున్నాను. నేను రూలింగు ఇవ్వలేదు. ఏదైనా నేను మీకు ఇబ్బంది లేని రూలింగు ఇస్తున్నాను. వారు ఇక్కడ కూర్చుంటే నేను ఎవరినీ ఏమీ మాట్లాడనియ్యను. నేను మౌనంగా కూర్చుంటాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సభా వ్యవహారాల మంత్రి మీరు రూలింగు ఇచ్చినా అది పాటించమని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- వారు తప్పు ఏమీ అనలేదు. Let him go to his seat first.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- మీరు రూలింగు ఇచ్చినా మేము పాటించమని చెబుతున్నారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు ఎవరికి నార్మ్స్ ఉన్నాయో చెప్పండి. కలెక్టరుకు ఎట్లా చెబుతారు. మీరు ఇనాగ్యురేషన్ చేయవద్దని చెప్పే హక్కు ఎట్లా ఉందని అడుగుతున్నాను. మీరు సీట్లలో కూర్చోండి. మినిమమ్ కర్టసీ లేని వారు ఇంకొకరికి ఇన్‌స్ట్రక్షన్స్ ఏమి ఇస్తాము? సభ్యుల గౌరవం ఏ అధికారి కూడా పాటించడు. గౌరవించడు.

(ఇంటరప్షన్స్)

మీకు దయాదాక్షిణ్యాలు కూడా లేవు ఎవరి మీదా.

(అంతరాయం)

మనం చెప్పేముందు, ఎవరైనా లీడరు లేచి మాట్లాడితే, మనం కూర్చోవాలి. మీరు పాటించకపోతే నేను ఏమి చేస్తాను?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇది దురదృష్టకరమైన పరిస్థితి. మీకు బాధ కలుగకూడదు. సభాకార్యక్రమాలు నడుపవలసిన బాధ్యత మన అందరి మీద ఉంది.

మిస్టర్ స్పీకర్:- అందరికీ ఉంటే, మీ ఇద్దరికే ఏమైంది?

శ్రీ పి. నాగేశ్వరరావు:- ప్రభుత్వ పక్షం కానీ, ప్రతిపక్షం కానీ, మీకు సహకరించి, సభా కార్యక్రమాలు నడిపించాలి. దురదృష్టవశాత్తు, ప్రభుత్వ పక్షం వారు అశక్తత వ్యక్తం చేస్తున్నారు. మీరు రూలింగు ఇచ్చినా కూడా మేము కమ్యూనికేట్ చేయలేదు, ఆపలేము అని రోశయ్యగారు అనడం ...

శ్రీ కె. రోశయ్య:- దయచేసి మీరు టి ఫెయిర్. మేము కమ్యూనికేట్ చేయలేము అనలేదు. కమ్యూనికేట్ చేయడానికి ఉన్న అవకాశాలు చూడండి అన్నాను. మీరు దయచేసి అట్లా ఇంటర్‌ప్రెట్ చేయకండి. మీకు తెలుసు. I do not have a direct communication. కనుక రెండు గంటలలోపు చేయలేకపోతే శివరామరాజు బాగానే ఉంటారు, వీరు బాగానే ఉంటారు. నువ్వు మాట ఇచ్చావు కాబట్టి నీ సంగతి ఏమిటని అడుగుతారు. సాధ్యాసాధ్యాలు చూడకపోతే ఎట్లా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, వారి బాధ మాకు అర్థమైంది. వారిని మేము తప్పుగా అర్థం చేసుకోలేదు. మీరు డైరెక్షన్ ఇస్తే ... నేను మీకు విజ్ఞప్తి చేసేది ఒక

10 నిముషాలు ఎడ్జర్న్ చేయుమని కోరుతున్నాను. ఎందుకంటే మిమ్మల్ని కన్విన్స్ చేస్తామనే అభిప్రాయంతో; ప్రభుత్వం వారు మేము కమ్యూనికేషన్ ఇచ్చినా సరే, అందుతుందా, అందదా అంటున్నారు; ఈ ప్రభుత్వం అంత నిర్లిప్తతా భావంతో ఉండవలసిన అవసరం లేదు; మీ దగ్గర, అయుధ, సాయుధ సంపత్తి ఉంది. 5 నిమిషాలలో ఈ ప్రపంచంలో ఎక్కడకైనా కాంటాక్టు చేయడానికి అవకాశం ఉంది. మీకు వైర్‌లెస్ సెట్ ఉంది; హోం మంత్రిగారు ఉన్నారు; గతంలో రైలులో బయలుదేరిన ఘంతులను కాజీపేట నుంచి వెనుకకు తీసుకువచ్చిన సంఘటనలు ఉన్నాయి; అందుకని నేను విజ్ఞప్తి చేసేదేమిటంటే, మీరు ఈ హౌస్‌ను నడపాలి, మన కార్యక్రమాలు నడవాలి, దానికి దోహదం చేయాలి. వారు సభాముఖంగా హామీ ఇవ్వడానికి ఇష్టపడడంలేదు; కాబట్టి నేను ఒక 10 నిమిషాలు ఎడ్జర్న్ చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను. మనం కమ్యూనికేట్ చేయువచ్చు. మనం కమ్యూనికేట్ చేయకపోతే, ఈ హౌస్ అశక్తతలో ఉంటే, ఈ శాసనసభకు విలువలేని పరిస్థితి ఉంటే, మేమంతా ఎందుకండీ? We have to assert ourselves. I would like to know if this Government wants to abide by the Ruling or not. వారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, మీ దగ్గర వైర్‌లెస్ సెట్ ఉంది, లేకపోతే ఫాక్స్ మెసేజ్ ఇవ్వండి. 10 నిమిషాలలో పంపించండి; ప్రభుత్వం వారి చేతిలో ఉంది; లేనట్లయితే, 10 నిమిషాలు హౌస్ వాయిదా వేయండి, మనం ప్రయత్నం చేద్దాము; ఆ తరువాత సభను సమావేశపరచమని కోరుతున్నాను;

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మీకు సలహా చెప్పే సంపూర్ణమైన హక్కు ఉంది; మీ సలహాలకు నేను అడ్డం రావడం లేదు; అట్లాగే ఎవరైనా సభ్యులు సలహాలు ఇవ్వ దలచుకున్నా ఇవ్వండి; నేను చెప్పేది ఒక్కటే; నేను ఇక్కడ అండర్ టేకింగ్ ఇచ్చి, ఏ కారణం చేతనైనా ఫెయిల్ అయితే, ఈ సభలో తలకాయ వంచి నేను అపాలజీ చెప్పడానికి తయారుగా లేను. అదే నేను సబ్మిట్ చేసేది. రెండో విషయమేమిటంటే, అసలు అరుణగారు ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌తో ప్రారంభం అయింది; అది పోయింది. లేడీ కాబట్టి ఆవిడ ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ పోయింది, ఆవిడ కదా పోయింది, ఆవిడ ఇబ్బందిపోయింది. అంతా గాలికి కొట్టుకు పోయింది; ఇప్పుడు తిరిగి వచ్చి ఎక్కడ ల్యాండ్ అయింది అంటే, రెండు గంటలకు జరిగే కార్యక్రమం మీద; మీరే చెప్పండి నాగేశ్వరరావుగారూ, మీరు మాట్లాడినప్పుడు అరుణగారి ప్రివిలేజ్ మోషన్ గురించి ఒక్క మాట మాట్లాడినారా? గాలికి వదిలేసారు అంతా.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అరుణగారి మీద మీరు రూలింగు ఇచ్చారు. ఆంధ్ర దేశంలో ఏ శిలా ఫలకాలైతే ఉన్నాయో, అవి తీసివెయ్యండి;

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావుగారూ, పాత కథలలోకి వెళితే, చాలా చెప్పాలి; స్వర్గీయ అంజయ్యగారు వేసిన శిలా ఫలకాలు పగులకొట్టి ఎన్.టి. రామారావుగారు రాయి వేసుకొన్నాడు. ఇవి అన్నీ చరిత్ర ఏమీ తక్కువ అనుకోకండి;

శ్రీ కె. విద్యాధరరావు:- మీ లోకల్ ఎం.ఎల్.ఎ.లు కూడా వేసుకున్నారు.

(అంతరాయం)

Sri P. Nageshwara Rao:- My appeal to you is the House may be adjourned for sometime - that is the only solution.

Mr. Speaker:- You have no 'solution' at all. నేను రూలింగు ఏమీ తయారు చేయలేదు ఇంకా. ఏమి ఉన్నదీ అన్నది చూశాను. మీరు అందరూ ఈ విధంగా చేస్తే, ఇది అందరు శాసనసభ్యుల గౌరవానికి సంబంధించింది. మీరు ఎవరిది వారు చెప్పుకుంటే, అందరికీ బాధలు ఉంటాయి. దీనిని స్టడీ చేయవలసిన అవసరం ఉంది. నేను ఇప్పుడే మీ మెంబర్స్‌ను పిలుస్తాను, మాట్లాడదాము. గవర్నమెంటు తరఫున ఒక 10 నిమిషాలు మాట్లాడితే నాకు అభ్యంతరం లేదు.

(డైరక్షన్ ఇవ్వండి, రూలింగు ఇవ్వండి అని ప్రతిపక్షాల వైపు నుంచి విన వచ్చింది)

డైరెక్షన్ కన్నా ముందు ఒక అడ్వైజ్.

Sri K. Vidyadhar Rao:- Why has this gone to such a stage

(శ్రీ డి. శివరామరాజు తన స్థానంలో కూర్చున్నారు)

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పకుండానే మీరు మాట్లాడితే ఎట్లా? ఏ అధికారి కూడా మనం ఈ పద్ధతిలో ఉంటే, ఒకరు లేచి మాట్లాడితే ఆరుగురు లేచి మాట్లాడుతుంటే, ఎవరూ కూడా మనకు రిగార్డ్ ఇవ్వరు. ఇది మంచిది కాదు. ఒకరు మాట్లాడితే మిగతా వారు కూర్చోవాలి. ఈ పద్ధతి బాగోలేదు. ఇది మీరు సమయం తీసుకుని దీని మీద మాట్లాడవలసిన అవసరం ఉంది. అందరిదీ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది. ఏ ఒక్కరిదో కాదు ఈ సమస్య. మీరు రూలింగు ఇవ్వాలి, రూలింగు ఇవ్వాలి అన్నది మీరు రూలింగు పాటిస్తారా అన్నది మీరు ఇప్పుడు కూర్చుంటేనే తెలిసేది. కనీసం ఏదో చెబితే ఫాలో అవుతారు అనేది మనలో పెరుగుతుంది. అధికారులు కూడా ఫాలో కావచ్చు. నేను ఇప్పుడు నలుగురు ఫ్లోర్ లీడర్స్‌ను పిలుస్తాను, కాని ఈ సమస్య మాత్రం కూలంకషంగా వినాలి.

The House is adjourned for 10 minutes for Tea break.

(The House ajourned at 11.48 a.m.)

12.20 మ. (టీ విరామం అనంతరం సభ మ. 12.27 ని.లకు సమావేశమయినది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను మొదటనే మనవిచేశాను that I have already issued necessary instructions to the concerned, we will take proper action.

Mr. Speaker:- To-day's 304 - postponed.

All the papers to be laid are deemed to have been laid.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. Copy of the 16th Annual Report of the A.P. State Seeds Development Corporation Ltd., for 1992-93.

2. Copy of the Annual Administration Report for the year 1989-90 with financial statement and statistics of A.P.S.R.T.C.

Sri A. Dharma Rao:- Sir, I wanted to make a small statment with your permission.

Sri K. Vidyadhara Rao:- Sir, we have not been circulated copies of the Statement.

Mr. Speaker:- He will get it.

Sri A. Dharma Rao:- Sir, I have not prepared copies now but I will see that copies of the same are circulated.

Mr. Speaker:- Yes please.

## హోం శాఖామంత్రి ప్రకటన 10-3-94 నాడు అనంతపురం జిల్లాలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో జరిగిన హత్య గురించి.

Home Minister (Sri A. Dharma Rao):- Sir, there are two rival groups in Mallepalli village, one led by Devireddy Venkatarami Reddy of Guttakindapalli and the other by Meda Venkataramanaiah Setty of Vengannagaripalli, both hamlets of Mallepalli in Kadiri Rural Mandal of Ananthapur District, while D. Venkatrami Reddy is backed by Kapu and Vadderas, Patras lent support to Venkataramanaiah Chetty.

The ill-feeling between both the groups which had sc surfaced during the Panchayat Elections in 1981 have resulted in several violent incidents in the past, claiming the lives of 4 of the followers of Venkatrami Reddy's group and 3 of the other.

Tensions arose between both the groups in 1993 over harvesting of the ground nut crop raised in about 150 acres in the Village, following which police and Revenue authorities intervened in the matter and effeted a compromise. No violent incident has been reported from the village since the settling of the above issue in 1993.

At about 2 AM in the early hours of March 10, 1994 Venkatrami Reddy along with 34 others armed with deadly weapons including country made bombs had allegedly swooped on the Ground nut Mill of Meda Venkataramanaiah Chetty situated in Kummarivandlapalli Village and while some stood as guard at the gate, others snapped the telephone cable and hacked to death Meda Venkataramanaiah Chetty, his father Meda Laxmaiah Chetty and 5 others Viz., Katika Obulesu, Kummara Sankar, Narayana Reddy, Ramachandra Reddy and Venkataiah who happened to be sleeping in the Varandah and in the office-room of the Ground-nut Mill, at the time of offence.

In this incident, one Hasan Khan, R/o. Nuthankallu Village of Venkataramanaiah's group was severely injured while three others who were sleeping in the office room upstairs managed to escape unhurt.

A case in Cr.No.15/94 under Section 147, 148, 447, 307, 302 r/w 149 IPC and Section 3 & 5 of Explosives Substance Act was registered at Patnam PS, and dog squads have been pressed into service. Finger Print experts have been summoned to examine the scene. Police seized one unexploded country made bomb and 4 rexin bags used to carry country made bombs from the scene of offence.

The Superintendent of Police, Anantapur and other senior officers had rushed to the scene of offence and the S.P. has been personally supervision the investigation of the case. Search parties have been despatched to various places to nab the assailants. Besides posting pickets in Mallepalli Gutta-kindapalli and Vengannagaripalli Villages mobile patrol has

been arranged to maintain peace. Situation is peaceful and under control.

## ప్రభుత్వ బిల్లులు:

(1) 1994, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (రెండవ సవరణ) బిల్లు. 12.30 మ.

Sri Kudupudi Prabhakar Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1994."

Mr. Speaker:- Motion moved.

Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1994."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(2) 1994, ఆంధ్రప్రదేశ్ భూదురాక్రమణ (నిషేధ) (సవరణ) బిల్లు

Sri K. Ram Reddy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1994."

Mr. Speaker:- Motion moved.

Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1994."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 1994-95 సంవత్సరము బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

Sri K. Bhimrao:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 160,16,58,000/- under Demand No. XXV - Tribal Welfare.

"That the Government be granted a sum not exceeding Rs. 85,92,27,000/- under Demand No. XXVI - Tribal Sub-Plan."

Sri Koneru Ranga Rao:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 573,16,87,000/- under Demand No. XXIV - Social Welfare."

Smt. M. Varalakshmi:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 94,54,52,000/- under Demand No. XXVII - Women and Child Welfare."

Mr. Speaker:- Demands moved. All cut motions are deemed to have been moved.

DEMAND NO. XXIV - SOCIAL WELFARE - Rs. 573,16,87,000/-

Sri P. Nageswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రమంతటా షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు జాతుల, వెనకబడిన తరగతుల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

అనంత మండలము అనంత వేమవరం పంచాయితీ పడమటి పాలెంలో కమ్యూనిటీ హాలు నిర్మించనందుకు (హరిజనుల ఖేరియా) నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

జిన్నూరు గ్రామపంచాయతీ జిన్నూరు పాలెంనకు హరిజనులు, బలహీన వర్గాలకు యిండ్ల స్థలముల నిమిత్తం స్థలము ఎక్వయిర్ చేయుటకు తగు నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

ఆచంట మండలము కోడేరు గ్రామమునకు హరిజనులు, బలహీన వర్గాలకు యిండ్ల స్థలములు కేటాయించి మంజూరు చేయమని కోరినాను మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

పోడూరు మండలము కవిటం గ్రామంలో యిండ్ల స్థలములు హరిజనులు, బలహీన వర్గాలకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

పోడూరు మండలము వేడండి పంచాయితీ వేడంగి పాలెంలోని హరిజనులు, బలహీన వర్గాలుకు యిండ్ల స్థలముల కొరకు ఎక్వయిర్ చేసి మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

ఆచంట మండలము భీమలాపురం పంచాయితీ హరిజన, బలహీన వర్గాల ప్రజలకు యిండ్ల స్థలములు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

పోడూరు మండలము జిన్నూరు గ్రామ పంచాయితీ స్మశాన స్థలములో నివసిస్తున్న షెడ్యూల్డు ట్రైబ్ కులముల కుటుంబాలకు (30 సం||ల నుండి జీవిస్తున్న) యిండ్ల స్థలముల పట్టాలు మంజూరు చేయుటకు చర్య తీసికొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

ఏలూరు లా కళాశాల ఎస్.సి., బి.సి., ఎస్.టి. విద్యార్థులకు ఎటాచడ్ హాస్టలు మేనేజిమెంటు కల్పించమని విద్యార్థులు నిరాహార దీక్ష చేయుచున్నను, యింతవరకు ఏ విధమైన చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000 for Social Welfare by Rs. 100/-

పాలకొల్లు మండలము అరట్ల కట్టి గ్రామ పంచాయితీలో పలు హరిజనులు, బలహీన వర్గాలకు యిండ్ల స్థలములు కేటాయించుటకు ఎక్విజేషన్ తదితర గ్రాంట్లు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

పాదూరు మండలము మట్టపర్రు గ్రామ పంచాయితీ బొల్లేటి గుంట హరిజన పేటలో కమ్యూనిటీ హాలు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలంలోని కేతవరం గ్రామంలో యిండ్లు లేని నిరు పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయవలసిందిగా ఆ గ్రామ సర్పంచ్ అనేక పర్యాయములు దరఖాస్తు చేసినప్పటికీ, స్థలాలు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

గుంటూరు జిల్లా కొల్లూరు మండలం చింతర్లంక గ్రామ హరిజన, యితర వెనుక బడిన యిండ్లు, స్థలాలు లేని నిరుపేదలకు యిండ్ల స్థలాలు కేటాయించవలసిందిగా ఎన్ని విజ్ఞప్తులు చేసిననూ, వారికి యిండ్ల స్థలాలు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

గుంటూరు జిల్లా కొల్లూరు గ్రామనివాసి కుర్రా భాస్కరరావు కుమారుడు కుర్రా రాంబాబు 26-7-93వ తేదీన హైదరాబాద్‌కు సమీపంలోని అబ్దుల్లాపూర్ మెట్ వద్ద లారీ యాక్సిడెంట్‌లో మరణించగా, ఏ విధమైన ఆధారములేని కడు పేదరాలైన అతని భార్య శ్రీమతి కుర్రా రాణి తన యిద్దరు పిల్లలకు, తనకు పోషణార్థం వైధవ్య పెన్షన్ మంజూరు కొరకు అనేక సార్లు విజ్ఞప్తులు చేసినా, ఆమెకు పెన్షన్ మంజూరు చేయ నందుకు నిరసనగా.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

In protest against the non-utilisation of the Government grants made by the Central Government to the State Government for the sake of Social-Welfare schemes.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

In protest of not even attempting to stem the atrocities on girls in the Social Welfare Hostels in Andhra Pradesh.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

For failing to take action of substance on those who are responsible in seeing that welfare measures do not reach the targeted sections of society.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

For not preventing Child Abuse in the Social Welfare Hostels in the State.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

In protest of not arresting the dishonest practices that have steadely crept into the Social Welfare Department.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

Protesting the failure of timely payment of sanctioned scholarships to the weeker sections in Andhra Pradesh.

Sri C. Vittal Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

మెదక్ జిల్లా గజివెళి మండలము గ్రామా పిడిచెడులో శ్రీ నర్సింహారెడ్డి మాజీ అధ్యక్షుడు (మండల) గారి హరిజన పేరిట లభించిన సర్ ప్లస్ భూమి తమరి భూములలో వేసుకొనడం మరియు డి.ఆర్.డి.ఎ. నిధులు గొర్రెల నిధులు అపహరించినప్పటికిని వారిపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri P. Indra Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలోని బలహీనవర్గాల యొక్క ఇండ్ల స్థలముల కోసం - భూమి కొనుగోలు చేయుటకు వనరుల కేటాయించనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఉంటే ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచనందుకు;

Sri D. Raja Gopal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలో హరిజనులకు కేటాయించిన యిండ్ల స్థలాలు పూడ్చడానికి ఎటువంటి గ్రాంటులు మంజూరు చేయనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలములో చింత దిబ్బ పంచాయతి హరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం నిమిత్తం ప్రతిపాదనలు హైదరాబాదులో యింత వరకు పంపించనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

పోడూరు మండలము జగన్నాథపురం గ్రామము హరిజనులకు, బలహీనవర్గాలకు పట్టాలు యిచ్చిన యిండ్ల స్థలములు లోతట్టులో ఉన్నందున మట్టి పూడికకు గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

యలమంచిలి మండలము చింతదిబ్బ పంచాయితీ హరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మించడానికి చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీం పటన్ నియోజకవర్గంలోని కాలేజి, హైస్కూల్ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు సకాలములో చెల్లించనందుకు నిరసనగా.

Sri K. Yerrannaidu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లా నరసన్న పేట బాలికల (షెడ్యూల్ కులాలు) జూనియర్ కళాశాల శంఖుస్థాపన జరిగి, నిధులు కేటాయించి పనులు ప్రారంభించనందుకు.

Sri K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపటన్ నియోజకవర్గంలోని హాస్టల్స్ వార్డెన్లు స్థానిక హాస్టల్స్‌లో ఉండి విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టనందుకు నిరసనగా.

Sri A. Narendra:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

For not opening B.C. Hostels in Jallapur, Mandoddi, Konkal, Manopad in Alampur Constituency.

Sri P. Indra Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలో, రూలు ఆఫ్ రిజర్వేషన్ సమర్థవంతంగా అమలు చేయుటకు సిబ్బందిని నియమించుటకు వనరులు కేటాయించనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

గ్రామీణ బలహీనవర్గాల ఇండ్ల పథకము ఖర్చు పెంచుటకు అదనంగా వనరులు కేటాయించనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలో పెండింగులో ఉన్న అర్బన్ హౌసింగ్ కార్యక్రమం పూర్తి చేయుటకు వనరులు కేటాయించనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

గిరిజనులకు, ప్రత్యేక ఉపాధి పథకాల కోసం వనరులను కేటాయించనందులకు నిరసనగా.

Sri N. Anjaneyulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

హరిజన గిరిజన తదితర బలహీనవర్గాలపై జరుగుతున్న సాంఘిక దురాచారాలను అరికట్టుటలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

In protest against the rule of reservations is not implementing in all the educational Colleges in State.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

ఎల్లారెడ్డి నియోజకవర్గము యందు అదనముగ సాంఘిక సంక్షేమశాఖ కావలసినన్ని విద్యార్థి వసతి గృహములు ఏర్పాటుకు తగిన నిధులు కేటాయించనందుకు నిరసనగా;

Sri K. Yerran Naidu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలో వృద్ధాప్య, విడో, వ్యవసాయ కూలీ పెన్షన్లు సక్రమంగా ఎక్కువ మొత్తాదులో అర్హులైన వారందరికి మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

హరిజనులకు, బలహీన వర్గాలకు ఇండ్ల స్థలములు కేటాయించుటకు సరియైన వ్యయం మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

కులాంతర వివాహములను చేసుకునేవారికి తగిన ప్రోత్సాహకాలను ఇవ్వనందుకు నిరసనగా.

Sri M. Narsimhulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా, బలహీనవర్గాలకు ఇండ్ల స్థలాలు ఇప్పించుటలో జాప్యం చేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

అర్హులైన వృద్ధులందరికీ వృద్ధాప్య పింఛనులు ఇవ్వనందుకు నిరసనగా.

Dr. S. Venugopala Chary:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

For not providing safe and adequate hostel facilities to boys and girls to serve the needs of students from the Scheduled Tribes in Andhra Pradesh.

Sri C. Mutyam Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

ఎస్.సి.లపై జరిగే అత్యాచారాలను విచారించేందుకు ఉద్దేశించబడిన సంచార న్యాయ స్థానాలకు తగిన వాహనాలను మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri T. Penchalaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

For not providing adequate hostel facility for students both boys and girls of the Scheduled Tribes.

Sri G. Muddukrishnama Naidu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

ప్రభుత్వంచే గుర్తించబడిన మిగులు భూములను పేదలకు పంపిణీ చేయుటలో సక్రమంగా వ్యవహరించనందుకు నిరసనగా.

Sri D. Chinnamallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 573,16,87,000/- for Social Welfare by Rs. 100/-

వెనుకబడిన కులాల విద్యార్థులకు స్కాలర్‌షిప్ హాస్టల్ వసతులలో అదే విధంగా దారిద్ర్య రేఖకు దిగువ కల పేదవారికి ఆర్థిక సహాయ మందించటములో, ఎస్.సి., యస్.టి.ల మాదిరి కాక ఆంక్షలు విధించుచున్న దానిని తొలగించబడనందుకు నిరసనగా.

DEMAND NO. XXV - TRIBAL WELFARE - Rs. 160,16,58,000/-

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 160,16,58,000/- for Tribal Welfare by Rs. 100/-

Protesting the serving of sub standard food in the tribal welfare hostels in the State.

To reduce the allotment of Rs. 160,16,58,000/- for Tribal Welfare by Rs. 100/-

For allowing dishonest practices to effect the services intended for tribals drastically in the state of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 160,16,58,000/- for Tribal Welfare by Rs. 100/-

For allowing poisonous reptiles to have a free run of the tribal welfare hostels in the State.

Sri A. Narendra:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 160,16,58,000/- for Tribal Welfare by Rs. 100/-

In protest against the non-implementation of tribal-welfare schemes in the Agnecy Areas of the State.

Sri K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 160,16,58,000/- for Tribal Welfare by Rs. 100/-

ఇబ్రహీంపటన్ నియోజకవర్గములో గిరిజనులకు చదవడానికి హాస్టల్ వసతి కల్పించనందుకు నిరసనగా:

Sri R. Satyanarayana:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 160,16,58,000/- for Tribal Welfare by Rs. 100/-

విశాఖ జిల్లా మాడుగులలో గిరిజన సంస్థ బ్రాంచ్ ఆఫీసు ఏర్పాటు చేయనందుకు నిరసనగా:

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 160,16,58,000/- for Tribal Welfare by Rs. 100/-

ఇందుర్తి నియోజకవర్గములోని లంబాడ గిరిజన ప్రజలకు ప్రత్యేక రోడ్లు, పక్కా ఇండ్లు, బావులు, మోటార్లు, మంచినీటి పథకాలు, పాఠశాలలు, ఉపాధ్యాయులు లాంటి ప్రత్యేక పనులు చేపట్టబడలేనందుకు నిరసనగా:

DEMAND NO. XXV - TRIBAL SUB-PLAN - Rs. 85,92,27,000/-

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 85,92,27,000/- for Tribal Sub-Plan by Rs. 100/-

For shifting the stress from Tribal Development to luxuries of the department personnel in the I.T.D.A.'s of the State.

To reduce the allotment of Rs. 85,92,27,000/- for Tribal Sub-Plan by Rs. 100/-

For failing to provide even basic necessities like drinking water in the Tribal Sub-Plan areas of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 85,92,27,000/- for Tribal Sub-Plan by Rs. 100/-

In protest of the shoddy work in the provision of Irrigation wells in the Tribals Sub-Plan area of the Vijayanagaram District.

Sri R. Satyanarayana:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 85,92,27,000/- for Tribal Sub-Plan by Rs. 100/-

విశాఖ జిల్లా మాడుగుల నియోజకవర్గములో గల అనేక గిరిజన శివారుల గ్రామములకు విద్యుదీకరణలకు నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri N. Raji Reddy:- Sir I beg to move.

To reduce the allotment of Rs. 85,92,27,000/- for Tribal Sub-Plan by Rs. 100/-

ఐ.టి.డి.ఏ. ద్వారా రాష్ట్రంలో షెడ్యూలు తెగల వారి అభివృద్ధికి తగు చర్యలు గైకొననందుకు నిరసనగా.

Sri M. Narsimhulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 85,92,27,000/- for Tribal Sub-Plan by Rs. 100/-

ఏజన్సీ ప్రాంతాలలో గిరిజనులు సేకరించే అటవీ ఉప ఉత్పత్తులైన చింతపండు, చీపుర్లు, విప్పపువ్వు, జిగురు మొదలగు వాటికి గిరిజన సహకార సంస్థ తక్కువ ధరలను చెల్లిస్తున్నందుకు నిరసనగా.

DEMAND NO. XXVII - WOMEN AND CHILD WELFARE-Rs.94,34,53,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

ఆంధ్రప్రదేశ్‌లోని బాలభవన్/బాలకేంద్రాల సిబ్బంది జీతభత్యములను పెంచుతూ, వారికి 1986వ సంవత్సరపు వేతన స్కేళ్లను వర్తింపజేస్తూ 20-3-93వ తేదీతో జీ.ఓ. ఆర్.టి. నంబర్ 583 విడుదల చేసి సంవత్సరం గడిచినప్పటికీ, ఆ జీఓను అమలు జరుప నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

రాష్ట్రంలో అంగన్‌వాడీ వర్కర్లకు సూపర్‌వైజర్లుగా పదోన్నతి కొరకు పరీక్షలు నిర్వహించవలసిందిగా అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ, పరీక్షలు నిర్వహించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

రాష్ట్రంలో అంగన్ వాడీ వర్కర్లకు ప్రతినెలా సక్రమంగా జీతాలివ్వనందుకు నిరసనగా.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

In protest of the total neglect of the Telugu Bala - Mahila Pranganams in the state of Andhra Pradesh.

Sri K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

రాష్ట్రంలోని శిశుసంక్షేమార్థము పని చేయుచున్న సిబ్బందికి పెరుగుచున్న ధరలకు అనుగుణంగా వేతనములు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గము కందుకూర్ మండలములోని పెర్నగూడెం, లేమూరి గ్రామాలలో మహిళలకు మురుగు దొడ్లు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములోని కందుకూర్ మహేశ్వర మండలాలకు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు విస్తృత పరచనందుకు నిరసనగా.

Sri P. Indra Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

రాష్ట్రంలోని, మహిళాప్రాంగణాల్లో మొక్కల నిర్వహణ కోసం వనరులను కేటాయించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

మహిళా సంక్షేమం కోసం అదనంగా వనరులను కేటాయించనందులకు నిరసనగా.

Dr. S. Venugopala Chary:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

రాష్ట్రంలోని స్త్రీల, బాల-బాలికల జనాభాకు అవసరాలకు తగినట్లుగా, వారి సమస్యలను తీర్చడానికి సరిపడేట్లుగా నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri M. Narsimhulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 94,34,53,000/- for Women and Child Welfare by Rs. 100/-

For not provinding an adequate number of working Womens Hostels in Andhra Pradesh.

1994-95 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXX - సహకారం

అభ్యర్థన నెం. XXXI - వ్యవసాయం

అభ్యర్థన నెం. XLVIII - పౌరసరఫరాల నిర్వహణ

అభ్యర్థన నెం. XXXIV - అడవులు

అభ్యర్థన నెం. XXXII - పశు సంవర్థక,పాడి పరిశ్రమాభివృద్ధి

అభ్యర్థన నెం. XXXIII - మత్స్యాగారములుపై చర్చ

శ్రీ పి. కనకసుందరరావు (తాడేపల్లి గూడెం):- అధ్యక్షా, ఈ రోజు వ్యవసాయం సివిల్ సప్లయిస్, అనిమల్ హస్బెండరీ ఈ డిమాండులపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు అర్పించుకొంటున్నాను.

(డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానము వహించారు)

మన రాష్ట్రములో ప్రధానమైనది వ్యవసాయం, నూటికి డెబ్బై శాతం మంది వ్యవసాయం పై ఆధారపడి ఉంటే ఈ ప్రభుత్వం రాను, రాను బడ్జెటు కేటాయింపులలో కోట్లాది రూపాయలు తగ్గించుకొంటూ వస్తున్నది. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. అలాగే ప్రజాశికా కేటాయింపులలో కేంద్ర ప్రభుత్వం రాను రాను తగ్గించుకొంటూ వస్తోంది, అలాగే నూతన ఆర్థిక విధానంలో ఎక్కడా వ్యవసాయం గురించి మాట్లాడలేదు. 1992-93వ సంవత్సరానికి 217.16 కోట్ల రూపాయలు కేటాయించితే ఆ మొదటి సంవత్సరం 1993-94వ సంవత్సరంలో 163.59 కోట్లు కేటాయించారు. 1994-95కి వచ్చే సరికి ఇంకా తగ్గించారు అది 142.44 కోట్లు. ఈ విధంగా చూస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్నది. రైతులను ఆదుకొనే పరిస్థితిలో లేరు, రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నది. ఎరువుల ధరలను నూటికినూరు శాతం పెంచారు. ఇది చాలా దురదృష్టకరమైనది. పంట ఉద్దేశమప్పుడు కాంప్లెక్స్ ఎరువులు కావాలి రైతులు వీటిని నాటేటప్పుడు ఉపయోగిస్తారు. అప్పుడు అవి బజారులో దొరకవు. అలాగే కోత వచ్చే హార్వెస్టు టైములో నైట్రేట్ ఎరువులు కావాలి, అవి అప్పుడు సప్లయి చేస్తారు మిగతా

సమయంలో సప్లయి చేయరు, ఈ విధంగా రైతుని చాలా ఇబ్బంది పెడుతున్నారు, అన్యాయం చేస్తున్నారు. అలాగే అమెరికాలో ఎరువులపై సబ్సిడీ 50 శాతం ఇస్తున్నారు, యూరప్‌లో 40 శాతం సబ్సిడీ ఇస్తున్నారు అలాగే జపాన్‌లో చూస్తే ఈ సబ్సిడీ చాలా అధికంగా ఇస్తున్నారు. మన రాష్ట్రంలో చాలా విచారకరమైన విషయం 5 శాతం మాత్రమే ఇస్తున్నారు, ముదక మాట మాట్లాడకూడదు కానీ మాట్లాడవచ్చో లేదో కాని సముద్రంలో కాకి రెట్ట అన్న సామెతలాగా అంత తక్కువగా ఇస్తున్నారు, ఇది చాలా దురదృష్టకరమైన విషయం. ఈ సబ్సిడీ పర్సంటేజీని 20 శాతంకి పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను పురుగుమందులకే కేంద్ర ప్రభుత్వం ఈ మధ్య 10 శాతం పెంచింది, శస్యరక్షణ. ఆదుకోకపోతే రైతులు పంటలు పండించాలంటే మీకు తెలియనిది కాదు అనేక రకాలైన తెగుళ్ళు వస్తాయి పంటలకు, కాబట్టి పురుగుల మందులు వాడాలి లేకపోతే నష్టాలు వాటిల్లుతాయి. మీరు వీటి ధరలు కూడా పెంచుతున్నారు ఇదివరకు రైతు దేశానికి వెన్నెముక అన్నారు కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వెన్నెముకను విరుస్తోంది, వెన్నుపోటు పొడుస్తోంది, ఇది చాలా దురదృష్టకరం అధ్యక్షా. ఇక ఈ ఎరువులు బజారులో బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారు, అలాగే కల్తీఎరువులు అమ్ముతున్నారు. ఈ ప్రభుత్వం బజారులో దానిని అరికట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. గుంటూరులో ఈ పురుగుమందులు డూప్లికేట్ తయారౌతున్నాయి, దానిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. అలాగే ఆహారోత్పత్తి గణనీయంగా తగ్గిపోతోంది. లెఖ్ఖలు చూసినట్లయితే 1989-90 లో 127.7 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి ఉంటే 1990-91 వచ్చేసరికి అది 120.30 లక్షలకు దిగుబడి తగ్గిపోయింది. అలాగే 1991-92వ సంవత్సరంలో 117.5 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గిపోయింది. 1992-93లో 116.58 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గిపోయింది. ఆహారోత్పత్తులలో లక్షల, కోట్ల మెట్రిక్ టన్నులు తగ్గిపోతోంది. మన రాష్ట్రంలో వ్యవసాయం అతికీలకమైంది. కానీ ఇది రాను రాను గణనీయంగా తగ్గిపోతోంది. 1989-90లో 99.50 లక్షల మెట్రిక్ టన్నులు వుంటే, 1990-91లో 96.54 లక్షల మెట్రిక్ టన్నులు వుంది, అలాగే 1991-92లో 92.49 లక్షల మెట్రిక్ టన్నులకు వచ్చింది. 1992-93లో 87.92 లక్షల మెట్రిక్ టన్నులు వుంది. ఇలా తగ్గిపోతూ వస్తున్నది. ఒకవైపు ఈ విధంగా ఆహారోత్పత్తుల దిగుబడి తగ్గిపోతూ వుంటే మరోవైపు జనాభా పెరుగుతూ వుంది. ఇది చాలా విచారకరం. అంతేగాక రైతులకు గిట్టుబాటు ధర కూడా లభ్యం కావడం లేదు. ఇక పారిశ్రామిక విషయాలకు వస్తే ఒక గుండుసూది తయారు చేయడంలో వారెంత కష్టపడి పని చేసినా గిట్టుబాటు ధరలు ఆ కార్మికులకు రావడం లేదు. ఇక పొగాకు విషయంలో కూడా రేటు తగ్గిపోయింది. ప్రత్తి విషయంలో కూడా ఖర్చు ఎక్కువ రాబడి తక్కువగా వుంటోంది. ఈ విధంగా రైతులు దీనాతిదీనమైన స్థితిలో వున్నారు. ఈ కాంగ్రెసు ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకు అమ్ముడు పోతున్నది. ఆ విషయం మీకు తెలియనిది కాదు. ఎరువుల విషయంలో కూడా సబ్సిడీలు యివ్వకుండా పారిశ్రామికవేత్తలకు ఈ ప్రభుత్వం తొత్తులుగా వుంది. ఈ విషయం నేను సభాముఖంగా చెపుతున్నాను. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను, గత ప్రభుత్వం రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకున్నది. అందుకోసం అగ్రికల్చర్‌కు విద్యుత్ హార్స్ పవర్ ఒకటికి 50 రూపాయలు అని స్లాబ్ సిస్టం పెట్టడం జరిగింది. రామారావుగారు

చేశారు. అలాగే కోపరేటివ్ లోన్సులో అయిదున్నర శాతం రిబేట్ యిచ్చారు. అలాగే రైతులను ఆదుకునే నిమిత్తం - వికాసపత్రాలు పెట్టారు. లక్షలాది ఎకరాలలో వ్యవసాయ దారులకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ యివ్వడం జరిగింది. 1986లో వరదలు వస్తే, మా జిల్లా పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలలోనూ పంటలు పోయి, డ్రైనేజ్, ఇరిగేషన్ సిస్టం పూర్తిగా పాడైతే, 20 రోజుల్లోకి వచ్చిన పంటను పాడవకుండ ఆదుకుని, రబీ పంటకు వెంటనే నీరు సప్లై చేశారు. ఆ విధంగా మొత్తం గోదావరి జిల్లాలలో రబీ పంట వేయడానికి తోడ్పడి రైతాంగాన్ని ఆదుకున్నారు. ఆ కాలంలో గ్రామాలలోని రైతాంగం గ్రామం పెద్దల వద్దకూ, గ్రామ పెద్దలు ఎం.ఎల్.ఏ.ల వద్దకూ, ఎం.ఎల్.ఏ.లు మినిష్టరు ద్వారా సి.యం. వద్దకూ వచ్చి తమ సమస్యలు పరిష్కారం చేసుకునేవారు అప్పుడు అప్లికేషన్ అక్కర లేకుండా మొత్తం అందరికీ పొలాలకు దాళ్వా పంటకు నీరు యివ్వడం జరిగింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చింది. మళ్లీ పాత పద్ధతే వచ్చింది. అధ్యక్షా మిమ్మల్ని అధ్యక్షా, అధ్యక్షా అని చెప్పకపోతే మీకూ, ఈ ప్రభుత్వానికి చెప్పే అవకాశం లేదు. ఈ సంవత్సరం మా జిల్లాల్లో రెండో పంట వేయడానికి నీరు యివ్వమని అడిగితే, రెండో పంటకావాలంటే అప్లికేషన్స్ యివ్వాలి. కొంతమందికే యిస్తాం, పూర్తిగా అందరికీ యివ్వలేమంటే మేము పోట్లాడి కలెక్టరుగారితో మీటింగు పెడితే మీటింగుకు ఒక్క టి.డి.పి. వారు మాత్రమే హాజరయ్యారు. అందులో డిపార్టుమెంటు వారు గోదావరిలో పూర్తిగా నీరు లేదు అన్నారు. కనుక సాగు చేయడానికి వీలు లేదన్నారు. ఇదివరకు ఎన్.టి.ఆర్. ప్రభుత్వంలో మొత్తం అందరికీ నీరు రెండో పంటకు కూడా యిచ్చారు. యిప్పుడు మరల కుంభకోణం మొదలు పెట్టారు. యిలా చేస్తే ప్రజలు ఊరుకోరు, వారు ఊరుకున్నా మేము ఊరుకోము. ప్రజలూ ఊరుకోరు వారు తిరుగుబాటు చేస్తారు. మిమ్మల్ని, మీ పనులను హర్షించరు. ఆ విధంగా మేము దెబ్బలాడి ఈ సంవత్సరం దాళ్వాపంటకు కలెక్టరు నుండి పర్మిషను తెచ్చుకున్నాం. వారు చాలా మంచి వారు. వారి నుండి క్లియరెన్స్ తెచ్చుకున్నాం. ప్రపంచ బ్యాంకు నుంచి యిన్ని కోట్ల రూపాయల రుణం తెచ్చాం, అన్ని కోట్ల రూపాయలు తెచ్చాము అని డబ్బాలు కొట్టుకుంటున్నారు. అప్పుచేసి ప్రపంచ బ్యాంకు నిధులు తెచ్చి, అప్పుచేసి పప్పుకూడు పెట్టడం కాదు. నా నియోజకవర్గం తాడేపల్లి గూడెం. అలాగే ఉంగుటూరు నియోజక వర్గం కూడా కలిసి వుంది. ఈ ప్రపంచ బ్యాంకు నిధులతో వాకలపల్లి డ్రైన్స్ 19.5 కి.మీ. త్రవ్వడం జరిగింది. కానీ 19 కి.మీ. కాకుండా 25, 24.5 కి.మీ. త్రవ్వవలసి వుంది. ప్లానింగు బోర్డులో నేను దెబ్బలాడిన తరువాత ....

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్. గోదావరికి కుడి గట్టున వారు, ఎడమ గట్టున మేము వున్నాము. వారు వెస్ట్రన్ డెల్టా. నేను సెంట్రల్ డెల్టాలో వున్నాం. వారు ఈ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని అన్నారు. ఈ రెండవ పంటకు లంచాలు యివ్వాలని, అంటున్నారు. ఇది సత్యదూరం. ఈ సంవత్సరం మనం సైక్లోన్ ఎమర్జన్సీ రిపేర్స్ కోసం ఖర్చు పెట్టడం జరిగింది. గోదావరి డెల్టా క్రింద రాష్ట్రంలో ధవళేశ్వరం వద్ద 10 లక్షల ఎకరాలకు బ్లై వే అఫ్ ప్రాపర్ మేనేజ్మెంటాఫ్

హౌస్, జ్యుడీషియస్ వే ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ వాటర్ ద్వారా మనం నీరు సప్లై చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అదీ 10 లక్షల ఎకరాలకు ఒకేసారి బ్లాంక్ ఆర్డరు ఇవ్వడం జరిగింది. కానీ పీస్‌మీల్‌గా కాదు. లేదా లంచాలు తీసుకుని చేయడం జరగడం లేదు. దయచేసి కరప్షన్ కాదు. ఆ మాట మీరు అనవద్దు. కొంతమందికి కాదు. మొత్తం అందరికీ ఇచ్చాము. ఎక్కడైనా కొన్ని వై. వ్యాంచెస్ ఉంటే యాక్షన్ వదలి వేద్దాం అనుకున్నాం. కానీ తరువాత అది కూడా పూర్తి చేయడం జరిగింది. దాని పర్యవసానం మనం ఈ రోజు పడుతున్నాం. రావలసిన ఇన్‌ఫ్లోస్ రాకపోవడం వల్ల చాలా కష్టపడి ఏదో ఒకరంగా వాటికి నీటిని సరఫరా చేయడానికి అహోరాత్రులూ కృషి చేస్తున్నాం. దేవుడి దయవల్ల రెండో పంట కూడా చక్కగా ఈ సంవత్సరం పండించగలిగే అవకాశం ఉంది. ఇది నిజం.

శ్రీ పి. కనక సుందరరావు:- మినిస్టరుగారు చెప్పారు. వారికి నాకూ చాలా స్నేహం ఉంది. నేను సత్యమే చెపుతున్నాను అవాస్తవం వారిది. కలెక్టరుగారు అబ్జెక్ట్ చేస్తే నేను మా జిల్లాలో మీటింగు పెట్టి దెబ్బలాడడం జరిగిందా లేదా? వారినే అడగండి. ఫ్రీగా ఇస్తాం అని అంటున్నారు. వారు చెప్పేది తప్పు. నేను ఛాలెంజి చేస్తాను. సభాముఖంగా నేను సత్యమే చెపుతున్నాను. మినిస్టరుగారు అసత్యం చెపుతున్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు.- కనక సుందరరావుగారు ఎవరో కాదండి. మా ఊరి వారు. మా ఊరి అల్లుడు. వారికి నన్ను అనే స్వతంత్రం ఉంది. కానీ ఒక ఫ్యాక్ట్ ఏమిటంటే హై బ్యాంక్స్‌లో నీరు ఎక్కదు ....

12.50 మ. శ్రీ పి. కనక సుందరరావు.- మీరు నీరు ఫ్రీగా ఇస్తాం అంటున్నారు. మేము కలెక్టరుగారి దగ్గర దెబ్బలాడితే మాకు ఇచ్చారు.

అధ్యక్షా, ప్రపంచ బ్యాంకు ఋణం తీసుకొని అప్పుచేసి పప్పుకూడు పెడితే ఎట్లా? మాటికి నూరు శాతం పైగా ఎక్సెస్ టెండర్లు వేసి ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టడం జరిగింది. నా నియోజకవర్గంలో తోకలపల్లి డ్రైను 19.5 కిలోమీటర్లు త్రవ్వడం జరిగింది. అది 24.5 కిలోమీటర్లు త్రవ్వాలి. ఎక్కడైనా కాలువ మొట్టమొదట సన్నగా ఉండి చివరకు వెళ్లేటప్పటికి వెడల్పు రావాలి. ఇరిగేషన్ సిస్టంలో పంటల కాల్వలు అయితే మొదట వెడల్పుగా ఉండి తరువాత సన్నగా అవ్వాలి. మా నియోజకవర్గంలో వరల్డు బ్యాంకు శాంక్షన్‌తో వాకలపల్లి డ్రైనును 36 మీటర్లు వెడల్పు త్రవ్వి వాకలపల్లి నుంచి 18 మీటర్లు త్రవ్వుతాము అన్నారు. మేము అబ్జెక్షన్ పెట్టాము. ఏదైనా డ్రైను ముందు సన్నగా ఉన్న తరువాత చివరికి వచ్చేటప్పటికి వెడల్పు కావాలి. మీరు చేసేది చాలా అన్యాయం అక్కడి వరకు 36 మీటర్లు త్రవ్వి అక్కడ నుంచి 18 మీటర్లు త్రవ్వడము ఏమిటి అని మేము దెబ్బలాడాము. వరి మొక్కను నిలువైన వేసి కోయాలా. స్పెషల్ కమిటీ వచ్చింది. అక్కడ 5 మీటర్లు సరిపోతుంది అన్నారు. సాయంపాలెం - పాదలపల్లి గ్రామాల నుంచి కలసి ఇంకా క్రిందకు త్రవ్వాలి. త్రవ్వకుండా అక్కడ క్లోజ్ చేసినారు. ప్రతి ప్లానింగు బోర్డు

మీటింగులో 2 సంవత్సరాల నుంచి నేను చెబుతున్నాను. ఇదివరకు అసెంబ్లీలో కూడా ధర్నా చేసినాను. పై గ్రామాలైన వాటి మురుగు వెళ్ళిపోయిన తరువాత తోకలపల్లి, చినేపల్లి, ఆముదాలపల్లి, చామలి పెద ఇంద్రకొలను ఆ గ్రామాలు మునిగిపోవడం జరుగుతుంది. ఈ మురుగు ఒకసారి వెళ్ళిన తరువాత క్రిందకు పైలట్ ఛానల్ చూపించాలి. మళ్ళీ ఈ మధ్యనే ఇంకో ఇష్యూ చేశారు పైలెట్ ఛానల్ త్రవ్వకూడదు. కొల్లేరులేక్ క్రింద ఉంది. చెరువుల క్రింద అయిపోయింది కొల్లేరు అంతా. పైలెట్ చానల్ త్రవ్వకపోతే ఈ మురుగు ఎక్కడికి వెళుతుంది. మొన్న ప్లానింగు బోర్డు మీటింగులో శ్రీ ఎం. నరసింహారెడ్డిగారు, కలక్టరుగారికి చెప్పడం జరిగింది దీనిని పరిశీలించండని చెప్పారు. ఈ వరల్డు బ్యాంకు నుంచి డబ్బు అప్పుచేసి పప్పుకూడు తినడం అయినది నేను చెప్పక తప్పదు. ఇంతవరకు రాష్ట్రానికి 50 శాతం ఆదాయం వస్తుంది. ఇప్పుడు 30 శాతానికి తగ్గిపోయింది. ఈ అగ్రికల్చర్ డిపార్టుమెంటులో చాలా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. జె.డి. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి అన్నీ భర్తీ చేయాలి. సబ్సిడీలు రైతుకు సక్రమంగా అందడంలేదు ఈ ప్రభుత్వంలో. దీనికి తార్కాణం గుంటూరులో జె.డి. కుంభకోణం అని చెప్పి పేపర్లో వచ్చింది. ఇదివరకు కర్షక పరిషత్తు మా హయంలో పెడితే తాటాకులు కట్టారు. ఈ ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధి బోర్డు అని ఈ మధ్యనే పెట్టింది. ఇది మాజీలకు పదవులు ఇచ్చేదానికేనా లేకపోతే దీని ఉద్దేశ్యం ఏమిటి. డంకెల్ ప్రతిపాదన దేశ రైతాంగానికి గొడ్డలి పెట్టు. మనకు నోరు ఉంది మనకు జబ్బుచేస్తే మనం ఆసుపత్రికి వెళుతున్నాము. మనకు సరిపడా ఆసుపత్రులు లేవు. అలాగే పశువులకు నోరులేదు. వాటి సంగతి చూడవలసిన అగత్యం మనకు ఉంది. ప్రతి గ్రామానికి ఆసుపత్రి కావాలి. ఆసుపత్రుల సంఖ్య పెంచాలి. అలాగే యానిమల్ హజ్బెండరీ యూనివర్సిటీ కావాలి. అలాగే పశు సంపద నానాటికి తగ్గిపోతుంది. ఇదివరకు మేకల సంఖ్య ఒక కోటి ఉంటే ఇప్పుడు వాటి సంఖ్య 50 లక్షలకు పడిపోయింది. ఆసుపత్రులు ఉన్నాయి. డాక్టర్లు లేరు, మందులు లేవు మనం మనుషులం కాబట్టి మానవత్వం ఉంటే పశువులను మనం ఆదుకోవాలి. ఆసుపత్రులలో మందులు వచ్చేటట్లు చేయాలి. ఆసుపత్రులు పెంచాలి. అలాగే డైరీలో కోట్లాది రూపాయలు రైతులకు బాకీలు ఉన్నాయి. ఈ రోజు రైతులకు పాల మీద సైడు ఇన్కం వస్తుంది. ఈ రోజు పిల్లలకు సైతం పాలు పట్టకుండా డైరీలకు పాలు పోస్తూ ఉంటే ఆ డబ్బును మింగేసి కోట్లాది రూపాయలు రైతాంగానికి ఇవ్వవలసి ఉంది. మీ ద్వారా త్వరగా ఆ బకాయిలు చెల్లించమని కోరుతున్నాను. డైరీలో కుంభకోణాలు వెన్న అమ్ముకోవటం, నెయ్యి అమ్ముకోవటం, పాలు అమ్ముకోవటం. శ్రీ ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కిలో 2 రూపాయలు చొప్పున కార్డుపైన 25 కేజీలు అమ్మడం జరిగింది. ఈ ప్రభుత్వంలో ముగ్గురు ముఖ్య మంత్రులు మారినారు. 190 పైసలకు కిలో బియ్యం ఇస్తామన్నారు. పూర్తిగా 25 కేజీలు కార్డు మీద ఇస్తున్నారా అని నేను అడుగుతున్నాను. దొంగ కార్డుల పేరుతో ఎన్నో కార్డులు తగ్గించారు. ఈనాడు ఇంకా ఎన్నో కార్డులు ఇవ్వాలి. ఈ బియ్యానికే కాదు ఆసుపత్రులకు కూడా కార్డుల వలన ఉపయోగం ఉంది. అలాగే 4.50 రూపాయలకు కిలో బియ్యం బయట అమ్ముతామని అన్నారు. 4.50 రూపాయలకు బయట ఇస్తున్నారా అని

నేను అడుగుతున్నాను. పామ్‌ఆయిల్ గ్రామాల్లో ఇవ్వడం లేదు కోఆపరేటివ్ డిపార్టుమెంటులో 5 1/2 రిబేటు ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 3 1/2 శాతం రిబేటు చేసినారు. ప్రస్తుతానికి ఏమి చేయడం లేదు. కోఆపరేటివ్ సొసైటీలలో నామినేషన్ పద్ధతిన దొడ్డి దారిని ప్రవేశపెట్టి చైర్మన్ పదవి హస్తగతం చేసుకొనేదానికి ఇది చాలా అవినీతిగా ఉంటుంది. ఇన్యూరెన్సును గ్రామాల్లో ప్రజల వద్దకు తీసుకురావాలి. ఆ గ్రామ ప్రజలకు సర్వే నెంబరు ప్రకారం ఇస్తే ఇంకా బాగుంటుంది. అలాగే నోషనల్ ఫార్మ్సు బాగా పెంచాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీ కనక సుందరరావుగారు దయచేసి కూర్చోండి.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- అధ్యక్షా, ఈనాటి పద్దుల్లో వ్యవసాయం, పశు సంపద అనేది చాలా ముఖ్యమైనటువంటి అంశం. రాష్ట్రంలో 1993 జనాభా లెక్కల ప్రకారం ఆవులు, ఎద్దులు, గేదెలు, దున్నలు మొదలగు వాటి జనాభా 2 కోట్ల వరకు ఉన్నాయి. గొర్రెలు 76 లక్షల 60 వేల దాకా, మేకలు 43 లక్షల 13 వేల దాకా ఉంటుంది. పాల ఉత్పత్తిలో మన రాష్ట్రం అంతవరకు 5 వ స్థానంలో ఉంటే ఇప్పుడు 8వ స్థానానికి పడిపోయింది. వాస్తవానికి పాల ఉత్పత్తి పరిమాణం సంవత్సరానికి సగటున ఆవుకు అయితే 2,540 లీటర్లు పాలు ఇవ్వవలసి ఉంటుంది. ఆవు రోజుకు 8 నుంచి 10 లీటర్లు గేదకు అయితే 6 నుంచి 7 లీటర్లు. ఇప్పుడు మనకు ఇస్తున్న ఆవు రోజుకు 1 లీటరు నుంచి 1 1/2 లీటరు వరకు, గేదె 2 లీటర్లు నుంచి 2 1/2 లీటర్లు వరకు ఇస్తున్నాయి. పైగా సంవత్సరంలో 10 నెలలు పాలు ఇవ్వాలి ఆవుకాని గేదె కాని ఆరోగ్యకరానికి లక్షణానికి నిదర్శనం. దురదృష్టం ఏమంటే ఈ రకంగా ఇవ్వడంలేదు. ఈనిపోయిన తరువాత మళ్ళీ ఈనడం పాలు ఇవ్వడం అలాంటిది కూడా ఏమీ జరగడం లేదు. శాస్త్రజ్ఞుల లెక్క ప్రకారం ఒక సంవత్సరంలో అది కట్టాలి ఈనాలి. కాని పోషణ లేక 3, 4 సంవత్సరాలు పడుతున్నది. తొలి ఈత కావాలంటే దీనికి కావాలసిన చల్లని వాతావరణం కావాలి. సచ్చిమేత రోజుకు కనీసం 30 కేజీలనుండి 50 కేజీల వరకు కావలసి ఉంటుందని చెబుతున్నారు. పాలు మనకు పుష్టికరమైన ఆహారం. పంజాబు, హర్యానా ప్రాంతాలలో రోజుకు 665 గ్రాములు వాడుతున్నారు. మన దగ్గర 150 నుంచి 180
1.00 మ గ్రాములు వాడుతున్నారు. హర్యానా, పంజాబులో సగటు మనిషికి 665 గ్రాముల పాలు వాడుతూ వుంటే, మన దగ్గర 150 నుండి 18 గ్రాముల పాలు వాడుతున్నాము. దీన్ని బట్టి చూస్తే, పశు సంపదను చాలా వరకు రక్షించుకోవలసిన అవసరముందనేది కనిపిస్తున్నది. కృత్రిమ గర్భోత్పత్తి చాలా ముఖ్యము. కృత్రిమ గర్భోత్పత్తి కూడా ఒక వైపు ఆంబోతులు, దున్నపోతులు విడివిడిగా పెంచడానికి మనం ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ పెంచవలసిన అవసరముంటుంది. ప్రభుత్వము లెక్కల ప్రకారం, మనకు ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ సెంటర్స్ 2,900 మాత్రమే వున్నాయి. వాటిని చాలా పెంచాలి. ఆసుపత్రులు 4,500 వున్నాయి. గ్రామాలు 27 వేలున్నాయి. గ్రామ పంచాయితీలు 16 వేల దాకా వున్నాయి. అలాంటప్పుడు వీటి సంఖ్యను పెంచవలసిన అవసరం ఎంతయినా వుంది. పశువుల యొక్క క్షేత్రాలను చాలా విరివిగా పెద్ద సంఖ్యలో పెంచాలి. ప్రస్తుతానికి ఇప్పుడు కాటిల్

యొక్క క్షేత్రాలను చాలా విరివిగా పెద్ద సంఖ్యలో పెంచాలి. ప్రస్తుతానికి ఇప్పుడు కాటిల్ డెవలప్‌మెంట్ ఫారమ్స్ ఏవయితే వున్నాయో, ఇవి కరీంనగర్, వరంగల్, విశాఖపట్టణం, బీనవాసి, నంద్యాల, మామిలురి ప్రాంతాలలో వున్నాయి. ఇవి సరిపోవు. వాటిని ఎక్కువగా చేయవలసిన అవసరముంది. పశు సంపదను బాగా అభివృద్ధి చేయటానికి ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల లైవ్‌స్టాక్ కాటిల్ డెవలప్‌మెంట్ బోర్డు నొకదానిని ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించిన విజ్ఞానాన్ని కలుగజేయాలి. ఏ విధంగానైతే వ్యవసాయ శాఖ వారు పాలిటెక్నిక్ కోర్సు పెడుతున్నారో, అదేవిధంగా అనిమల్ హస్బెండ్రీ శాఖ వారు వెటరినరీ సైన్స్ కోసము పాలిటెక్నిలో ఒక కోర్సు పెట్టడం చాలా అవసరం. గ్రామస్థాయిలో ఎక్కడికక్కడ చికిత్స త్వరగా అందాలంటే కృత్రిమ గర్భోత్పత్తితోపాటు మిగతా వైద్యము చేయటానికి వీలుగా అనిమల్ హస్బెండ్రీలో కొంత సైన్సు శిక్షణను ఇచ్చి, ఆర్.ఎం.పి. డాక్టర్లు వలె ఒక డాక్టర్సు కోర్సు పెట్టి ట్రెయినింగ్ పెట్టి, గ్రామాలలో వాళ్ళను వదలిపెడితే వైద్య చికిత్సలో చాలా అభివృద్ధి జరుగుతుంది. బాధాకరమైన విషయం ఏమంటే, కృత్రిమ గర్భధారణ కోసము మన దగ్గర సరిపోవని, భారతదేశంలో బి.ఏ.ఐ.ఎఫ్. వారి దగ్గర నుండి తీసుకొని వచ్చి, సైంటిస్టులతో ఇప్పించాలని మన దగ్గర దాని విషయంలో వున్న కాటిల్ డెవలప్‌మెంట్ ఆఫీసరు పోస్టును, ఫాడర్ డెవలప్‌మెంట్ ఆఫీసరు పోస్టులను తీసి వేయాలనే ఆలోచన వుంటుంది. అలాంటిది అక్కరలేదు. మన వాళ్ళతో చేయవలసిన అవసరముంటుంది. వ్యవసాయం విషయంలో చూస్తే, పంటల దిగుబడి పెంచడానికి శాస్త్ర సాంకేతిక పరిమాణం చాలా విస్తారంగా పెంచాలి. దీనిపై శ్రద్ధ తీసుకోవలసి వుంది.

రైతుకు గిట్టుబాటు ధర చాలా ముఖ్యమైన విషయం. కేంద్రంతో మాట్లాడి, రాష్ట్ర ప్రభుత్వము ఒక నిర్ణయానికి రావలసి వుంటుంది. కేవలం వ్యవసాయ పంటల ధరల నిర్ణాయక కమిటీలో మన ప్రతినిధి వుండడమే కాకుండా తొలకరిలోనే రైతుకు కళ్ళాల్లో వున్న ఏ పంటకయినా జొన్నలు, మొక్క జొన్న, ప్రత్తి, పొగాకు మున్నగు వాటికి ఇంతింత ధరని నిర్ణయించాలి. మార్కెట్ కూడా చాలా ముఖ్యము. మార్కెట్లలో మోసాలు, హెరాస్‌మెంట్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. గిడ్డంగి సదుపాయాలను పెంచాలి. కోపరేటివ్ సెక్టారులో రైతులకు అప్పులు పుష్కలంగా లభించే ఏర్పాట్లు కలుగ జేయాలి. ఎరువులు, పురుగు మందులు మున్నగునవి వ్యవసాయ అవసరాలకు సమయంలో దొరికేటట్లు అన్ని ఏర్పాట్లు కోపరేటివ్ సొసైటీ తీసుకోవలెను. అంతేకాకుండా, రైతు పండించిన పంటను తీసుకోవలెను. మార్కెట్ ధరకంటే 10–5 రూపాయలు ఎక్కువ ఇచ్చే అవకాశం కల్పించాలి.

సివిల్ సప్లయిస్ చూచినట్లయితే అర్హులైన పేద వారికి తెల్ల కార్డులను తప్పని సరిగా ఇవ్వాలి. బాగు చేయడం మంచిది కాదు. అదే సందర్భంలో బియ్యం ఎగుమతి, దిగుమతులు, ఇతర రాష్ట్రాలకు పంపడం ఇటువంటి వాటిని అరికట్టడం వల్ల రైతు బియ్యం పట్టించుకొని అమ్మే సదుపాయం అతనికి ఇవ్వడంవల్ల ప్రయోజనం తప్ప, నష్టము ఏమీ లేదు. ప్రభుత్వము దీన్ని పరిశీలన చేసి, ఆమోదించాలి.

ఫిషరీస్‌కు సంబంధించినంతవరకు మెట్ట ప్రాంతాలలో చేపల చెరువులు ప్రధాన ఆహారం. ఒక సెక్షన్ ప్రజలకు వృత్తి కూడా. మైదానం ప్రాంతలలో కూడా చేపల చెరువులు వాటిని పెంచడానికి వీలును కల్పించాలి. మత్స్యకార్మికులకు గ్రామ పంచాయితీలు విధిగా చెరువులను లీజుకు ఇవ్వాలి. దీన్ని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలెను.

మత్స్య కార్మికులకు గృహ నిర్మాణం గురించి శ్రద్ధ తీసుకోవలసి వుంటుంది.

సోషల్ ఫారెస్టు చాలా పెద్దెత్తున పెంచాలి. ప్రయివేటు వ్యక్తులు ఎవరయినా పెంచుతున్నారో వాళ్ళు, వాళ్ల కలపను యూజ్ చేయడానికి స్వేచ్ఛగా సదుపాయాలు కల్గించాలి. వున్న నిబంధనలు చాలా సడలించాలి. నిబంధనల కంటే అధికారుల హెరాస్‌మెంట్ ఎక్కువగా వుంటుంది. వారి స్వంత కలపను వాళ్ళు తీసుకొని పోయి, బయట అమ్ముకోడానికి అనేక ఆటంకాలు కల్పిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులలో ఒక సెక్షన్ అధికారుల యొక్క సహాయంతో దొంగతనంగా కలప రవాణా విపరీతంగా సాగుతున్నది. దీన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవలెనని కోరుతూ, ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కె. సుబ్బరాయుడు వైండప్ చేయాలి.

శ్రీ కె. సుబ్బరాయుడు (నర్సాపూర్):- అధ్యక్షా, ఈ రోజున కోపరేటివ్, అగ్రికల్చర్ సివిల్ సప్లయిస్, ఫారెస్టు, అనిమల్ హస్బెండ్రీ, డెయిరీ డెవలెప్‌మెంట్, ఫిషరీస్ ఇవి ఎంతో మన రాష్ట్రాన్ని, మన రాష్ట్ర ప్రజానీకానికి ఎంతో అవశ్యకత అవసరాలున్నటువంటి వున్నతమైన డిమాండ్సు మీద ఈ రోజున, నేను మా పార్టీ యొక్క ఉద్దేశాలను తెలియజేస్తున్నాను. ముందుగా ఫిషరీస్ డిమాండు గురించి మాట్లాడుతున్నాను. గౌరవనీయ మంత్రిగారు నేను మాట్లాడిన వాటన్నిటికి ఉచితమైన రిప్లయిస్ ఇవ్వాలని కోరుతున్నాను.

నాకు, మనందరికి తెలిసినంత వరకు, చేప ఎప్పుడు కూడా కళ్ళు మూయదు. తెరచే వుంటుందని అంటారు. కానీ ఈ ఫిషరీస్ డిపార్టుమెంటు ఎప్పుడూ గాఢ నిద్రలో వుంటుందని మనవిచేస్తున్నాను. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రములో రమారమి వెయ్యి కిలో మీటర్లు సీ కోస్టు వున్నప్పటికి, ఆరు లక్షల అగ్నికుల క్షత్రియ సోదరులు నివశిస్తున్నప్పటికీ, ఈ ప్రభుత్వము ఏ విధమైన అభివృద్ధి చర్యలు కూడా వారి కొరకు చేపట్టడం లేదు, అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వారి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా పూర్తిగా ఈ మధ్య నిర్లక్ష్యంగా వుందని తెలియజేస్తున్నాను. ఈ రోజున మన రాష్ట్రానికి ఆదాయం లేదని, ఆదాయం లేదని మనం ఏదో డిమాండ్సులో బడ్జెటులో చెప్పడం తప్ప, ఏ విధంగా మనకు ఆర్థిక వనరులు వస్తాయి అన్నదానిపై ధ్యాస వుంచి, గతములో కన్నా భవిష్యత్తులో మంచి ఆదాయం వస్తుందన్న దాన్ని గురించి ఈ రాష్ట్ర ప్రభుత్వము అన్వేశించడం లేదు.

ఫ్రాన్ కల్చర్‌లో మన రైతులు ఎంతో కష్టపడి ఏ విధమైన టెక్నాలజీ లేకుండా, మామూలు పద్ధతులలో వారికి తెలిసిన పద్ధతిలో రొయ్యల పెంపకం, పెంచడం తద్వారా స్వల్ప లాభాలు వస్తే, కేంద్ర ప్రభుత్వముకానీ, రాష్ట్ర ప్రభుత్వమునకు గానీ, ఎన్ని కోట్ల రూపాయలు విదేశీ మారక ద్రవ్యం లభించిందని సభాముఖంగా ప్రశ్నిస్తున్నాను? విదేశీమారక ద్రవ్యము యొక్క మన దేశ అవసరకత, మన దేశాన్ని గుర్తించి రొయ్యల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన ఆవశ్యకత ఎంతయినా వుందని మనవిచేస్తున్నాను. మరి అదే విధంగా ఈనాడు రొయ్యలు పెంచేటటువంటి రైతులకు కనీసం సీడ్ వారు డబ్బులు ఇచ్చి కొనుక్కుంటాము ప్రభుత్వం సీడ్ ఏర్పాటు చేయాలంటే సీడ్ ఏర్పాటు చేయలేని ము దుస్థితిలో ఈనాడు ప్రభుత్వం ఉందని మనవిచేస్తున్నాను. అదే విధంగా పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా, నెల్లూరు ఏ జిల్లా అయినా కానివ్వండి తడ నుంచి ఇచ్ఛాపురం వరకు అక్కడ ఉన్నటువంటి రైతులు సీడ్ కావాలంటే విశాఖపట్నంలో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మ్స్ కంపెనీ నుంచి కాని ఒకవేళ అక్కడ దొరక్కపోతే ప్రక్కన ఉన్నటువంటి తమిళనాడు, ఒరిస్సాల నుంచి సీడ్ మూడు నెలల ముందే డబ్బులు కట్టి, అక్కడి నుంచి వారు ఇవ్వడమా ఇవ్వకపోవడమా అనేది వారి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడుతూ రైతు ఈ క్రాప్ వేయవలసినటువంటి టైములో వేయడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని ఈ కోస్తా ప్రాంతములో, కోస్టల్ బెల్టు పరిధిలో ప్రతి జిల్లాలో సీడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టి అక్కడ ఉన్నటువంటి చిన్న, సన్నకారు రైతులందరిని ఆదుకోవాలని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. మీకు తెలుసు, ముఖ్యంగా ఈ ప్రాన్ కల్చర్ చేసే వారు అంతా అర ఎకరం, 25 సెంట్లు ఉన్న వారు కాబట్టి వారు విశాఖ పట్నానికి, లేక ఇతర రాష్ట్రాలకు వెళ్ళి తెచ్చుకోవాలంటే కష్టం. కాబట్టి తప్పనిసరిగా తక్కువ ధరకు ఇచ్చేలా ప్రభుత్వం చొరవ చేసి అన్ని చోట్ల ఈ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. మత్స్య కార్మికులకు గృహాలు. ఈ నాలుగు సంవత్సరాలలో మత్స్య కార్మికులకు గృహాలు నిర్మించడములో ఈ ప్రభుత్వం ఏ విధంగా నిర్లక్ష్యం చేసినది అన్న దానికి మంత్రిగారి దగ్గర లెక్కలు ఉన్నాయి. నేను ప్రత్యేకంగా ఆ లెక్కలు చెప్పవలసిన అవసరం లేదు. ఈ కోస్టల్ ఏరియాలో వారి కోసం ఒక ఫిషరీస్ కాలేజీని ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. ఎందుకంటే ఈ ఫిషరీస్ కాలేజీ ద్వారా అక్కడ ఉన్నటువంటి ఈ ఫిషర్‌మెన్ అందులో ఎడ్యుకేటెడ్ అయి ఏ విధంగా ఇప్పుడు ఉన్నటువంటి లాభాలే కాకుండా నూతన టెక్నాలజీ ద్వారా రొయ్యలు కానివ్వండి, చేపలు కానివ్వండి వాటిని ఎక్కువ ఉత్పత్తులు చేయడానికి అవకాశం ఉంటుంది అన్నది వారు తెలుసుకోవాలంటే తప్పనిసరిగా మీరు జాప్యం లేకుండా ఒక ఫిషరీస్ కాలేజీ ఏర్పాటు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ఏ విధమైన ఆర్థిక సహాయం కూడా మత్స్య కార్మికులకు ప్రభుత్వపరంగా జరగడం లేదు అన్నది నగ్న సత్యం. ఈ రోజు బడ్జెట్‌లో చూశాము. ఈ రోజు పెట్టినటువంటి బడ్జెట్ చూస్తే ఫిషరీస్ డిపార్టుమెంటు వారి జీతాలకే సరిపోని విధంగా ఉంది. జీతాలకే ఇవ్వలేని పరిస్థితిలో ఈ బడ్జెట్ ఉన్నప్పుడు ఏ విధంగా మత్స్య కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటుందో చెప్పాలని ప్రశ్నిస్తున్నాను. ఈ శీతల గిడ్డంగులు

ఎక్కడయితే అగ్నికులక్షత్రియ సోదరులు వేటకు వెళ్లి తెచ్చిన వేటను నిల్వ ఉంచుకోడానికి ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. వారు వేటకు వెళ్లినప్పుడు ప్రమాదవశాత్తు మరణించినట్లయితే ఈ రోజు వారికి రు. 21 వేలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నాము. అది కూడా ఏడు సంవత్సరాలు బ్యాంకులో వేసి ఏడు సంవత్సరాల తరువాత డబ్బులు తీసుకోవాలి అంటే ఆ కుటుంబములో యజమాని పోతే అతని భార్యాబిడ్డలు ఏడు సంవత్సరాలు ఏ విధంగా బ్రతకాలన్నది ఆలోచించాలి. ఎక్స్‌గ్రేషియా రు. 21 వేలు కాకుండా రు. 50 వేలకు పెంచాలని నేను డిమాండ్ చేస్తున్నాను. వృత్తిపన్ను విషయానికి వస్తే అగ్నికుల క్షత్రియ సోదరులు అయా సమయాలను బట్టి వారు వేటకు వెళ్లడానికి వేరే వలలు ఉంటాయి. ఒక వలకు ఒక రకమైన పన్ను, వేరే వలకు వేరే రకమైన పన్ను వసూలు చేస్తున్నారు. వారికి 10, 15 రకాల వలలు ఉంటాయి. రకరకాల వలలకు రకరకాలు పన్నులంటే వాడికి వేటలో వచ్చేది కాకుండా ఇంటిలో ఉన్న డబ్బు కూడా కట్టించుకొనే స్థాయిలో ప్రభుత్వ విధానం ఉందని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. ఉప్పు నీటి కయ్యల గురించి ప్రభుత్వం ఎన్నో ప్రకటనలు చేస్తోంది. 60 శాతం ఒకలాగ, 20 శాతం ఒకలాగ, 20 శాతం వేరేలాగ అంటే నేను ఖచ్చితముగా చెప్పదలచుకొన్నాను. నూటికి నూరు శాతం ఎక్కడయితే ఈ కయ్యలు ఉన్నాయో వాటిని అగ్నికులక్షత్రియ సోదరులకు ఖచ్చితముగా తక్షణం జాప్యం లేకుండా వారికి హెండోవర్ చేసినట్లయితే వారి జీవన విధానం బాగుపడుతుంది. తద్వారా కోట్లాది రూపాయల విదేశీమారక ద్రవ్యం వస్తుంది. ఏ విధమైన జాప్యం లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎప్పుడో ఎన్నో వందల ఏళ్ల కాలం నుంచి వారి తాతముత్తాతల కాలం నుంచి ఆ కయ్యలలో వారు రొయ్యలు, చేపలు పెంచుకొని చేస్తూ ఉంటే వారికి చాలా ఇబ్బందులపాలు చేస్తూ కేసులు పెడుతున్నారు. నా నియోజకవర్గంలోని వేములదీవి, పాతపాడు, వేరుపాలెంలో గత రెండు మూడు నెలల నుంచి వారి మీద కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారు. ఖచ్చితముగా మంత్రిగారు దీని మీద సవివరంగా చెప్పాలని ఆ భూములు వారికి ఇచ్చే ఏర్పాటు చేసి తీరాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఈ విధంగా మత్స్య శాఖకు సంబంధించి ఖచ్చితమైనటువంటి, నిర్దిష్టమైన సమాధానాలు చెప్పాలి. ఒకటి రెండు విషయాలు చెప్పదలచుకొన్నాను. మత్స్య కార్మికులు ఎక్కడో ఇంటీరియర్ ఏరియాస్‌లో ఉంటారు, సముద్రతీర ప్రాంతాలలో ఉంటారు. వారికి విద్య, వైద్యం, రోడ్లు, వీధి దీపాలు కాని ఏమీ లేవు. చదువుకోడానికి ఏ విధమైన అవకాశాలు లేవు. గతములో అత్యవసర పునర్నిర్మాణ పథకం క్రింద రు. 30 కోట్లు సాంక్షన్ చేసి కేటాయించారు. అదే విధంగా అసలు ఖర్చు పెట్టారా, లేదా, పెడితే ఎంత ఖర్చు పెట్టారు అన్న డిటెయిల్స్ ఖచ్చితముగా మీరు చెప్పాలి. బోట్లు, తెప్పలు తయారుకు గాను అండమాన్ దీవి నుంచి సరుకును కూడా తీసుకువచ్చి కాకినాడ బోట్ యార్డు, బందరు బోట్ యార్డు, విశాఖపట్నం బోట్ యార్డులలో పెట్టి కోటి రూపాయలతో బోట్లు చేయాలని నిర్ణయించారు. మరి నేటికి ఏ విధమైన కార్యక్రమం జరగలేదు. ఆ కోటి రూపాయల కలప వేయడానికి 7-2-93వ ప్రకటన చేశారు మత్స్య శాఖ వారు. ఇప్పటివరకు ఆ కలప వచ్చిందో లేదో అసలు బోట్లు తయారు చేస్తున్నారో లేదో తెలియదు. బోట్లు లేకపోవడం మూలంగా అది జాప్యం జరిగితే వృత్తిరీత్యా ఉన్న వారికి

ఎంత ఇబ్బంది వస్తుందో అన్న సత్యాన్ని మీరు గ్రహించి వారికి న్యాయం చేయాలని సభాముఖంగా మంత్రివర్యులను కోరుకుంటున్నాను. 1992-93లో జాలరుల పింఛను పథకం ప్రాజెక్టు పెట్టి రు. 83.1 కోట్లు కేటాయించి ఏడు సంవత్సరాలలో అమలు జరపాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. దాని ద్వారా ముఖ్యంగా మత్స్య కార్మికులకు డైరెక్టుగా సహాయం ఏమిటనేది మీరు తెలియజేయాలి.

పశుసంవర్ధక శాఖ మంత్రిగారు చాలా ఆతురతగా ఉన్నారు. ఆయన ఉద్దేశం ఏమిటో, వారి శాఖ యొక్క పరిస్థితి ఏ విధంగా ఉన్నాదో దాని గురించి తెలియజేయాలని నేను ముందు ప్రశ్నిస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు పశుసంవర్ధక శాఖ మన రాష్ట్రములో చాలా అత్యంత ప్రాధాన్యత కలిగిన శాఖ. దానికి ఏ విధమైన కేటాయింపులు ఈ బడ్జెట్‌లో పొందుపరచలేదు. ఈ రోజున గౌరవనీయ మంత్రివర్యులకు సూటిగా ఒక ప్రశ్న వేస్తున్నాను. ఈనాడు రాష్ట్ర డెయిరీ బోర్డు, రు. 53 కోట్ల లాస్‌లో ఉన్న మాట వాస్తవం. ఈ నష్టం భర్తీ చేయడానికి సెంట్రల్ డెయిరీ బోర్డు వారు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే మేము 50 శాతం పూర్తిగా ఎయిడ్ ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వం వారు ఏనాడో తెలియజేయడం జరిగింది. కాని మరి ఈనాటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోలేదంటే మీ శాఖ ఏ విధంగా ఉందో మీరే చెప్పాలి మహానుభావా అని ఈ సభాముఖంగా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఈనాడు పశువుల గురించి మనము ఆలోచించినట్లయితే ఒక పాడిగేద రు. 20 వేలు, రు. 25 వేలు ఎడ్లు కూడా చాలా ఎక్కువ ధరలో ఉన్నాయి. వీటికి తప్పకుండా ఇన్స్యూరెన్స్ పద్ధతి, ఈ పశువులకు కూడా అమలుజరిగేటట్లుగా ఏర్పాటు చేయాలి. పశువుల హాస్పిటల్స్ విషయానికి వస్తే రాష్ట్రములో ఎన్ని హాస్పిటల్స్ ఉన్నాయి, మీరు ఈ పదవిని చేపట్టాక ఎన్ని సాంక్షన్ చేశారు, ఎన్ని పని చేస్తున్నాయి అన్నది తెలియపర్చాలని డిమాండ్ చేస్తున్నాను. ఎన్ని మండలాలలో ఈ హాస్పిటల్స్ ఉన్నాయి, ఇంకా ఎన్ని మండలాలలో హాస్పిటల్స్ నిర్మాణం చేయవలసి ఉన్నది తెలియపరచాలని సభాముఖంగా కోరుకుంటున్నాను. మరి అదే విధంగా హాస్పిటల్స్ ఉన్నప్పుడు హాస్పిటల్స్‌లో డాక్టర్స్ లేరు. డాక్టర్స్ ఉంటే మందులు లేవు. హాస్పిటల్స్‌లో ప్రభుత్వం మందులు సప్లయి చేసిందా అని ప్రశ్నిస్తున్నాను. మరి అదే విధంగా పశువులకు జబ్బులు వస్తే రోగ నిర్ధారణ చేయడానికి న్యూ టెక్నాలజీ హాస్పిటల్స్‌లో ఉన్నాయా, ఏ విధమైన పరికరాలు, పశువులకు వచ్చేటటువంటి రోగాలకు పరీక్షలు చేయడానికి నూతన టెక్నాలజీ హాస్పిటల్స్‌లో పెట్టారా అని ఈ సభాముఖంగా మంత్రిగారు తెలియపరచాలని డిమాండ్ చేస్తున్నాను.

ఇక పౌల్ట్రీ విషయానికి వస్తే నాకంటే ముందు మాట్లాడిన సోదరులంతా చెప్పారు. 1-20 మ.
జీవితంలో బాధపడలేక ఉరి వేసుకొనే స్థాయిలో పౌల్ట్రీ రైతులు ఉన్నారని సభాముఖంగా మనవిచేస్తున్నాను. అందువల్ల మీరు ఏ విధమైన కార్యక్రమాలను చేపడతారో గాని పౌల్ట్రీ రైతులను మాత్రం ఆదుకోవాలని సభాముఖంగా కోరుతున్నాను. అదేవిధంగా ఈనాడు వెటర్నరీ కాలేజీల విషయానికి వస్తే అసలు మీరు వెటర్నరీ కాలేజీలను ఏర్పాటు చేయదలచుకొన్నారా లేదా? ఏర్పాటు చేయదలచుకొంటే ఏ ఏ ప్రాంతాలలో ఏర్పాటు

చేయదలచుకొన్నారో నిర్దిష్టంగా చెప్పి తీరాలని కోరుతున్నాను. ఇక ఈనాడు గొర్రెల సంఖ్య ఎంత ఉందో మేము చెప్పడం కాదు. మీ అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులే చెప్పారు. గొర్రెల సంఖ్యను పెంచడానికి ఏ విధమైన కార్యక్రమాలు చేపడతారో మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు తెలియజేయాలని కూడా కోరుతున్నాను.

అదేవిధంగా సహకార రంగం విషయానికొస్తే, సహకార రంగం పరిస్థితి ఏ విధంగా ఉందో చెప్పవలసిన అవసరం ఉంది. గతంలో సహకార రంగం వ్యవసాయానికి కొద్దోగొప్పో చేయూతనిచ్చే విధంగా ఉండేది. కానీ ఈ రోజున సహకార రంగంలో రైతులకు ఏ విధమైన సహకారం లేకుండా పూర్తిగా అసహకారంగా ఉందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. గతంలో మా పార్టీ ఈ రాష్ట్రంలో ఆరున్నర సంవత్సరాలపాటు పరిపాలనచేసినప్పుడు భారత దేశ చరిత్రలో ఏనాడూ లేని విధంగా, ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా కేవలం 5 1/2 శాతం వడ్డీకి మాత్రమే రుణాలు ఇచ్చి ఆనాటి ప్రభుత్వం రైతులను ఆదుకొన్న విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. కానీ మీ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చాక 5 1/2 శాతం వడ్డీకి ఇవ్వడాన్ని రద్దుచేసి రైతుల నుంచి 18 శాతం, 20 శాతం వడ్డీగుంజి రైతులకు ఎందుకు ద్రోహంచేస్తున్నారని సభాముఖంగా ప్రశ్నిస్తున్నాను. ఇక ఈనాడు సహకార రంగంలో రుణాలు పొందిన రైతులకు ఇన్సూరెన్స్ స్కీమ్ ఏ విధంగా వర్తిస్తోందో అదే రకంగా యావత్ ఆంధ్రరాష్ట్రంలో అన్ని రకాల పంటలు పండించే రైతులందరికీ ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేయాలని కోరుతున్నాను. ఈనాడు ఇన్సూరెన్స్ స్కీమును అమలు పరచడానికి మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకొన్నారు. అలా కాకుండా రైతులవారీ స్కీమును ప్రవేశపెట్టాలని, అదికాని పక్షంలో కనీసం గ్రామపంచాయతీని అయినా యూనిట్‌గా తీసుకొని ఇన్సూరెన్స్ పథకాన్ని అమలుచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఈనాడు మనం చూస్తున్నాం, ఉన్నత వర్గాలవారికైతే వారి చేతికి వున్న వాచీకి, కట్టుకొన్న పట్టుచీరకు కూడా ఇన్సూరెన్స్ ఉంటోంది. కాని ఆరుగాలం కష్టపడి పండించే పంటకు ఇన్సూరెన్స్ విషయంలో, కేంద్ర ప్రభుత్వంగాని, ఈ రాష్ట్ర ప్రభుత్వంగాని ఎందుకు ముందుకు రావడంలేదని మీ ద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను ముఖ్యంగా ఈనాడు సహకారరంగంలో మీ పార్టీకి చెందిన ప్రెసిడెంటులు ఉన్నచోట్ల ఒక రకమైన విధానాన్ని, తెలుగుదేశం, ఇతర ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రెసిడెంటులుగా ఉన్న చోట్ల మరొక రకమైన విధానాన్ని అవలంభిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రెసిడెంటులు ఉన్నచోట్ల అక్కడ ఏ లోపం లేకపోయినా విజిలెన్స్ ఎంక్వయిరీ అని, ఆ ఎంక్వయిరీ అని, ఈ ఎంక్వయిరీ అని ఇబ్బందిపెడుతున్నారు. కాని మీ పార్టీ వారు ఉన్నచోట్ల ఎంత అవినీతి జరిగినా మీ కళ్ళకు కనపడనట్లు, మీ చెవులకు వినపడనట్లు ఉంటున్నారు. అలాకాకుండా ఈ పార్టీవారు, ఆ పార్టీవారు అన్న తేడా లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించి అవినీతి జరిగిన చోట ఎంక్వయిరీ చేసి తప్పుచేసిన వారిని శిక్షించండి, న్యాయంగా వ్యవహరించే వారికి సహకరించండి. అంతేతప్ప సహకార రంగంలో, పార్టీల విభేదాలు తెచ్చి రైతులకు అన్యాయం చేయకండి అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మన సివిల్ సప్లయిస్ మంత్రిగారు చాలా కాషగా కూర్చున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉండగా ఏ విధంగా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలుచేయడం జరిగిందో అందరికీ తెలుసు. అయితే ఈనాడు ఇప్పటికీ నాకు ఒక అనుమానం వస్తోంది. ప్రతి సందర్భంలో కూడా కాంగ్రెస్‌వారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని పనికిరాని పథకం క్రింద జమకట్టి తీసి అవతలపారేస్తున్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ఎందుకు అంత హీనంగా, చులకనగా చూస్తున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. ఆ పథకాన్ని ప్రవేశపెట్టడంలో గల ఆంతర్యం ఏమిటి? దానికి ఏ విధమైన ఇంపార్టెన్స్ ఉంది అన్న విషయాన్ని గురించి ఏనాడూ మీరు ఆలోచించలేదు. అలా ఆలోచించవలసిన అవసరం కూడా మీకు లేదు. ఎందుకంటే మీరంతా రోజూ పంచభక్ష్య పరమాన్నాలతో భోజనం చేసేవారు, అనేక రకాలైన తేనీటి విందులతో కాలక్షేపం చేసే పార్టీ నుంచి ఎన్నికైనవారు. కానీ మా పార్టీ బడుగు, బలహీన, అట్టడుగు వర్గాలనుంచి, పేదవాడి నాభిలోంచి పుట్టుకువచ్చిన పార్టీ. కాబట్టే పేదవాడి ఆకలిదప్పులను గుర్తించి, ఏ బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ప్రజానీకం ఓట్లచేత మనం ఈ రాష్ట్రంలో రాజ్య మేలుతున్నామో, ఆ బడుగువర్గాల వారికి న్యాయం చేయాలనీ, వారు రోజూ మంచి కూరలతో అన్నం తినలేకపోయినా కనీసం వారికి కొంత అన్నమైనా తినిపించాలన్న సదుద్దేశంతో ఆనాడు అన్న ఎన్.టి. రామారావుగారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్క గంట కూడా ఆలస్యం చేయకుండా ప్రారంభించి, ఆరున్నర సంవత్సరాలపాటు దిగ్విజయంగా, ఘనంగా కొనసాగిస్తే మీరు మాత్రం అధికారంలోకి వచ్చిన తరవాత చేసిన కార్యక్రమాలు ఏమిటి? ఎందుకు ఈ పథకాన్ని చులకన చేశారు? ఏ విధంగా గతంలో 25 కిలోలు ఉన్నదానిని 16 కిలోలకు తగ్గించారు, ఏ విధంగా రెండు రూపాయలు ఉన్నదానిని మూడున్నర రూపాయలకు పెంచి బడుగు ప్రజానీకానికి ఉపయోగకరంగా లేకుండా చేశారని ప్రశ్నిస్తున్నాను. ఇప్పటికైనా మీ తప్పును గ్రహించి ఈ పథకాన్ని అమలు చేయండి, రెండు రూపాయలకే కిలో బియ్యం పేదవాడికి అందచేయండి అని సభాముఖంగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక ఈనాడు వ్యవసాయ రంగం గురించి ప్రస్తావించవలసివస్తే, గతంలో ఉత్పత్తిలో ఏ విధమైన లక్ష్యాలను సాధించగలిగాం, ఇప్పుడు వున్న పరిస్థితి ఏమిటనేది చెప్పక తప్పదు. 1983 నాటికి మన రాష్ట్రంలో 111 లక్షల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే మా ప్రభుత్వ హయాములో చివరినాటికి 129 లక్షల టన్నులకు మేము ఉత్పత్తిని పెంచడం జరిగింది. కాని మేము అధికారం కోల్పోయిన తరువాత, మీరు అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి ఏమిటి? 1992-93లో వరి ఉత్పత్తి 117 లక్షల టన్నులకు దిగజారితే, 1993-94 నాటికి 107 లక్షల టన్నులకు అంటే మరీ దిగజారిపోయింది. ఇంత ప్రధానమైన శాఖకు సంబంధించి మీరు చేస్తున్న కార్యక్రమాలేమిటని ప్రశ్నిస్తున్నాను. అలాగే ఈ శాఖకు మీరు ఇస్తున్న బడ్జెట్ ఏమిటి? అలాగే పంట పండించే భూమి విస్తీర్ణం కూడా మీ ప్రభుత్వ హయాములో ఎంత తగ్గిపోయిందో ఒకసారి ఆలోచించండి. 1991-92 సంవత్సరంలో వరి పంట పండే భూమి విస్తీర్ణం 29.02 లక్షల హెక్టార్లు అయితే 1992-93

నాటికి 27.05 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది. అదేవిధంగా 1993-94 సంవత్సరం వచ్చేసరికి 23.23 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది. అంటే పంటపండే విస్తీర్ణం 14 శాతం తగ్గిపోయింది. పంట దిగుబడి తగ్గిపోవడానికి కారణాలేమిటో ఈ సందర్భంగా చెప్పవలసిన అవసరం ఉంది. కేంద్రంలో మీ పార్టీ అధికారంలోకి రాకముందు నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఉండింది. ఆనాడు ఉన్న ఎరువుల రేట్లు, ఆ తరువాత మీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మన్నటువంటి ఎరువుల రేట్లను గురించి కూడా ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఉన్నప్పుడు 50 కిలోల డి.ఏ.పి. బస్తా ధర కేవలం రూ. 180-70 పైసలు. దాని ధర మీ ప్రభుత్వం వచ్చాక 444 రూపాయలకు పెరిగింది. అన్ని ధరలు చెప్పేందుకు సమయంలేదు కాబట్టి, కొన్ని వివరాలు మాత్రమే చెపుతాను. ఇక 20 20 ధర నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో 166 రూపాయలు ఉంటే మీ ప్రభుత్వం వచ్చాక 348 రూపాయలకు పెరిగింది. అదే విధంగా 17 17 ధర నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో 142 రూపాయలు ఉంటే ఈ రోజున మీ ప్రభుత్వంలో 347 రూపాయలకు పెరిగింది. పొటాష్ విషయానికివస్తే నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉండగా 60 రూపాయలు ఉంటే మీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 293 రూపాయలు అయింది. సూపర్ కేవలం 41 రూపాయలు ఉండగా, మీ పార్టీ అధికారంలోకి వచ్చాక 150 రూపాయలకు పెరిగింది. నువక్రాన్ 109 నుంచి 340కి పెరిగింది. డెమక్రాన్ 210 నుంచి 350 అయింది. 280 నుంచి 440 రూపాయలు అయింది. యీ విధంగా ఎరువుల ధరలు పెరగడం వల్ల రైతులు ఎరువులను కొనుక్కోలేని స్థితిలో యీ రోజు దిగజారిపోతున్నది. యిప్పటికైనా గ్రహించి ఎరువుల ధరల మీద మీరు ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో ఎరువులపై రూ. 67 కోట్లు సబ్సిడీ యిచ్చేది. ఇంతవరకు ఆ సబ్సిడీ ఏమయింది? ఎక్కడా చూపలేదు. అదేవిధంగా బకాయీలు సహకార రంగంలో 38 కోట్లు సెటిల్ వేయవలసింది. పాల ఉత్పత్తిదారులకు 5 కోట్లు బకాయీలు వున్నాయి. రైతులకు ప్రత్యక్షంగా 250 కోట్ల రూపాయలు బకాయీలు వున్నాయి. మనం డంకల్ ప్రతిపాదన ఏ విధంగా వున్నది, గతంలో గౌరవ మంత్రివర్యులు డంకల్ ప్రతిపాదనకు వ్యతిరేకిస్తూ యీ అసెంబ్లీలో ఒక తీర్మానం పెట్టి ఆనాడు వ్యతిరేకత చూపారు. యీ రోజు మళ్లీ కేంద్రప్రభుత్వం చేసిందనే ఉద్దేశ్యంతో వెనుక్కుపోతున్నారు. డంకల్ ప్రతిపాదన వల్ల రైతులకు యిబ్బంది కలుగుతుందని గ్రహించి ఆ రోజు ఒక తీర్మానం చేసి, ఎట్టి పరిస్థితుల్లో కూడా డంకల్ ప్రతిపాదనను ఆమోదించకూడదని గౌరవ మంత్రివర్యులు యీ రోజు ఆ ప్రతిపాదనలను సమర్థిస్తున్నారు. అంటే ఏమిటి? మీ ఉద్దేశ్యం? రాజకీయాలలో మంత్రివర్యులు శాశ్వతం కాదు. రైతుల సంక్షేమం ధ్యేయంగా వుండాలి. పదవి ప్రమాణాలు చేస్తుంటారు. యీ రాష్ట్రం, దేశం యొక్క ప్రజానీకానికి మేలు కలిగేవిధంగా పదవులను ఉపయోగిస్తామని ప్రమాణ స్వీకారాలు చేస్తారు. శ్రీ జానా రెడ్డిగారిని యీ సందర్భంగా సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. వారు గౌరవనీయులు, ఏమీ అనుకోకూడదు. ఆనాడు మీరు ప్రవేశపెట్టిన తీర్మానానికి యీ రోజు మీరు ఎందుకు దాన్ని ఉపసంహరించుకుంటున్నారు? కేవలం ఒక మంత్రి పదవి గురించి ఆ విధంగా దిగజారిపోవడం మీ స్థాయికి తగింది కాదు. యీనాడు డంకల్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ యీ సభలో ఏకగ్రీవ తీర్మానం చేస్తారా?

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య:- రఘుమారెడ్డిగారు పార్లమెంటరీ సంప్రదాయాల గురించి పదే పదే చెప్పుతారు. టైమ్ తీసుకోండి - ఎగ్రికల్చరు డిమాండు మీద ఇప్పటివరకు తెలుగు దేశం పార్టీ సభ్యులు ఎంత టైమ్ తీసుకున్నారు? మిగతా సభ్యులు ఎంత టైమ్ తీసుకున్నారో. మీరు రీజనబుల్‌గా చూడండి? ఎట్లా? లేకుంటే, మొత్తం టైమ్ అంతా మేము తీసుకుంటాము, మిగతావారు గుడ్లప్పగించి చూడమంటే ఎట్లా? కాంగ్రెసుపార్టీ నుంచి - ప్రతిపక్షనేతగా టైమ్ తీసుకోండి? వి ఆర్ ట్రైయింగ్ టు అడ్జెస్టు. మీరు కూడా రీజనబుల్‌గా తీసుకోవాలి.

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను చాలా టైమ్ యిచ్చాను.

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, యీ పాలం రీసెర్చి యూనిట్‌కు మన రాష్ట్రంలో 30 ఎకరాలు యివ్వండి? యూనిట్ పెడతామంటే దాని మీద రాష్ట్ర ప్రభుత్వం యొక్క శ్రద్ధ లేదు. 30 ఎకరాలు యివ్వలేదు అధ్యక్షా. దాన్ని కూడా ఖచ్చితంగా చేయాలి? హార్టికల్చరు విషయానికి వస్తే, కేంద్రప్రభుత్వం వెయ్యి కోట్లు ఖర్చు చేస్తున్నది. యీ రోజు మనం చూస్తున్నాము. రోశయ్యగారు చెప్పాలి, ఆర్థిక పరిస్థితి బాగాలేదు. ఏ విధంగా ఆర్థిక పరిస్థితిని ఉన్నత స్థాయికి తీసుకు పోవాలి అనేదానికి మన బడ్జెటును లోటు బడ్జెట్‌తో ప్రవేశపెట్టారు కాబట్టి యీ సందర్భంగా చెప్పదలచుకున్నాను. యీ రోజు గంజాయి పెంపకంలో చాలా ఉన్నతమైన ఆదాయం వస్తుంది. యీ పోసులో నేను చూశాను. గంజాయి పెంపకం మెదక్ జిల్లాలో ఆర్‌డిఓగారు యిచ్చిన రిపోర్టుతో, ఆధారం చేసుకుని మంత్రిగారు డిటెయిల్డు స్టేట్‌మెంటు యిచ్చి మళ్లీ రిప్లయిలో వేరే స్టేట్‌మెంటు యిచ్చి ఆర్‌డిఓ రిపోర్టు పూర్తిగా పరిగణలోకి తీసుకోరాదని, వారిని కాపాడ డానికి, ఆదుకోవడానికి హీన స్థితిలోకి దిగారు. ఒక ఎగ్జాంపుల్ చెప్పదలచుకున్నాను. విదేశాలలో ప్రధానమంత్రిని వెంటనే భర్తరఫ్ చేయడం జరిగేది. అమెరికాలో బాధ్యత వహిస్తారు. మీరు ఆ విధంగా ఎందుకు చేయరు? ఇంతవరకూ కూడా గంజాయి మీద మీరు ఏ విధమైన చర్య తీసుకోలేదు అధ్యక్షా. యీ సందర్భంగా ఒకటి, రెండు విషయాలు మనవిచేస్తున్నాను. పంచనామా చేసిన నేరస్థులను ఎఫ్ఐఆర్ పెట్టలేదు. ఛార్జిషీట్ పెట్టలేదు. ఎవరినీ అరెస్టు చేయలేదు. అదే విధంగా రాముల పాలెంలో కాపు సోదరులు ముఖ్యమంత్రిగారికి వినతిపత్రం యివ్వడానికి, వల్లబాడ్జీలు పెట్టుకుంటే వారిని కొట్టారు. అరెస్టు చేశారు. గంజాయి విషయంలో, యింత సీరియస్ విషయంలో మీరు ఎందుకు, యీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది యీ సభాముఖంగా కోరుతున్నాను. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు సారాను రద్దు చేశాము, రద్దు చేశాము అని చెప్తు న్నారు. అంటే, సారాను రద్దు చేసి ఇండైరెక్టుగా గంజాయిని ప్రోత్సహిస్తున్నారా అని ముఖ్యమంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- ఎగ్రికల్చరు డిమాండు మీద మాట్లాడాలి? ... ఎట్లా అండి?

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టు డీవియేట్ అవుతున్నారు. అర్థగంటకు పైగా యిచ్చాను మీకు.

శ్రీ కె. సుబ్బారాయుడు:- గౌరవ ఆర్థిక మంత్రిగారికి ఒక సూచన చేయదలచు కున్నాను. యీ గంజాయి క్రాప్ ఏది అయితే వున్నదో దాన్ని కమర్షియల్ క్రాప్‌గా చేయండి? రైతులు శాశ్వతంగా పెంచేలాగా చేయండి? అలా చేస్తే మీకు బడ్జెట్ లోటు వుండదు. అమెరికా బడ్జెట్ స్థాయిలో పెట్టుకోవడానికి అవకాశం వుంటుంది. ఎలాగూ పండించేవారిని అరెస్టు చేయడంలేదు కనుక ఫ్రీగా పండించడానికి కమర్షియల్ క్రాప్ చేయండి? అప్పుడు మీ రాష్ట్ర బడ్జెట్ అమెరికా బడ్జెట్ కన్నా అధికంగా పెట్టడానికి అవకాశం వుంటుంది. వీటిని పాటించాలని మంత్రిగారిని కోరుకుంటూ, ఒక రకంగా రైతుల గురించి మాట్లాడడానికి టైమ్ యివ్వడం లేదు. యిటువంటి పరిస్థితికి యీ బడ్జెటు గురించి అర్థగంట సమయం మీరు యివ్వలేదు కాబట్టి, యీ సందర్భంగా ఒక మాట చెప్పి కూర్చుంటాను. మా పార్టీ నాయకుడు గంజాయి విషయంలో - శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారు తన సభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్ధపడినా, యీ రోజు అన్నిటికి కూడా సిబిఐ ఎంక్వయిరీ వేశారా లేదా ఇప్పటికి ఒక మాట కూడా చెప్పలేదు. ఏమిటి? యీ రాష్ట్రంలో యింత హీన స్థితికి దిగజారినందుకు, యీ బడ్జెట్‌కు నా యొక్క సంపూర్ణ వ్యతిరేకతను తెలియపరుస్తున్నాను.

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి):- అధ్యక్షా, వ్యవసాయ డిమాండు పైన గౌరవసభ్యులు రఘుమారెడ్డిగారు, చిన్నారెడ్డిగారు, యాదగిరిరెడ్డిగారు, రాఘవ రెడ్డిగారు, రవీంద్రనాథ్‌రెడ్డిగారు, కనకసుందరరావుగారు ఓంకార్‌గారు, సుబ్బారాయుడుగారు, శ్రీమతి సీతారామమ్మగారు మొదలగు సభ్యులందరు కూడా మాట్లాడారు. వ్యవసాయం యొక్క ప్రాధాన్యత, పరిస్థితి, అవసరాన్ని గురించి వారు సూచనలతో పాటు ఏవో కొన్ని లోపాలు, ఇబ్బందులు ఉన్న విషయాన్ని వివరించారు. దాంతోపాటు ముఖ్యంగా గౌరవ సభ్యులందరూ కూడా ఉత్పత్తులు తగ్గాయని, ఉత్పాదకత పెంచలేకపోయారని, ఎరువులు, పెస్టిసైడ్స్ అందుబాటులో ఉండాలని, పురుగు మందుల నిషా కట్టుదిట్టంగా ఉండాలని, బడ్జెట్ తగ్గిందని, సీడ్స్ అందుబాటులో ఉండాలని, నియంత్రణ్వం ఉండాలని, పరిశోధనలతో ప్రాధాన్యత కావాలని, ఏమయినా సరే వ్యవసాయానికి ప్రాధాన్యత పెరగాలని వివిధ రకాల సూచనలతో పాటు, కొన్ని విమర్శలు కూడా చేసి ఉన్నారు. ఇది బ్రాడ్‌గా ఇచ్చిన వారి వివరణ. వ్యవసాయం చాలా విస్తృత ప్రాధాన్యత గలది. సభ్యులందరూ భావించినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యవసాయాన్ని చాలా ప్రాధాన్యత గల రంగంగా, 70 శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి బ్రతుకుతున్న అంశంగా దీనికి చాలా ప్రాధాన్యత ఇవ్వాలనేది ప్రభుత్వం లక్ష్యం. కనుకనే ఈ ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి, ఉత్పత్తులు పెంచి, ఉత్పాదకత పెంచి, జీవన ప్రమాణాలను పెంచి, ఈ దేశాభివృద్ధిని రాష్ట్రాభివృద్ధిని కాంక్షించి, కృతనిశ్చయంతో ప్రభుత్వం పని చేస్తుందని గౌరవ సభ్యులకు

మనవిచేస్తున్నాను. కానీ ఈ సబ్జెక్టు చాలా విస్తృతమైనది. ఎన్నో గంటలు ఎవరు చెప్పినా పడుతుంది. నేను సమాధానం ఇవ్వవలసినా ఎన్నో గంటలు పడుతుంది. నేను ఎక్కువగా సమాధానం ఇవ్వవలసిన అవసరం ఉన్నా, సమయం చాలా తక్కువగా ఉంది. సాధ్యమైనంత వరకు వారు ఇచ్చినటువంటి, వారు విమర్శించిన విషయాలన్నిటినీ కూడా క్లుప్తంగా సమాధానం ఇచ్చి, ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వం చేస్తున్న కృషి వివరించదలచాను. చాలా మంది సభ్యులు నేను ఎంతసేపు చెబుతానో అని భయంగా ఉన్నారు. ఈ రోజు ఎక్కువగా సమయం తీసుకోకుండా సారాంశాన్ని క్లుప్తంగా ఇచ్చి, వాస్తవ పరిస్థితులను వివరించి, వారు తప్పకుండా అవగాహన చేసుకోడానికి, ఆత్మావలోకనం చేసుకోడానికి, వాస్తవ దృక్పథంతో సహకరించడానికి, ఆలోచించడానికి వీలుంటుందని అనుకుంటున్నాను. ముఖ్యంగా ఉత్పత్తి తగ్గుతుందనే విషయాన్ని చెప్పారు. అగ్రికల్చర్ చాలా పెద్ద సబ్జెక్టు. నేను నిర్వహిస్తున్న వ్యవసాయానికి సంబంధించి విద్యుత్, విస్తరణ, ఎరువులు, క్రిమి సంహారకాలు మొదలైన వాటితో పాటువీటికి సంబంధించిన నియంత్రణ, అగ్రికల్చర్‌లో మిగతా విషయాలు ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, సహకారం, ఇతర విషయాలు చాలా ఉన్నాయి. బడ్జెట్ అంటే నా డిమాండ్ మీదే పెట్టింది కాదు. ఇతర సబ్జెక్టులతో కూడినది. ఇదంతా వ్యవసాయానికి చెందినదని ఆలోచించాలి. ఎలక్ట్రిసిటీనే కాదు మైనర్ ఇరిగేషన్, ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా వ్యవసాయ రంగానికే చెందినదనేది ఆలోచించాలి. గౌరవ ఆర్థిక శాఖ మంత్రి రోశయ్యగారు ఇచ్చిన రిప్లయ్‌లో ఎలక్ట్రిసిటీ, ఇతర విషయాలపై ఖర్చు చేస్తున్న విషయం, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్న విషయం చాలా వివరించారు. ఎలక్ట్రిసిటీ మోటార్స్ పర్చేజ్ విషయంలో కానీ ఏదయినా కానీ వ్యవసాయానికి సంబంధించినవే అనీ, బడ్జెట్‌లో చాలా భాగం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తుందని చెబుతున్నాను. ఈ రంగంలో ముఖ్యంగా విద్యుత్, విద్య, విస్తరణ, సీడ్స్, నాణ్యత, పెస్టిసైడ్స్, ఎరువులు అందుబాటులో ఉండేలా పరిమితం అవుతున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– నేను అగ్రికల్చర్ పాలసీ మీద నేషనల్ లెవెల్‌లో, స్టేట్ లెవెల్‌లో తయారుచేయాలని అంటూ ఇరిగేషన్ పాలసీ కూడా ఇంటర్‌డిపెండెంట్ రెండూ మాట్లాడాలి అన్నాను. మేజర్, మైనర్ ప్రాజెక్టులు అవసరం లేదు. అగ్రికల్చర్ మీద మాట్లాడమని అన్నాను.

శ్రీ కె. జానారెడ్డి:– అవన్నీ కూడా వ్యవసాయానికి సంబంధించినవేనని పరిమిత మయినాను. డిమాండ్ వివరణకు పోవడం లేదు. ముఖ్యంగా ఉత్పత్తులు తగ్గుతున్నాయనే అంశాన్ని గుర్తు చేస్తున్నాను. వ్యవసాయం అంటే ఎక్కువగా ప్రకృతి మీద ఆధారపడి ఉంటుంది. వాస్తవ పరిస్థితి ఏమయినప్పటికీ మా ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా తీసుకున్న చాలా చర్యల వల్ల ఉత్పత్తులు బాగా పెరిగాయి. ఉత్పాదన బాగా పెరిగింది. ఉత్పత్తులు పెరుగుదల గమనిస్తే ఆయిల్‌సీడ్స్, షుగర్‌కేన్, కోట్ చేస్తూ మాట్లాడారు. 1988–89 నుంచీ ఇప్పటి వరకూ ఈ మూడు ఉత్పత్తులలో చాలా పెరుగుదల ఉందనేది

గౌరవ సభ్యులు గమనించాలి. అప్పట్లో కూడా నేను అగ్రికల్చర్ మినిష్టర్‌గా ఉన్నాను. ఆ రోజు సంఘటన గుర్తు చేస్తున్నాను. కానీ కేవలం అప్పటికీ, ఇప్పటికీ పోల్చి, సభ్యులను ఒప్పించాలని కాదు. విమర్శలు తిప్పికొట్టాలని ఉద్దేశం కాదు. ప్రకృతి, వాతావరణం, రెయిన్‌ఫాల్, ఇతర విషయాలు దీనికి ముడిపడి ఉన్నాయి. ప్రభుత్వం చెయ్యవలసిన దానిలో నిర్లక్ష్యంగా ఉందనే అంశం మీద పరిమితమయి...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అక్కడ నుంచి ఇక్కడకు వస్తే ప్రకృతి మారుతుందా?

శ్రీ కె. జానారెడ్డి:- నేను ముందే చెప్పాను. విమర్శను తిప్పికొట్టడానికి కాదు. చాలా అంశాలు కూడి ఉన్న పరిస్థితిలో వాస్తవ దృక్పథాన్ని కలుపుకుని ప్రభుత్వం ఎక్కడ నిర్లక్ష్యం చేసింది, అక్కడి వరకే పరిమితమయి, సలహాలు ఇవ్వడం ముఖ్యం. 1983-84లో ఫుడ్‌గ్రెయిన్స్ 118 లక్షల టన్నులుంటే, 1984-85 లో 96 లక్షల టన్నులు, 1985-86లో 103 లక్షల టన్నులు, 1986-87లో 91 లక్షల టన్నులు, 1987-88లో 99 లక్షల టన్నులు ఉంది. నాలుగు సంవత్సరాలలో పెరగలేదంటే ప్రభుత్వం పెంచలేదనా? ప్రభుత్వం ఖర్చు చెయ్యలేదనా, అన్నది గమనించాలి. 1983 నుంచీ నాలుగ సంవత్సరాలలో ఒక్క టన్ను కూడా పెరగలేదు అంటే అర్థం ఏమిటన్నది గమనించాలి. 1988-89లో 129 టన్నులు ఉంది. అట్లాగే ఆయిల్ సీడ్స్ 1983-84లో 18 లక్షల టన్నులుంటే, 1984-85లో 13 లక్షల టన్నులుంది.

శ్రీ ఎం. శంకర్:- జానారెడ్డిగారికి నా సలహా. వారు 1983-84 నుంచి చెబితే న్యాయంగా ఉండదు. 1989-90 నుండీ చెబితే బాగుంటుంది.

శ్రీ కె. జానారెడ్డి:- నేను ముందే గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేశాను. పోల్చి చెప్పడం కోసం కానీ సమర్థించుకోవడం కోసం కానీ కాదు. కానీ ఇప్పుడున్న రెయిన్ ఫాల్, వాతావరణం, ఇతర కరువు పరిస్థితులు ఉండడం వల్ల, ఎట్లా పెరుగుదల, తరుగుదల అయిందన్న అంశానికి పరిమితం అవుతున్నాను.

50 నేను వేరే విధంగా కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎందుకంటే చాలాసార్లు గౌరవసభ్యులు 1980-89ని ఒకసారి పోల్చి ఇక్కడ పెరిగింది మీరు పెంచలేదని అన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వం, ప్రభుత్వం పెంచలేదు పెంచలేదని అంటే ఎవరున్నా ఏ వయినా ప్రభుత్వాలే.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మేము చెప్పిందేమంటే ఎరువుల ధరలు కేంద్ర ప్రభుత్వం పెంచింది అందువల్ల గత మూడు సంవత్సరాల్లో సీక్వెల్‌గా తగ్గింది. దట్ టూ కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్ పెరగడం వల్ల నష్టం జరిగిందన్న మాట చెప్పాము. ఎరువుల ధరలు పెంచడానికి, ఉత్పత్తి తగ్గడానికి కారణాలు ఉన్నాయా, లేవా? మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కె. జానారెడ్డి:- గౌరవ సభ్యులకు ముందే మనవిచేశాను. నేను ఎవరినీ సమర్థించడానికి కాని, లేకపోతే మిమ్ములను కాదని చెప్పడానికి కాదు. పరిస్థితులను తెలియజేసిన తరువాత మీరే అవగాహన చేసుకుని ఈ పరిస్థితులను చక్కబెట్టుకుని మీ సలహాలు వచ్చే బడ్జెటులో ఇవ్వడానికి లేక వాస్తవ పరిస్థితులు కరక్టు కాదని అనుకోవడానికి మీరు ఇచ్చే సూచనలు చేర్చడానికి వీలు కలుగజేసుకుంటానని కూడా గౌరవసభ్యులు కాస్త గమనించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అయిల్ సీడ్స్‌లో 1989 మీరు ఇచ్చిన కటాఫ్ డేట్‌లోనే ...

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారికి ఎంత సమయం మీరు ఇస్తున్నారో చెప్పండి. చెబితే దానికి మేము ప్రిపేర్ అవుతాము. లేదా టైం ఫిక్స్ చేయండి.

శ్రీ కె. జానారెడ్డి:- గౌరవసభ్యులకు ఓపిక ఉన్నంతవరకు. లేక వారు ఎప్పుడు ఆపమంటే అప్పుడు ఆపడానికి సిద్ధం అయ్యి పరిమితం కావడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మీరు నిర్ణయించండి. లేకపోతే మమ్ములను రక్షించే వాళ్ళు లేరు.

శ్రీ కె. జానారెడ్డి:- ఇది ప్రాధాన్యతా, అవసరమయిన సబ్జెక్టు కాబట్టి చెప్తాను. సభ్యులందరూ ఆకలయినా, బాధపడినా వీటిని గమనించడానికి ప్రయత్నం చేయడం మంచిది. అయినప్పటికీ చాలా క్లుప్తంగా పూర్తి చేస్తాను. నాకు కొంచెం అనారోగ్యంగా కూడా ఉంది అందుకని నేను ఎక్కువ సమయం కూడా తీసుకోను. 22 లక్షల టన్ను అయిల్ సీడ్స్ 1989-90లో, ఉంటే 1988లో 25, 24, 23, 28 ఈ విధంగా పెరుగుకుంటూ పోయిన విషయం ఒకసారి గమనించాలి. దీనికి కారణం క్లుప్తంగా 1988-89 సంవత్సరాలల్లో వచ్చిన రెయిన్‌ఫాల్ లెక్క ఉంది. లెక్క అంతా చెప్పాలంటే సమయం చాలదు. అన్నీ కూడా మైనస్ రెయిన్‌ఫాల్ ఉంది. 4 సంవత్సరాలు వరుసగా మైనస్ రెయిన్‌ఫాల్ ఉండడం ఒక భాగం. ఇక రెండవ భాగం మీరు ఒకసారి గమనిస్తే 1988-89 లో 42 లక్షల ...

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఒక్క విషయం. ఇందాక జీరో అవర్‌లో స్పీకర్‌గారు కూడా రూలింగు ఇచ్చారు. నరసింహారెడ్డిగారు నోటీసే ఇచ్చారు. మేము మెసేజ్ కన్వే చేస్తామన్నారు. ప్రిన్సిపాల్ సెక్రటరీగారి ద్వారా కలెక్టరుగారికి అత్తిలి నియోజకవర్గంలో శంకుస్థాపన జరగకుండా చూడడానికి అన్నారు. ఇంతవరకూ ఇక్కడి నుంచి మెసేజ్ వెళ్ళలేదు. అక్కడ టెన్షన్ కూడా క్రియేట్ అవుతుంది. ఇప్పుడే ఫోన్ వచ్చింది. తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంతవరకూ డిస్ట్రిక్టు కలెక్టరుగారికి కాని, ఆర్.డి.ఓ.గారికి కాని జాయింట్ కలెక్టరుగారికి కాని ఎటువంటి మెసేజ్ ఇక్కడ నుంచి వెళ్ళలేదు. అక్కడ అవాంఛనీయమైన సంఘటన జరగకుండా,

మంత్రిగారు హామీ ఇచ్చినట్లు మంత్రిగారు మెసేజ్ కన్వే చేయవలసిందిగా తమరు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఏదయినా అక్కడ జరిగితే ప్రభుత్వమే బాధ్యతవహించవలసి ఉంటుంది. మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. వారిని చెప్పమనండి. చెప్పకుండా ఉంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను సభలో చెప్పింది జాగ్రత్తగా చూడండి. నాగేశ్వరరావుగారికి చెప్పాను. టి.పి.సి.లో కూడా చెప్పాను. What is my endorsement, what are the instructions and even the time is recorded. ఇంతకు ముందు ప్రిన్సిపాల్ సెక్రటరీగారిని, అడిషనల్ సెక్రటరీగారిని పిలిచి కూడా నేను చెప్పి పంపించడం జరిగింది. They are doing their efforts. There is also a problem of paucity of time. It is being fixed at 02.00' O clock. These people gave it to me at 11.00 O' clock. Sir, hardly three hours time is left. During that period they are making their efforts. I am trying to keep it. Please Vidyadhara Rao Garu, I am trying to explain, don't try to interrupt me. Sir, I have made it clear to them that there are instructions from the Government and these instructions may be strictly adhered to. I am keeping my word. I am sticking to what I said. Sir, even before he raised it, I have told Sri P. Nageswara Rao and even Sri Ch. Vidya Sagar Rao. అయినా కూడా గౌరవసభ్యులకు మనవిచేస్తాను. దీనిలో రెండు మాటలు ఉండవు. మేము చేసేది అంతా చేస్తాము. అన్టువర్డ్ ఇన్సిడెంట్స్ ఏమయినా ఉంటే This type of untoward incidents and this type of threatening processes are not proper. Nobody can do like this. Law will take its own course. If anybody tries to threaten anybody Sir ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

Sri K. Vidyadhara Rao:- Sir, I am not going to contradict the Hon'ble Minister for Panchayat Raj since he says he has given the thing. I want just to draw his attention through you that the message is not being conveyed till now because I just received a phoned call. Well, If he says he has really implemented it and it is not being conveyed, I will raise it at the appropriate time. I am not going to dispute it.

శ్రీ కె. జానారెడ్డి:– 1988–89లో 80 లక్షల ఎకరాలలో ఫుడ్‌గ్రెయిన్స్ వేస్తే ఈ రోజు 1992–93లో 70 లక్షలు, 1991–92లో 74 లక్షలు, 1993–94 ఈ సంవత్సరం 64 లక్షలు మాత్రమే. అంటే 80 లక్షలు వేసింది 129. కాని 64 లక్షలంటే 16 లక్షల హెక్టార్లలో ఫుడ్‌గ్రెయిన్స్ వేయలేదు. దీనికి కారణం అంతకు ముందే వివరించాను. రెయిన్‌ఫాల్ లోపం ప్రాజెక్టులు కొన్నిటికి నీరు రాక కుంటలు, చెరువులు నిండక వివిధ కారణాల వల్ల ఫుడ్ గ్రెయిన్స్ ఏరియా 16 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది. అలాంటప్పుడు తప్పకుండా ఫుడ్ గ్రెయిన్స్ తగ్గిపోయిన ఉదంతం వుంది. 16 లక్షలకు తగ్గిన దానికి ప్రభుత్వం తగ్గించిందా? లేకపోతే ఇతరులు ఎవరయినా మ్యాన్‌మేడ్ చేశారా అన్న అంశాన్ని గుర్తు పెట్టుకున్నప్పుడు ఈ ప్రొడక్షన్ ఈ విధంగా తగ్గించడంలో ప్రభుత్వం వైఫల్యం ఏమీ లేదు. ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఇవన్నీ పేర్కొన్నప్పుడు రెయిన్‌ఫాల్ వాతావరణం, కరువు కాటకాల వల్ల ఏరియా తగ్గిపోయి ఫుడ్‌గ్రెయిన్స్ తగ్గాయి.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, వారు అన్నీ చెప్పారు కాని ......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి. మధ్యలో వన్ పాయింట్ అంటే ఆయన రిప్లయి ఇవ్వాలా వద్దా? రిప్లయి అయిన తరువాత అడుగుదురు. దయచేసి కూర్చోండి.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– ఫుడ్‌గ్రెయిన్స్ ఏరియా ఏదయితే ఫెర్టిలైజర్స్ నేషనల్ ఫుడ్‌గ్రెయిన్స్ అవన్నీ కలిపి ఏదయితే వరి పండించే ప్రాంతం ఏదయితే ఉన్నదో అది తగ్గిపోయింది. కారణం ఏమంటే కెనాల్స్ క్రింద ఉండే ప్రాంతం అంతా చేపల చెరువులు, రొయ్యల చెరువులుగా మారుస్తున్నారు. దీనివల్ల 6 1/2 లక్షల హెక్టార్ల భూమి మారుస్తున్నారు. దీనివల్ల కూడా ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడ్యూసింగ్ తగ్గిపోయింది. అవి కూడా లెక్కలోనికి తీసుకోండి. అది నేను చెబుతుంటే అన్నిటికి కూర్చోమంటే ఎట్లా? వారికి కూడా చెప్పాలి కదా? తెలియజేయకపోతే దానిని ఏ విధంగా తీసుకుంటారు?

శ్రీ కె. జానారెడ్డి:– ఇది చెబుతూ ఉండడంతోపాటు అది కూడా యాడ్ చేద్దామని అనుకునే లోపల సభ్యులు యాడ్ చేశారు. సంతోషం. ధన్యవాదాలు. అది నేను కూడా తిరిగి చెప్పబోతున్నాను. కొంత భూమి ఏ ఏ పంటలలో లాభదాయకంగా ఉంటుందో చూసి రైతులు మళ్ళీ దానికి మళ్ళుతున్నారు. ధాన్యం వేసేచోట గ్రౌండ్‌నట్స్, సన్‌ఫ్లవర్ వేస్తున్నారు. ధాన్యం పండే భూములలో చేపలు రొయ్యల చెరువులుగా మారుస్తున్నారు. ఆ విధంగా 1 1/2 లక్షల హెక్టార్ల భూమి రొయ్యలు, చేపల చెరువులుగా మారింది. దీనితో పాటు సి.ఆర్.పి. వర్క్స్ మొదలైన వాటికి 2 లక్షల హెక్టార్ల భూమి లేకుండా ఉండడాన కొన్ని ఏరియాల్లో కుంటలు, చెరువులు నిండకుండా ఉండడం అవన్నీ కలిపి 16 లక్షల హెక్టార్లు అన్న విషయం తెలియజేస్తున్నాను. ఏరియా వివిధ రకాల కారణాల వల్ల తగ్గింది. అయినప్పటికీ ఉత్పాదకత పెంచి ఈ సంవత్సరం 121 లక్షల టన్నుల అనేది

ధాన్యాలను పండించడానికి అంచనా వేయడం జరిగింది. ఫెర్టిలైజర్స్, ఎరువుల మూలంగా, నిగతా విషయాల్లో మొత్తం ప్రజలందరికీ అందుబాటులో ఉండాలి. దీనిలో సంశయం లేదు.

2.00 మ. ఇందులో సంశయం లేదు. ఇటువంటివి ప్రైవేటు కంపెనీల ద్వారా, యితర కంపెనీల ద్వారా వస్తున్నవి. మనం సప్లయి చేయకుండా సఫిషియంట్ క్వాంటిటీ వుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ధరలలో మార్పువల్ల, ధరలు పెరిగినందువల్ల రైతులు యిబ్బందులు పడుతున్న మాట వాస్తవం. అయినప్పటికీ యిందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. అవి నేను వివరిస్తాను.

ఎరువులు సఫిషియంట్‌గా రాష్ట్రంలో వున్నాయి. పెస్టిసైడ్స్ కూడా సఫిషియంట్‌గా రాష్ట్రంలో వున్నాయి. ఎక్కడా క్వాంటిటీ తక్కువ లేదు. ధరలు ఎక్కువ వున్న మాట వాస్తవమే. పెస్టిసైడ్స్ కల్తీ విషయం కూడా మనవిచేస్తాను. అక్కడక్కడ కల్తీ జరుగుతున్న విషయాలు నా దృష్టికి, ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు, కఠినచర్యలు తీసుకుంటూ అనేక రకాలుగా నిఘా ఏర్పాటు చేసి సభ్యులు చెప్పినట్లు ఇసిఎ క్రింద తీసుకోండని అన్నారు. ఇసిఎ క్రింద, ఫెర్టిలైజర్ కంట్రోల్ యాక్టు క్రింద బుక్ చేసి అన్ని రకాలుగా నిఘా చేస్తున్నాము. నేను వచ్చినప్పుడు మొదటి సంవత్సరం 1992-93లో అనేక కంప్లయింట్స్ రావడం, ఈ సభలో చర్చించడం, బయట కూడా చర్చించడం జరిగింది. ఈ సమయంలో చాలావరకు కల్తీ నిరోధకచర్యలు చేపట్టబడి అనేక చోట్ల నుండి కంప్లయింట్స్ తగ్గిన మాట వాస్తవమని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. అదే విధంగా కేసులు పెట్టలేదని గౌరవసభ్యులు అన్నారు. ఆరోపణలు తక్కువైనప్పుడు కేసులు రావనే విషయం గుర్తు చేస్తున్నాను. 1990-91లో ఎరువుల ధరలు తక్కువ వున్నప్పుడు 16 లక్షల 19 వేల టన్స్ అమ్మకడమైతే ఈనాడు 15 వేల 22 టన్నులు అమ్మకడు అయినాయి. అంటే కొంత తరుగుదల వుంది. నాటికి నేటికి హెక్టారుకు 122 కిలోల నుండి 128 కిలోలకు కంజమ్షన్ పెరిగింది. 1991-92లో 118 కిలోలు. ఈనాడు 128 కిలోలు కంజమ్షన్ వుందనే విషయం గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ధర తక్కువ వున్న రోజుల్లో హెక్టారుకు 122 కిలోలు, ఆ తరువాత సంవత్సరం 118 కిలోలు, అంటే స్లయిట్‌గా కంజమ్షన్ తగ్గింది. నిరుడు, ముందటేడు కంజమ్షన్ అది. ఈ సంవత్సరం హెక్టారుకు 128 కిలోలు. మరలా వినియోగం పెరిగిన మాట గుర్తు చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఫెర్టిలైజర్ కంజమ్షన్ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పబ్లిష్ చేసింది. అందులో స్పష్టంగా వుంది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వినియోగం 4 శాతం పడిపోయిందని అన్నారు. మీరేమో ఫెర్టిలైజర్ వినియోగం పెరిగిందని అంటారు.

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, ధరల తగ్గుదల వున్నప్పుడు 122 కిలోలు, ఆ తరువాత 118, 119 కిలోలు ఒకటి రెండు కిలోలు కంజమ్షన్ పర్ హెక్టార్ తగ్గింది.

ఈ సంవత్సరం సబ్సిడీ ఎక్కువ చేసి పంపిణీ చేయడం వల్ల స్టేయిట్గా కంజమ్షన్ పెరుగుతూ వస్తోందనే విషయం గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. వాతావరణం సరిగా లేనప్పుడు వర్షాలు వస్తాయో, లేదో అనే భయంతో రైతులు తక్కువగా ఎరువులు వాడడానికి కూడా వీలు వుంటుంది. వర్షాలు ఎక్కువగా వుంటే ఎరువులు కూడా ఎక్కువగా వాడతారు. ఏది ఏమి అయినప్పటికి ధరలు ఎక్కువ కావడం వల్ల రైతులు బాధపడ్డ మాట వాస్తవం. ఎప్పుడైతే ధాన్యం విషయంలో డీకంట్రోల్ చేశారో, వెంటనే క్వింటాల్కు రూ.250, రూ. 180 ఆ విధంగా వున్నప్పుడు రూ. 350 మద్దతు ధర యిచ్చి ధాన్యం ధరలు పెంచి కాంపెన్సేట్ చేసిన విషయం గుర్తు చేస్తున్నాను. ఈనాడు వెస్ట్ బెంగాల్లో 2828 రకం ధాన్యం బస్తా ధర రూ. 371 వుంటే ఆంధ్రప్రదేశ్లో 2828 రకం ధాన్యం బస్తా రూ. 322 కి అమ్ముతున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 71 కోట్లు సబ్సిడీ యివ్వడం జరిగింది. అలాగే అనేక రాష్ట్రాలతో పోల్చినప్పుడు అన్ని రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలో రూ. 10, రూ 20 లు కేంద్రంలో కంటే ధరలు తక్కువ వున్న అంశం మీరు గమనిస్తే ప్రభుత్వం యొక్క ఎఫర్ట్స్ ఆంధ్రరాష్ట్ర రైతుల ప్రయోజనాలను కాపాడడం కోసం కృషి చేశామనేది తెలుస్తుందనే విషయం మీకు నేను మనవిచేస్తున్నాను. అదే విధంగా రూ. 71 కోట్ల సబ్సిడీ ఈ సంవత్సరం కలుగజేశాము.

పరిశోధన విషయం గౌరవసభ్యులు మాట్లాడారు. ఏది ఏమైనప్పటికీ వ్యవసాయ పరిశోధన విషయంలో మన యూనివర్సిటీ మొత్తం దేశంలోనే వన్ ఆఫ్ ది బెస్ట్ యూనివర్సిటీ అనేక రకాల వంగడాలను కనుగొనడంలో, క్రొత్త వెరైటీలను విడుదల చేయడంలో, చీడ పీడల నివారణ, నిర్ధారణ, వీటి విషయంలో దేశం మొత్తం మీదనే మన యూనివర్సిటీ లీడింగ్గా వుందనే విషయం మనవిచేస్తున్నాను.

అదే విధంగా మూడు, నాలుగు వెరైటీస్ మాత్రమే వున్నట్లుగా చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో 39 వెరైటీస్ వడ్లలో విడుదల చేసింది. కానీ ఒక్కొక్క ఏరియాలో అలవాటు ప్రకారం మూడు, నాలుగు వెరైటీస్ మీదనే ఎక్కువగా ఆధారపడి పండించుకునే విషయం గౌరవసభ్యులకు తెలుసు. అంతమాత్రాన తక్కువ వెరైటీస్ వున్నాయనడం సబబు కాదనే విషయం గౌరవసభ్యులకు గుర్తు చేస్తున్నాను.

ఆఖరుగా బడ్జెట్ విషయం గుర్తు చేస్తున్నాను. ఉత్పాదన విషయంలో ఈనాడు పర్ హెక్టార్ 2500 కిలోల రైస్ వున్నది. లెక్క ప్రకారం చైనాలో ఏవరేజిన హెక్టార్కు 5 టన్స్ పండుతుందని చెప్పారు. మన లెక్కల ప్రకారం ఏవరేజిన 4 టన్స్ పర్ హెక్టార్ వున్నది. సుమారు 5 టన్నుల దాకా కూడా వున్న విషయం గుర్తు చేస్తున్నాను. ఎకరానికి 21 క్వింటాల్స్, అంటే 30 బస్తాలు, రెండు ఎకరాలకు 42 క్వింటాల్స్ అంటే ఏవరేజ్ 5 టన్స్ వరకు వున్నదనే విషయం గమనించవలసిన అవసరం వున్నది. ఈ విధంగా ఎరువులు, విత్తనాలు, యితర సబ్సిడీలను అందజేసి ఉత్పాదకతను పెంచడంలో ప్రభుత్వం కృషి చేసింది. అందుకు అవసరమైన డిమాండ్ ఈ బడ్జెట్ ద్వారా మాత్రమే కాకుండా, వివిధ

రకాల బడ్జెట్లలో యిది మిళితమై వున్నదని మనవిచేస్తున్నాను. ప్రధానంగా వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి, నీరు, వ్యవసాయ రుణాలు ముఖ్యం. అప్పుల విషయంలో 1992-93లో 778 కోట్ల రూపాయలు ఒక్క సహకార రంగం నుంచే షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ లోన్స్ ద్వారా యిచ్చాము. అంతకు ముందు రూ. 448 కోట్లు యిచ్చాము. 1993-94 సంవత్సరంలో రూ.655 కోట్లు యిలా అప్పులు పెరుగుతూ పోయాయే తప్ప తగ్గలేదనే విషయం గుర్తు చేస్తున్నాను. మొత్తానికి వ్యవసాయాభివృద్ధికి నీటి వసతి ఎక్కువగా కల్పించాలి. ఆ విధంగా వ్యవసాయరంగానికి ప్రాధాన్యత యిచ్చి చేయాలి. జీవన ప్రమాణం ఎక్కువ చేయాలనేది సభ్యులందరి అభిమతం. అందుకోసం బడ్జెట్లో తగు కేటాయింపు లేదని అన్నారు. అంకెలు చూసి యిబ్బంది పడుతున్నారు. ఈ అంకెల ఆధారంగానే తెలియజేస్తున్నాను. మధ్యమధ్యలో అంకెలు తగ్గడానికి అవకాశం వున్నది. కొన్ని కొన్ని స్కీమ్సు పాతవి వెనక్కు పోవడం, క్లోజ్ కావడం, క్రొత్తవి రావడం జరుగుతూ వుంటుంది. బడ్జెట్ చూసినప్పుడు గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి నాన్‌ప్లాన్ అనేది యింక్రీజ్ అవుతూ వుంటుందే తప్ప తక్కువ కాదని అందరికీ తెలుసు. ప్లాన్‌లో ఎక్కడ బేధం వచ్చిందంటే రూ. 7 కోట్లు నాన్‌ప్లాన్‌లో షార్ట్‌టెర్మ్ లోన్స్, కేంద్రప్రభుత్వం నుండి అందవలసినవి. వాళ్ల బడ్జెటులో తక్కువ వుంది కాబట్టి యిక్కడ తక్కువ పెట్టాము. ఒక్కొక్కసారి రిలీజెస్ అప్పుడు ఎక్కువ వస్తుంది, మరలా తగ్గుతుంది. అదే విధంగా మహేశ్వరం ప్రాజెక్టు ఈ సంవత్సరం క్లోజ్ అయింది. గత సంవత్సరం రూ. 5 కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం క్లోజ్ అయింది

1.10 కాబట్టి తగ్గించాము. ఇదే బడ్జెట్ తక్కువ వున్నది. కనుక ఒక విషయం మీరు ఆలోచిస్తే,

మ. ఈ బడ్జెట్‌లో లేనటువంటి ఎన్నో ఎక్కువగా ఉన్నాయి. ఈ సంవత్సరం ఎరువుల సబ్సిడీకి 20 కోట్లు పెట్టినప్పటికీ మనకు 71 కోట్ల రూ.ల వరకు రిలీజ్ అయింది. అది బడ్జెట్‌లో లేదు. అయినప్పటికీ మనం ఖర్చు పెట్టాం. 20 కోట్ల రూపాయల కేవలం టోకన్‌గా పెట్టు కొన్నాం. రేపు 80 కోట్లు రూ.లు రావచ్చు. బడ్జెట్‌కు సంబంధం లేని కొన్ని విషయాలు టోకన్‌గా పెట్టుకోవడం జరిగింది అనే విషయాన్ని మనవిచేస్తున్నాను. అదే విధంగా విత్తనాలు మరియు వాటి నాణ్యత విషయంలో బడ్జెట్ తగ్గిందన్నారు. కాని నిజానికి బడ్జెట్ పెరిగింది కాని తగ్గలేదని మీకు చెప్పుతున్నాను. విత్తనాల నాణ్యతకు బడ్జెట్‌లో కేటాయింపు లేనే లేదు. విత్తనాల కార్పొరేషన్‌లో బడ్జెట్ పెంచారు. అదే విధంగా గత సంవత్సరం నాలుగున్నర లక్షల టన్నుల విత్తనాలను ఉత్పత్తి చేస్తే, ఈ సంవత్సరం ఆరున్నర లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలని ఆశిస్తున్నాం. ఒకేసారి రెండున్నర లక్షల టన్నులు ఎట్లా ఉత్పత్తి చేస్తారని రఘుమారెడ్డిగారు మాట్లాడారు. ప్రభుత్వం సాధన సంపత్తినంతా సమకూర్చుకొంది. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలనే సదుద్దేశ్యంతో మేము చర్యలు తీసుకొంటున్నాం. దానికి మీరు హర్షించి, ప్రోత్సహించవలసి ఉంది.

అదే విధంగా ఈ సంవత్సరం ఖరీఫ్ కాలంలో 10 వేల ఎకరాలకు హైబ్రిడ్ రకాల విత్తనాలను సరఫరా చేయడానికి మేము కార్యక్రమాలు మొదలు పెట్టాం. ప్రపంచంలో చైనా తరువాత రెండవ దేశమైన భారతదేశంలోనే మొట్టమొదటగా, ఆంధ్రదేశంలో 2003, 2008 అనే వరి హైబ్రిడ్ రకాలను ప్రారంభించబోతున్నాం. దానికి మనం గర్వించాలని

గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. అట్లాగే మన బడ్జెట్‌లో లేని అంశాలు చాలా ఉన్నాయి. 1992-93 మరియు 1993-94 రెండు సంవత్సరాలకు గాను వ్యవసాయ రంగానికి 227 కోట్ల రూపాయలు కేటాయించి వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. కేంద్రప్రభుత్వం చిన్నకారు రైతులకు అసెట్స్‌ను పెంచడానికి గాను మనకు అందించిన 53 కోట్ల, 80 లక్షల రూపాయలలో, హార్టికల్చర్‌కు సుమారు 2 కోట్లు, సెరికల్చర్‌కు 1 కోటి, షెడ్యూల్డు కులాల ఫైనాన్స్ కార్పొరేషన్‌కు 8 కోట్లు, ట్రైబల్ వెల్ఫేర్‌కు 4 కోట్ల రూపాయలు, ఎనిమల్ హజ్బండరీకి 1.25 కోట్లు, ఫిషరీస్‌కు 1 కోటి 30 లక్షల రూపాయలు, మైనర్ ఇరిగేషన్‌కు 29 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మైనర్ ఇరిగేషన్‌కు కేటాయించిన దాంట్లో నుండి వివిధ రకాల బోర్లు, పెర్‌క్యులేషన్ ట్యాంక్స్, లిఫ్ట్ ఇరిగేషన్లు చేపట్టడానికి గత సంవత్సరం విడుదల చేశామని చెప్పుతున్నాను. దానితోబాటు, గత కొంత కాలం నుండి ఎరువుల సబ్సిడీ గురించి అడుగుతున్నారు. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ యొక్క అసెట్స్ క్రియేట్ చేయడానికి వివిధ జిల్లాలకు మైనర్ ఇరిగేషన్ క్రింద ప్రాధాన్యత ఇవ్వడానికి 67 కోట్ల రూపాయలు రిలీజ్ చేశామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఆ విధంగా బడ్జెట్‌లో లేకపోయినప్పటికీ, 227 కోట్ల రూ.లు వ్యవసాయ రంగానికి కేటాయించి, తద్వారా రాష్ట్ర ప్రజలకు వాటిని విడుదల చేశాం. ఇందులో ముఖ్యంగా హార్టికల్చర్, ఫిషరీస్, సెరికల్చర్‌తోబాటు, విద్యుదీకరించని హరిజనుల, గిరిజనుల బావుల విద్యుదీకరణ కోసం, 10 కోట్ల రూ.లు హరిజనులకు, 4 కోట్ల రూ.లు గిరిజనులకు కేటాయిస్తూ ఈ రోజే ఆర్డర్సు ఇష్యూ చేయడం జరిగిందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. అదే విధంగా 32 కోట్ల రూపాయలతో వివిధ జిల్లాల్లో బోర్లు, గొట్టపు బావులు వేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. అదే విధంగా ఐ.డి.స్కీలో ఉన్న పథకాలను 7 కోట్ల రూ.లతో పూర్తి చేసి, రాష్ట్రంలో వేలాది ఎకరాలకు సాగునీటిని అందించాలనే సంకల్పంతో జి.వో. విడుదల చేశాం. అదే విధంగా నేషనల్ బి.సి. వెల్ఫేర్ ఫెడరేషన్ నుండి మన రాష్ట్రానికి 6 శాతానికే అప్పు లభిస్తున్నది. అయితే వారు ఇచ్చేటటువంటి మార్జిన్ మనీ తక్కువయిందని, సబ్సిడీ తక్కువయిందని చెప్పి, బి.సి. వెల్ఫేర్‌ను దృష్టిలో పెట్టుకొని ఆరు కోట్ల రూపాయలను ఆ కార్పొరేషన్‌కు అందచేసి, 30 కోట్ల రూపాయలతో బోర్లు గాని, బావులు గాని, లిఫ్టు ఇరిగేషన్ కార్యక్రమాలు గాని చేపట్టి, రాష్ట్రమంతటా, లక్షలాది ఎకరాలకు చిన్న నీటి వనరులను పెంచాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

ఇకపోతే, భీమా విషయంలో ఇన్సూరెన్సు కంపెనీకి 135 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం బాకీ ఉందని గౌరవ సభ్యులన్నారు. 135 కోట్ల రూ.ల బాకీ లేదు. గత సంవత్సరం వరకు ఉన్న బాకీలన్నింటిని చెల్లించాం. ఈ సంవత్సరంకు సంబంధించినది లెక్కలు అవుతున్నాయి. ఇప్పటి వరకు వేసిన లెక్కల ప్రకారం 2 కోట్ల 40 లక్షల రూ.లు ఇన్సూరెన్సు కంపెనీకి ఇవ్వవలసి ఉంది. జనరల్ ఇన్సూరెన్సు వారు వెంటనే ఆమోదం కొరకు కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగింది. వచ్చిన వెంటనే రాష్ట్ర షేర్ కూడ వెంటనే

విడుదల చేస్తాం. బడ్జెట్‌లో 5 కోట్ల 30 లక్షల రూపాయలు పెట్టారని గౌరవ శాసన సభ్యులన్నారు. బడ్జెట్‌లో అది టోకన్‌గా మాత్రమే సూచించాం. లెక్కలు ఇంకా పూర్తి కానందున టోకన్‌గా పెట్టడం జరిగింది.

ఈ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్న నీటి వనరులను ఎక్కువ చేయాలని, సబ్సిడీలను కంటిన్యూ చేయాలని, కేంద్రప్రభుత్వంతో విజ్ఞప్తి చేసి, ఎక్కువలో ఎక్కువ భాగం కేటాయింపులు మన రాష్ట్రానికి సాధించిపెట్టాలని, తద్వారా వ్యవసాయాభివృద్ధికి, ప్రగతికి తోడ్పడాలని, అందుకు అన్ని విధాల కృషి చేసేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని నేను గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

ఇక డంకెల్ విషయంలో చాలా మంది చెప్పారు. మిత్రులారా, ఈ సబ్జెక్టు చర్చించాలంటే, జనీవా సదస్సులాగా ఒక విస్తృతమైన వేదిక అవసరం. గాట్ ఒప్పందం అన్నది విస్తృత ప్రాతిపదికతో కూడిన అంశం. దీనిలో ఒక సీడ్ గురించో లేక వ్యవసాయం గురించో కాదు, ఎన్నో రకరకాల దేశీయ, విదేశీయులకు చెందిన కమర్షియల్ సబ్జెక్టులున్నాయి. ఒకటి వదిలితే, ఒకటి వదలివేయడానికి వీలు లేనటువంటిది. మొత్తంగా చెప్పాలంటే, ఈ గాట్ ఒప్పందం వల్ల వ్యవసాయానికి ఎటువంటి నష్టం వాటిల్లదని చెప్పి, కేంద్రప్రభుత్వం ద్వారా ....

2.10 ప.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the Minister is contradicting his own earlier statement....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిప్లయి అయిన తరువాత అడగండి.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, he has moved a resolution in this House. Sir ... Sir....the same Minister has moved a resolution non Dunkel Draft, in this House, which was unanimously passed. What is this? Is this the way? What is this ....

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, ఆ తీర్మానానికి కట్టుబడే మాట్లాడుతున్నాను. నేను వివరణ ఇచ్చిన తరువాత వారిని చెప్పమనండి. ఆ తీర్మానాన్ని నేను చేశాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker Sir, the same Minister moved a resolution on this Dunkel Draft, which this House passed unanimously, recommending to the Government of India not to accept the draft Sir.

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, నేను తీర్మానం ప్రవేశపెట్టిన విషయం గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను; రైతుల ప్రయోజనాలకు భంగకరం కాని విధంగా డంకెల్ ప్రతిపాదనలను ఒప్పుకోవాలని ఇక్కడ నుండి మనం తీర్మానం చేశాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అప్పటికీ, ఇప్పటికీ డంకెల్ ప్రతిపాదనల్లో మార్పు లేదు.

శ్రీ కె. జానారెడ్డి:- ఒకసారి ఆ డ్రాఫ్ట్‌ను తెప్పుకొని చదువుకోండి.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the Government of India .... not even the Government of India, the Lok Sabha Sir.....

శ్రీ కె. జానారెడ్డి:- నేను రిజక్టు చేసిన తీర్మానం ఒకసారి చూడండి.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, in Lok Sabha, they also unanimously passed a resolution requesting the Government of India not to accept the draft, like the Minister went in here, calling Dunkel Draft totally Anti-Farmer 2·20
and Anti-Rural. At that time Sri Pranab Mukharji went the Lok మ·
Sabha and called it Anti Farmer and Anti ... this thing ... against the nation because the nation was giving up it's sovereignity. He said that the whole mechanism is inimical to India's interest and now Mr. Pranab Mukharji changes his tune, so also Mr. Jana Reddy here changes his tune for political reasons. Sir, Are the people have become fools?

శ్రీ కె. జానారెడ్డి:- గౌరవసభ్యులకు మనవిచేసేదేమంటే నేను తీర్మానం చేసిన మాట వాస్తవం. దానిలో రైతుల ప్రయోజనాలకు భంగకరం కాని విధంగా మాత్రమే ఆమోదించాలని వుంది.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, this Government go according to the wishes of this August house or not?

Sri P. Nageswara Rao:- Your own Minister's action says... కేంద్రప్రభుత్వంలో అది డిస్ప్యూట్‌లో వుంది కదా? ఇది డిస్ప్యూటెడ్ సబ్జెక్టు. Sir, this is a disputed subject. అప్పుడు ఆయన వున్న పరిస్థితులలో మా దగ్గరకు వస్తే

మేము సంతకాలు చేశాం. ఇప్పుడు వాళ్ళకేదో మార్పు రావచ్చు. They may support, we may oppose. They may change. We will not accept exactly. We will differ from it.

Sri M. Narasimha Reddy:- We have to accept the resolutions of the Parliament. We can not oppose it and we cannot say no to the Parliament.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఐ.ఎం.ఎఫ్., వరల్డ్ బ్యాంకు కండిషన్స్ వల్ల భారత దేశంలో అనేక పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. మానవ హక్కుల ప్రభావం వల్ల పంజాబులోను, కాశ్మీరులోను రెండు నెలల క్రితం వున్న పరిస్థితి యిప్పుడుందా? Even they say Human Rights Commission. They are dictating terms. In some aspects you may change but we may not change. ఉన్న వాస్తవం చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డి:- నేను వాస్తవాన్నే చెబుతున్నాను. పూర్తిగా వినకుండా సభ్యులు యిబ్బంది పెడుతున్నారు. రైతుల ప్రయోజనాలకు భంగకరం కాకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థిస్తూ నేను ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. నేను చెప్పదలచుకున్నది, 'యిది చాలా విస్తృతమైన సబ్జెక్టు. దాని వివరాలు యివ్వడానికి గాని, వెంటనే సమాధానం చెప్పడానికి గాని తగిన పరిస్థితి లేదు. ఏది ఏమైనా కేంద్రప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం డంకెల్ ప్రతిపాదనలో వ్యవసాయానికి సంబంధించినంతవరకూ ఎటువంటి నష్టం వాటిల్లకుండా, మేము ప్రతిపాదన అంగీకారంలో వున్నామని తెలియ చెప్పింది. అందుకని కేంద్రప్రభుత్వంపై నమ్మకంతో మన రైతులందరకూ ఎటువంటి నష్టం, అన్యాయం జరగదని ఆశిస్తూ, గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ సబ్జెక్టు మీద అనేకమంది మేధావులు వివిధ రకాలుగా పత్రికలలో సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ రాస్తున్నారు. రైతుల ప్రయోజనాలకు భంగకరం కాకుండా ఒప్పుకుంటున్నారనే సమాచారంతో ఏకీభవిస్తూ రైతులకు యిబ్బందికరం కాకుండా పదే పదే కేంద్రానికి విజ్ఞప్తి చేస్తూనే వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత యిచ్చే రూపంలో మా ప్రభుత్వం వుంది. ఉత్పాదనలో, ఉత్పత్తిలో ప్రగతి సాధించి, జీవన ప్రమాణాల ప్రగతికి కృషి చేస్తున్నదని, అందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటుందని, యింకా మీరిచ్చిన సూచనలు అభిప్రాయాలు దృష్టిలో వుంచుకొని మనం ఒక సిస్టంలో మార్పులు తేవడానికి, మన వ్యవసాయాన్ని బాగుపరచుకోడానికి మా ప్రభుత్వం కృషి చేస్తూ, మీ అందరి ఆలోచనలూ తీసుకుంటుందని తెలియజేస్తూ, నా ఈ డిమాండును ఆమోదించవలసిందిగాను, అన్ని కట్ మోషన్స్‌నూ విత్‌డ్రా చేసుకోవలసిందిగాను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ. ఎం. రఘుమారెడ్డి:- డంకెల్‌తో యిబ్బంది కలుగకుండా మనకు ఆమోద యోగ్యంగా వుండేటట్లు చూస్తామన్నారు. ఒక్క క్లారిఫికేషను. డంకెల్ ప్రపోజల్

ద్వారా విత్తనాలు రైతు నుంచి రైతుకు పంచడానికి వీలులేని పరిస్థితి వుంది. మన స్వంత సీడ్‌ను ఉపయోగించుకోలేని పరిస్థితి వుంది. 10 శాతం సీడ్సు మాత్రమే మనం యిస్తున్నాం. మిగతా 90 శాతం సీడ్సును యిప్పించడానికి డంకెల్‌లో ప్రతిపాదనలు వున్నాయా? దానిని అమలుపరుస్తారా?

శ్రీ కె. జానారెడ్డి:- ఇది కేంద్రప్రభుత్వం ద్వారా జరుగుతున్న చర్చలలో అంశంగా వివరించవచ్చును. కాని సూక్ష్మంగా చెప్పాలంటే ...

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- సీడ్సు రాష్ట్రానికి సంబంధించిన విషయం. సీడ్సు మనమే యివ్వాలి.

శ్రీ కె. జానారెడ్డి:- నేను వివరించవలసివస్తే ప్రభుత్వాన్ని డిఫెండు చేస్తున్నాననో లేక ప్రతిపక్షంతో మాట్లాడుతున్నాననో అంటారు, దీనికి అంతం వుండదు. నాకు తెలిసిన విషయాలు పూర్తిగా వివరణ యిచ్చే సందర్భం కాదు. ఒక్కమాటగా చెప్పాలంటే రైతుల ప్రయోజనాలకు భంగం కలగదని అంటున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మినిష్టరుగారు చెప్పలేనంటే మేము సంతోషిస్తామా?

శ్రీ కె. జానారెడ్డి:- రైతుల ప్రయోజనాలు కాపాడటానికి, రైతులకు యిబ్బంది కలగకుండా వుండటానికి, వ్యవసాయ పరిశ్రమకు లాభం కలగజేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, వాటిల్లో వచ్చే అవాంతరాలను ఎప్పటికప్పుడు సరిచేసుకుని ముందుకుపోతున్నామని చెబుతూ, అందుకు కృషి చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- క్రాప్ ఇన్సూరెన్సుకు యింతవరకూ మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటున్నారు. అట్లా కాకుండా కమతం ఒక యూనిట్‌గా తీసుకుంటారా? రెండవది, అన్ని రకాల విత్తనాలు, వ్యవసాయ పురుగు మందులపై యిచ్చే సబ్సిడీ కంటిన్యూ చేస్తారా? హామీ యివ్వండి. అన్ని రకాల విత్తనాలు, పురుగు మందుల మీద సబ్సిడీ కొనసాగిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి:- ఇప్పుడు యిస్తున్న సబ్సిడీలు కేంద్ర ప్రభుత్వం స్పాన్సరు చేసిన కొన్ని స్కీములకు యివి వర్తింపచేస్తున్నాం. ఆ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యిద్దరి షేర్లు వున్నాయి. ఈ రెండూ కలిపి యిప్పుడు కంటిన్యూ అవుతోంది. ఈ సబ్సిడీ పెరుగుతుందా, తగ్గుతుందా అని కాదు కానీ, యిప్పుడున్న స్కీములు కంటిన్యూ అవుతాయని గౌరవసభ్యులకు హామీ యిస్తున్నాను. రెండవది, భీమా విషయంలో కేంద్ర ప్రభుత్వంతో చర్చించాం. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుంచి లెటర్ పంపించాం. కేంద్ర ప్రభుత్వం నుంచి అది పరిశీలనలో వున్నట్లు వచ్చింది. మండలాల బదులు ఒక గ్రామంగా

తీసుకుని అన్ని పంటలకు భీమా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వం మీద వత్తిడి తెస్తోంది. కేంద్రప్రభుత్వం వారు త్వరలో ఒక పైలట్ స్కీముగా తీసుకుంటామని తెలియ పరిచారు. అది కరస్పాండెన్సులో వుంది.

శ్రీ ఎం. రత్నబోస్:- మన రాష్ట్రంలో 2 వ్యవసాయ కాలేజీలు వున్నాయి. రాష్ట్రంలో నూటికి 75 వంతు పశు జనాభా ఆంధ్రలో వుంది. కాని ఒక్క వెటర్నరీ కాలేజీ కూడా లేదు. మన రాష్ట్రానికి కనీసం 10 కాలేజీలు కావాలి. వెటర్నరీ డాక్టర్ల కొరత కూడా వుంది. ఈ సంవత్సరంలో వెటర్నరీ కాలేజీలు ఏ విధంగానైనా స్థాపించే అవకాశం వుందా? వెటర్నరీ యూనివర్సిటీ కూడా స్థాపించాలి. ఈ రెండు క్లారిఫికేషన్సు తెలియ జేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:- ఇది పరిశీలనలో వుంది. ఇంతవరకూ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, డంకెల్ ప్రపోజల్సుకు, డంకెల్ డ్రాఫ్టుకు వ్యతిరేకంగా యూనానిమస్‌గా రిజల్యూషన్ చేశాము. ఇప్పటికీ ఆ డ్రాఫ్టు చేతికి రాలేదు. దానిని గురించి ఇక్కడ సభలో తెలియాలి. డంకెల్ డ్రాఫ్టులో రైతు వ్యతిరేక విషయాలు ఉన్నాయి. రైతు పండించే పంటలో సీడ్‌గా ఉపయోగించడానికి వీలులేదని, అదే విధంగా పశువులను కూడా తిరిగి ఉత్పత్తిలో ఉపయోగించడానికి వీలులేదని జెనెటిక్ ప్రాపర్టీ ద్వారా అభ్యంతరం వస్తుందని వారు చెప్పడం వలన ఇది రైతు ప్రయోజనాలకు వ్యతిరేకమని క్లియర్‌గా తెలుస్తోంది. ఇప్పుడు రైతు అనేక విధాలుగా నష్టపోతున్నాడు. కల్తీ మందులు, కల్తీ పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్, విత్తనాలు మొదలయిన వాటిద్వారా మనకు వీటికి సంబంధించి పెస్టిసైడ్స్ యాక్టు 1968, 1970 ఉన్నా కల్తీ నిషేధం చేయడం లేదు. కాబట్టి దీనిని ఎస్సెన్షియల్ కమడిటీస్ యాక్టులోకి తెచ్చి వీటిపై కట్టుదిట్టమయిన చర్యలు తీసుకుంటారా? ఇప్పుడు కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్సు స్కీములు పెట్టారు. ఇందులో 15 గ్రూపులు వున్నాయి.

శ్రీ పి. అశోక గజపతి రాజు:- సార్, హౌస్‌లో కోరం లేదు.

కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవసభ్యులు:- మీరే వెళ్ళిపోయారు.

శ్రీ పి. అశోక గజపతి రాజు:- మా ఇష్టం. మేము వస్తాము. వెళతాము ఆ బాధ్యత మీది. మీ ఇష్టం వచ్చినప్పుడు ఒక ప్రొసీజర్, ఇష్టం లేనప్పుడు మరొక ప్రొసీజర్ పెట్టుకుంటారా? Sir, there is no quorum. The House cannot be run without quorum.

Mr. Deputy Speaker:- We are coming to an end.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, direct the staff to ring the quorum bell. The Government does not seem to be serious. They have not mustered enough strength here. It is the responsibility of the Treasury Benches to see that your members are here.

It is illegal to run the House without quorum.

Mr. Deputy Speaker:- All right.

The House is adjourned to meet again at 8.30 a.m. on 15-3-1994.

(The House adjourned at 2.34 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 15th of March, 1994.)

పేజి·నెం·

1994-95 సంవత్సరము బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన: .. 589

అభ్యర్థన నెం· XXV – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం· XXXI – గిరిజన ఉప-ప్రణాళిక
అభ్యర్థన నెం· XXIV – సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం· XXVII – స్త్రీ, శిశు సంక్షేమం
-(ప్రవేశపెట్టబడినది)

1994-95 సంవత్సరము బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన: .. 603

అభ్యర్థన నెం· XXX – సహకారం
అభ్యర్థన నెం· XXXI – వ్యవసాయం
అభ్యర్థన నెం· XLVIII – పౌరసరఫరాల నిర్వహణ
అభ్యర్థన నెం· XXXIV – అడవులు
అభ్యర్థన నెం· XXXII – పశుసంవర్థక పాడి పరిశ్రమాభివృద్ధి
అభ్యర్థన నెం· XXXIII – మత్స్యాగారములు·
-(కొనసాగుతున్నది)